ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

17-2-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 17 పేజీలు: 10+4 వెల: 6.50



అసెంబ్లీలో కేజ్రీవాల్ విశ్వాస పరీక్ష తీర్మానం 5లో
అయోధ్య రామాలయం రోజూ గంటసేపు మూసివేత




మోదీ ప్రభుత్వ గ్యారెంటీ
సంపన్నులైన రైతులు సుసంపన్నమైన దేశం
• 1,389 మండీలు, 1.8 కోట్ల మంది రైతులు ఇ-నామ్‌తో అనుసంధానించబడ్డారు
• బీజ్ సే బజార్ తక్ చొరవ ద్వారా రైతులు వ్యవసాయ ఉత్పత్తులకు మంచి ధరలను పొందుతున్నారు.
మరింత సమాచారం కోసం స్కాన్ చేయండి
మన సంకల్పం వికసిత భారత్

cbc 22201/13/0274/2324




రాజ్యసభ అభ్యర్థుల నామినేషన్లు పరిశీలిస్తున్న దృశ్యం

# రాజ్యసభ: ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లు సక్రమమే

## స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ తిరస్కృతి

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యసభ ఎన్నికలకు సంబందించి ఏపీ అసెంబ్లీనుంచి ముగ్గురు సభ్యుల ఎంపిక కోసం దాఖలైన దరఖాస్తుల పరిశీలన శుక్రవారం జరిగింది.మొత్తం మూడు స్థానాలకు నలుగురు అభ్యర్థులు నామినేషన్లు పడ్డాయి.అధికార పార్టీ వైకాంగ్రెస్ అభ్యర్థులు గొల్ల బాబురావు,వైవి సుబ్బారెడ్డి, మేడా రఘునాథ్‌రెడ్డిలు రెండు సెట్లు నామినేషన్లు వేసారు. ఇండపెండెంట్‌గా పెమ్మసాని ప్రభాకర్ నాయుడు శుక్రవారం నామినేషన్ వేసారు.శుక్రవారం నామినేషన్లు ఏపీ ప్రధానఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనా సమక్షంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం. విజయరాజు పరిశీలించారు,పెమ్మసాని నామినేషన్ దాఖలు చేసినప్పటికి ఆయనకు నిబంధనలను అనుసరించి 10మందితో కూడిన పత్రాన్ని సమర్పించలేదన్నారు. దాంతో ఆయన >>2

# నాణ్యమైన విద్య మనహక్కు

## 'ఎడెక్స్'తో విద్యాశాఖ ఒప్పందం

### ప్రపంచస్థాయి విద్య అందరికి అందాలి: సిఎం జగన్

### కొత్త టెక్నాలజీతో బోధన, అధ్యయనం

### 12 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం



ఎడెక్స్ ఆన్‌లైన్ కోర్సులను శుక్రవారం ప్రారంభిస్తున్న సీఎం జగన్. చిత్రంలో మంత్రి బొత్స తదితరులు

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అన్ని వర్గాలకు చెందిన పేద విద్యార్థులు ప్రపంచస్థాయి విద్యతో పోటీపడాలని, అప్పుడే భవిష్యత్తు మారుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు.ఏపీలో చదువుల చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంకు నాంది పలుకుతున్నామన్నారు. విద్య కనీస హక్కు అనే నినాదానికి తోడుగా కొత్త నినాదాన్ని ప్రభుత్వం ఇప్పుడు చేస్తోందన్నారు.పిల్లలకు నాణ్యమైన విద్య అనేది హక్కు అనేది మన కొత్త నినాదం అన్నారు.నాణ్యమైన విద్యను అందించడంలో మనం వెనుకబడితే, మిగతా వాళ్ళు మనల్నిదాటి ముందుకు వెళ్ళి పోతారన్నారు.ఈ దేశంలో ఉన్న వారితో కాదు మనపోటీ, ప్రపంచంతో మనం పోటీ పడుతున్నామన్నారు.మన పిల్లలు మెరుగైన ఉద్యోగాలు సాధించాలన్నారు, మంచి,మంచి జీతాలు సంపాదించాలన్నారు. నాణ్యమైన విద్య ద్వారానే ఇది సాధ్యం అని అన్నారు,ఉన్నత విద్యారంగంలో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది, శుక్రవారం సీఎం మజిలీ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహనరరెడ్డి సమక్షంలో ప్రముఖ విద్యాపోర్టల్ ఎడెక్స్ ప్రతినిధులతో విద్యాశాఖ ఒప్పందంపై సంతకం చేసింది.ఎడెక్స్ వ్యవస్థాపకులు ప్రొపెసర్ అనంత అగర్వాల్ ఎడెక్స్ ఇతర ప్రతినిధులు ఏపీ విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్ కె.హేమచంద్రారెడ్డి, ఉన్నత విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, విద్యాశాఖా ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, కాలేజీ ఎడ్యుకేషన్ కమీషనర్ పోలా భాస్కర్, ప్రాథమిక విద్యాశాఖ కమిషనర్(మౌలిక వస తుల కల్పన) కాటమనేని భాస్కర్ తదితరులు ఒప్పంద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏపీ ప్రభుత్వం ప్రముఖ ఆన్‌లైన్ కోర్సుల సంస్థ "ఎడెక్స్"తో , ప్రపంచ స్థాయి వర్శిటీ కోర్సులను అందించే ప్రముఖ ఈ -లెర్నింగ్ ప్లాట్‌ఫాంలమధ్య ఒప్పందం కుదిరింది.బోధన,అధ్యయనం కోసం కొత్త టెక్నాలజీ వినియోగంతో ఎడెక్స్,రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ సంయుక్త రూపొందించాయి. రాష్ట్రంలోని 12 లక్షల మందికిపైగా విద్యార్థుల వరల్డ్ క్లాస్ వర్శిటీలు, ఇతర విద్యాసంస్థలు అందించే 2,000పైగా ఎడెక్స్ ఆన్‌లైన్ కోర్సులను రెగ్యూలర్ కోర్సులతో పాటు ఉచితంగా చదువుకుని, సర్టిఫికెట్లు పొందే అవకాశం ఉంది. ప్రపంచంలో అత్యున్నత స్థాయి విశ్వవిద్యాలయాలు, సంస్థలకు చెందిన అత్యుత్తమ అధ్యాపకులతో రాష్ట్ర విద్యార్థులకు బోధన అందించనున్నారు. హర్వర్డ్.ఎంఐటీ., ఆన్పర్డ్. కేంబ్రిడ్జి సహభా అత్యుత్తమ వర్శిటీల నుంచి ఆ కోర్సుల సర్టిఫికెట్లు, క్రెడిట్లు జారీకానున్నాయి,ఈ ఆన్‌లైన్ కోర్సుల చేయడం వల్ల రాష్ట్ర విద్యార్థులకు మంచి వేతనాలతో జాతీయ, అంతర్జాతీయ ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పెరుగాయి.మన రాష్ట్రంలోని 12లక్షల మందికి ఎడెక్స్ ఒప్పందంతో ప్రయోజనాలు కలిగిస్తాయన్నారు. ప్రపంచంలో అనుహ్యాంగా మారుతున్న శాస్త్ర, సాంకేతిక రంగాలతో పాటు సామాజిక, సాంఘికశాస్త్రాలకు సంబం ధించి వివిధ సబ్జెక్టులను మన విద్యార్థులు ఉచితంగా నేర్చుకునే అవకాశం, కోర్సులో ఎక్కువ వర్టికల్స్ పెట్టడం ద్వారా విద్యార్థి >>2



## రాష్ట్ర ఓబిసి చైర్మన్‌గా రంగనాథ్ నియామకం

**విజయవాడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా (అతవాలే) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓబిసి చైర్మన్‌గా గుంటూరుజిల్లా మంగళగిరికి చెందిన పరసా రంగనాథ్‌ను నియమించారు. రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) జాతీయ అధ్యక్షులు కేంద్ర సామాజిక సాధికారిక న్యాయ శాఖ మంత్రి రాందాస్ అతవాలే సూచన మేరకు పార్టీ జాతీయ కార్యదర్శి పేరం శివనాగేశ్వరరావు రంగనాథ్‌కు జాతీయ అధ్యక్షులు కేంద్రమంత్రి సమక్షంలో నియామకపత్రాన్ని అందచేశారు. ఆ మేరకు జాతీయ అధ్యక్షులు రాందాస్ అతేవాలే, జాతీయ కార్యదర్శి నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఓబిసిలను బలోపేతం చేయాలని రాష్ట్ర జిల్లా నియోజకవర >>2

## స్కిల్ స్కామ్ కేసు మార్చి1కి వాయిదా

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ కుంభకోణం కేసులో శిరీష్ చంద్రకాంత్‌షా అప్రూవర్‌గా మారిన నేపథ్యంలో సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై విజయవాడ ఏసీబీ కోర్టు విచారణను మార్1కి వాయిదావేసింది.డొల్ల కంపెనీగా అభియోగాన్ని ఎదుర్కొంటున్న ముంబాయికి చెందిన ఎలైడ్ కంప్యూటర్స్ సంస్థలో శిరీష్ చంద్రకాంత్‌షా కీ అడ్మినిస్ట్రేటర్‌గా ఉన్నారు. స్కిల్ స్కామ్‌లో 13వ నిందితుడిగా శిరీష్ ఉన్నారు.ఆయన అప్రూవర్‌గా మారతారని సీఐడీ చెబుతుంది .ఆయనను నుంచి వాంగ్మూలాన్ని స్వీకరించాలని సీఐడీ విజయవాడ ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ఏసీబీకోర్టు మార్చి1వ తేదీకి విచారణను వాయిదావేసింది.ఈ కేసులో రెండో నిందితుడుగా ఉన్న స్కిల్ సంస్థ మాజీ డైరెక్టర్ విశ్రాంత ఐఏఎస్ కె.లక్ష్మీనారాయణ వేసిన పిటిషన్‌ను ఏసీబీకోర్టు నేడు విచారించి వాయిదా వేసింది.

# 'వికసిత్ భారత్' దిశగా అడుగులు

## 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలబెడదాం

### జగ్గయ్యపేటలో 150 అడుగుల ఎత్తు జాతీయ జెండా ఎగురవేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్



జగ్గయ్యపేటలోని తిరంగపార్కులో శిలాఫలకం ఆవిష్కరిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు.

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** వికసిత్ భారత్ సంకల్పసిద్ధి దిశగా అడుగులు వేద్దాం అంటూ ఆ ంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషిచెయ్యాలంటూ, జగ్గయ్యపేటలో చారిత్రాత్మక ఔన్నత్యానికి ప్రతీకగా 150 అడుగుల ఎత్తులో రెపరెపలాడుతున్న జాతీయ జెండా ఇక నుండి స్ఫూర్తిని అందిస్తుందని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం నుండి కోదాడకు పోవు రహదారిలో విష్ణుప్రియ నగర్ వద్ద ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ, టిటిడి పాలకవర్గ సభ్యులు సామినేని ఉదయభాను సంకల్పంతో 150 అడుగుల ఎత్తుతో ఏర్పాటుచేసిన భారీ జాతీయ జెండాను శుక్రవారం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆవిష్కరించారు. రాష్ట్ర గవర్నర్‌తో ఒక జాతీయ కార్యక్రమాన్ని జగ్గయ్యపేటలో నిర్వహించటం ఇదే ప్రథమం కాగా భారీ జాతీయజెండా ఆవిష్కరణ చారిత్రక వైశిష్ట్యాన్ని సంతరించుకుంది. కార్యక్రమాన్ని ఆద్యంతం ప్రభుత్వవిప్ ఉదయభాను, జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు ఆదర్శవంతంగా నిర్వహించి సభను శోభాయమానం చేశారు. విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని), ఎంఎల్‌సి మొండితోక అరుణ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు, యువనేత సామినేని వెంకట కృష్ణప్రసాద్, వైస్‌చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, మాజీ కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రామయ్య తదితర ప్రముఖులు పాల్గొన్నారు. సభలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తూ 150 అడుగుల ఎత్తులో జాతీయ పతాకాన్ని ఏర్పాటుచేసేందుకు ఎంఎల్ఏ ఉదయభాను విశేషమైన కృషిచేశారని ప్రత్యేకంగా అభినందించారు. జాతీయపతాక రూపకర్త పింగళి వెంకయ్య సేవలు చిరస్మరణీయమని, దేశప్రజల గుండెల్లో ఆయన నిలిచిపోతారని అన్నారు. దేశంలో 418అడుగుల అతి ఎత్తులో అటారి-వాఘ సరిహద్దు >>2



శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాణికం ఠాగూర్

# అధికారంలోకి వస్తాం

## ప్రణాళికలు రూపొందిస్తున్నాం

### రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి మాణికం ఠాగూర్

**అనంతపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రణాళికలు వేస్తున్నాం అని ఏపి కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్యం ఠాగూర్ వెల్లడించారు. ఇక్కడ కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి,కర్ణాటక సీఎం సిద్ద రామయ్య తదిత >>2

# మెగా డిఎస్సీ, జాబ్ క్యాలెండర్ ఏదీ?

## నిరుద్యోగులను వంచించిన సర్కార్

### ప్రభుత్వానికి అర్థమయ్యేలా చెబుతాం: పవన్




**అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** పాదయాత్రలో అడిగినవాళ్లకి, అడగనివాళ్లకి హామీలు గుప్పించిన జగన్‌రెడ్డి పాలనలోకి వచ్చాక, అన్నివర్గాలను క్షోభకు గురిచేశారని, భవిష్యత్‌పై ఎన్నో ఆశలుపెంచుకున్న యువతను వంచించారని జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ అన్నారు. 23వేల ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీచేస్తూ మెగా డిఎస్సీ ప్రకటిస్తామని చెప్పారని, ఇపుడు సిఎం సలహాదారులే అసలు డిఎస్సీ ఎందుకో చెప్పండి అని దబాయించటం వైకాపా మోసాన్ని వెల్లడిస్తోందని పేర్కొన్నారు. డిఎస్సీకి సిద్ధమవుతున్న అభ్యర్థులు, గ్రూప్ 2 ఉద్యోగార్థుల ఆందోళనలు, వారు పార్టీకి అందించిన విజ్ఞాపనులను పవన్ కల్యాణ్ దృష్టికి నాయకులు శుక్రవారం సాయంత్రం తీసుకొచ్చారు.. గ్రూప్2 పరీక్షను ఈనెల 25న నిర్వహిస్తామని చెప్పారని, అదేరోజు బ్యాంకు పీఓ ఉద్యోగాలకు మెయిన్స్ ఉందని, ఏమాత్రం ప్రణాళిక లేకుండా ఏపీపీఎస్సీ షెడ్యూల్ ఇవ్వడటంపై నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారని నాయకులు తెలిపారు.. ఈ అంశాలపై పవన్‌కళ్యాణ్ స్పందిస్తూ కృష్ణాజిల్లా పర్యటనలో భాగంగా అవనిగడ్డ వెళ్లినపుడు డిఎస్సీకి సిద్ధం అవుతున్న యువకుల ఆవేదన తెలుసుకున్నానని, అలాగే పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు సన్నద్ధమైన వాళ్లూ , ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. ఆ ఉద్యోగాలకు ప్రకటన వచ్చి ఏడాది దాటినా ఇప్పటికీ నియామకాలు చేయలేదన్నారు.. నిరుద్యోగుల ఆందోళనను గుర్తించే మనసు ఈ పాలకు లేదన్నారు. ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తామన్నారని, ఈ హామీని కూడ గాలికొదిలేశారన్నారు. ఏరుదాటి తెప్ప తగలేసిన ఈ పాలకులకు నిరుద్యోగుల ఆందోళన ఎలా ఉందో మన పార్టీ తరపున తెలియజేద్దామన్నారు.. భవిష్యత్‌పై ఎన్నో ఆశలు పెంచుకున్న యువతకు జనసేనపార్టీ భరోసా ఇస్తుందన్నారు. త్వరలో విడుదల చేసే ఉమ్మడి మేనిఫెస్టో వారి ఆకాంక్షలకు అనుగుణంగా ఉంటుందని పవన్ పేర్కొన్నారు.

# నేడే సమాచార ఉపగ్రహ ప్రయోగం

## 'షార్'లో ఏర్పాట్లు పూర్తి

### ముహూర్తం సాయంత్రం 5.35 గంటలకు

### నిర్ణీత కక్ష్యకు చేరితే డిజిటల్ ఇంటర్నెట్ రంగాలకు ఎంతో మేలు




ఇస్రో ప్రయోగిస్తున్న ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహం

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన చరిత్రలో శాస్త్రవేత్తలు మరో అత్యంత కీలకమైన ఉపయో గాత్మకమైన ఉపగ్రహాన్ని శనివారం ప్రయోగిస్తున్నారు. శ్రీహరికోట లోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ద్వారా ఇన్‌శాట్ 3డిఎస్ పేరుతో సమాచార సేవలకు ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ప్రవేశపెట్టేందుకు సిద్ధమయ్యారు. 2274 కిలోల బరువు ఉన్న కనీసం పదేళ్ల పాటు దేశానికి సేవలు అందిస్తుందని అనుకుంటున్న ఇన్‌శాట్ 3డిఎస్ బహుళ ప్రయోజనాల కోసం రూపొందించబడింది. ఇప్పటికే భారత్ ఎన్నో ఇన్‌శాట్ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చి ఉంది. అయితే వాటిలో కొన్ని కాలం తీరాయి. మరికొన్ని ఉపగ్రహాలు విజయవంతంగా కక్ష్యకు చేరలేకపోయాయి. గతంలో భారీ ఉపగ్రహం ఇన్‌శాట్ 3డిని అనుకున్న కక్ష్యలోకి చేర్చలేకపోయిన శాస్త్రవేత్తలు ప్రస్తుతం ఇన్‌శాట్ 3డిఎస్ పేరుతో సరికొత్తగా శాటిలైట్‌ను రూపొందించి ప్రయోగిస్తున్నారు. ఈ ఉపగ్రహ నిర్మాణం కూడా కొత్త డిజైన్‌తో రూపొందించారు. జియో సింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (జిఎస్ఎల్‌వి) సిరీస్‌లో ఇప్పటికి 15 రాకెట్లను శ్రీహరికోట నుంచి ప్రయోగించి ఉన్నారు. రెండు వేల కిలోలకు పైగా ఉపగ్రహాలను అలవోకగా అంతరిక్షంలోకి చేర్చగలిగే సామర్థ్యం కలిగిన ఈ తరహా రాకెట్లలో కొన్ని ఫెయిల్యూర్స్ ఉన్నాయి. అయితే ఇటీవల జిఎస్ఎల్‌వి ప్రయోగాలు కూడా మన సాంకేతిక పరిజ్ఞా నంతోనే రూపొందించబడి విజయవంతమయ్యాయి. ప్రస్తుతం 10వసారి పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో రాకెట్‌లోని మూడవ కీలకదశ అయిన క్రయోజనిక్ ఇంజన్‌ను రూపొందించుకొని శాస్త్ర వేత్తలు 16వ జిఎస్ఎల్‌వి ప్రయోగానికి సిద్ధమయ్యారు. ఈ రాకెట్ మూడు దశలతో నిర్మితం కాగా, >>2

## 26 నుంచి కాంగ్రెస్ ఎన్నికల శంఖారావం

### అగ్రనేతలు ఖర్గే, ప్రియాంక రాక

**అనంతపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురంలో శుక్రవారం రాయలసీమలోని 8 జిల్లాల కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల, పార్టీ నాయకులతో కాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై, ఈ నెల 26వ తేది అనంతపురంలో జరగబోయే సభను విజయవంతం గురించి ప్రత్యేక సమావేశం కాంగ్రెస్ పార్టీ నిర్వహించింది. అనంతపురం శివారులోని ఒకకళ్యాణ మండపంలో జరిగిన ఈ సమావేశంలో కాంగ్రెస్ >>2



శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన 'లక్ష్య' సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ తదితరులు

# అధికారంలోకి వస్తాం

>> రులు వస్తారన్నారు. అనంతపురంలో శుక్రవారం రాయలసీమలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల పార్టీ నాయకులతో కాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ప్రత్యేక సమావేశం కాంగ్రెస్ పార్టీ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలు ఎస్.రఘువీరారెడ్డి, డాక్టర్ శైలజానాథ్, తులసిరెడ్డి, రాజు, జంగా గౌతం, శంకర్, దాదా గాంధీ, కెటి శ్రీధర్, ప్రతాప్‌రెడ్డి, కోట సత్యం, సుధా కర్ తదితరులు రాయలసీమలోని 8 జిల్లాల కాంగ్రెస్ నాయకులు నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆంధ్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్యం ఠాగూర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎ న్నికలకు రెడీ గా ఉంది అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విశాఖపట్నం జరిగే కాంగ్రెస్ సభకి వస్తున్నారని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో జరిగే ఎన్నికల ప్రచారంలో తెలంగాణ సీఎంతో పాటు కర్ణాటక కాంగ్రెస్ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా పాల్గొంటారని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకా గాంధీ కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఏపిలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం పని చేస్తారన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు రాహుల్ గాంధీ ఏపికు ప్రత్యేక హోదాకు కట్టుబడి ఉన్నారు అని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఏపి ప్రయోజనాలను బిజెపి దగ్గర తాకట్టుపెట్టారని మాణిక్యం ఠాగూర్ విమర్శించారు. మా అజెండా చాలా క్లియర్‌గా ఉంది, రాబోయే ఎన్నికల్లో ఆంధ్రా లో కూడా తప్పకుండా గెలుస్తాం అని ఆయన జోష్యం చెప్పారు.

**26న అనంతపురం నుంచి ఎన్నికల ప్రచారం : రఘువీరారెడ్డి**

విలేకరుల సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, సిడబ్ల్యూసీ మెంబర్ రఘువీరారెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 26న ఏఐసిసి అధ్యక్షులు ఖర్గేతో ఎన్నికల శంఖారావం అనంతపురం జిల్లా నుంచి ప్రారంభిస్తామన్నారు. ఈ సభకు పెద్ద ఎత్తున పెద్ద కాంగ్రెస్ అభిమానులు సమీకరించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తాం అన్నారు. 26వ తేదిన ఖర్గే, షర్మిల, మాణిక్యం ఠాగూర్‌తో కలసి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తామన్నారు. దురదృష్టం కొద్ది ప్రాంతీయ పార్టీలు మూడు ఏపిని నాశనం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున మేనిఫెస్టో తయారవుతోంది. పోలవరం, రాజధాని, ప్రత్యేక హోదా ఇవన్నీ మేనిఫెస్టోలో ఉంటాయని చెప్పారు. ఎ న్నికలకు పొత్తు పెట్టుకొన్న విషయం కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమితో వచ్చే అందరితో మాట్లాడతాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ వదిపోయినదని అన్న పెద్దిరెడ్డి వ్యాఖ్యలపై రఘువీరారెడ్డి ఫైర్ అయ్యారు. ఖూనీలు చేసే వాడు కూడా మా గురించి మాట్లా డితే ఎలా అని మాజీ మంత్రి రఘువీరారెడ్డి తెలిపారు. బీజేపీ మా పార్టీ ఖాతాలు ఫ్రీజ్ చేయడం చూస్తే మమ్మలని చూస్తే ఎంత భయంగా ఉందో అర్థం అవుతుంది. కాంగ్రెస్ పార్టీ ఖాతాలో ఉన్న డబ్బు లు అంత ప్రజల దగ్గర నుంచి సేకరించిన విరాళాలు తీసుకున్నవే అని ఆయన వ్యాఖ్యానించారు.

## రాష్ట్ర ఓబిసి చైర్మన్‌గా రంగనాథ్ నియామకం

>>స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని ఓబిసిల సమస్యలపై వాటి పరిష్కార దిశగా శ్రమించాలని రంగనాథ్‌కు సూచనలు చేశారు. రాష్ట్ర ఓబిసి అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన రంగనాథ్ మాట్లాడుతూ తప్పకుండా ఆంధ్రప్రదేశ్‌లో ఓబిసిలు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో బలోపేతం అయ్యే విధంగా పని చేస్తామని అన్నారు.

# నాణ్యమైన విద్య మనహక్కు

>> తనకు కావాల్సిన వర్టికల్స్ చదువుకునే వీలు కలుగు తుంది. విదేశాలకు వెళ్ళి అక్కడి మేటి కాలేజీల్లో చదువుకోలురి ఎంతో మంది విద్యార్థులు హార్వర్డ్స్, ఎంఐటీ, ఆక్స్ఫర్ట్, కేంబ్రిడ్జి, యుసిబర్కిలీ, లండన్ స్కూల్ ఆఫ్ ఏకనామిక్స్ వంటి ప్రపంచ ప్రసిద్ధి చెందిన విశ్వవిద్యాలయాలు రూపొందించిన కోర్సులను సులభంగా నేర్చుకునే వెసులుబాటు, ఆ విశ్వవిద్యాలయం వారే ఆ సబ్జెక్టులకు అన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు ఇస్తారు. ఆ క్రెడిట్స్ మన కరిక్యూమ్లో భాగమవుతాయి. తద్వారా మన పిల్లలు గ్లోబల్ స్టూడెంట్‌గా ఎదుగుతారు. వచ్చే పదేళ్ళలో టెన్త్ విద్యార్థి ఐబీ విద్యాబోధన అందించే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఐబీ వాళ్ళతో ఎంవోయూ చేసుకున్నామన్నారు. వచ్చే విద్యాసం వత్సరం టీచర్లుకు సామర్థ్యాన్ని పెంచడంపై దృష్టిపెట్టామన్నారు. ఆరో తరగతి నుంచి ప్రతి తరగతి గదిని డిజిటలైజేషన్ చేస్తున్నామన్నారు. ట్యాబ్స్ ఇచ్చి పిల్లలకు చదువులు సులభంగా అర్థమయ్యేలా చేస్తున్నామన్నారు. బైజూస్ కంటెంట్‌తో అనుసంధానం చేసామన్నారు. ఈ ప్రయాణం, ఇక్కడితో ఆగిపోకూడదన్నారు. అత్యున్నత విద్యలో కుడా ఇలాంటి అడుగులు వేయాల్సిన అవసరాన్ని భావించి దానిపై దృష్టిపెట్టామన్నారు. ఈ ఐదేళ్ళలో కుడా హయ్యర్ ఎడ్యుకేషన్‌పై పెట్టిన ధ్యాస ఇక ముందు ఎవ్వరు కుడా పెట్టలేదు. పేదరికం పిల్లల చదువులకు అడ్డు రాకూడదన్నారు. దీని కోసం పూర్తి ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఇచ్చామన్నారు. ప్రతి ఏటా జూన్- జూలై, అలాగే విద్యాసంవత్సం చివరల్లో కుడా వసతి దీవెనను అందిస్తున్నామన్నారు, ఉద్యోగాల సాధనే ధ్యేయంగా పాఠ్య ప్రణాళిక తీసుకుని వచ్చామన్నారు. డిగ్రీలో కుడా బైలింగువల్: టెక్స్ట్ బుక్స్ తీసుకుని వచ్చామన్నారు. డిజిటల్ విద్యలో భాగంగా డిగ్రీలో కుడా బైలింగువల్ పాఠ్యపుస్తకాలు, 400లకు పైగా ద్విభాషా పాడ్ క్యాస్ట్‌లు తీపుకుని వచ్చామన్నారు. రాష్ట్రంలోని 18 యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 3295 పోస్టుల భర్తీ చేయడానికి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఇప్పటికే కోర్టు కేసులు అధిగమించి, నియామక ప్రక్రియ వేగంగా ముందుకు సాగుతొందన్నారు. 2019 నాటికి 257 ఉన్నత విద్యాసంస్థలు మాత్రమే నాక్ గుర్తింపు పొందగా, ఈ రోజు రాష్ట్రంలో నాక్ గుర్తింపు పొందిన విద్యాసంస్థలు 437 ఉన్నాయన్నారు., ఎడెక్స్‌తో ఒప్పందంతో దాదాపు 2వేలుకు పైగా కోర్సులు మన పాఠ్యప్రణాళికలో వర్టికల్స్ కింద మన పిల్లలకు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. ఐంఐటీ, ఎల్ఎస్ఈ, హార్వర్డ్ ఇంకా ప్రఖ్యాత కాలేజీల కోర్సులుకుడా దీని ద్వారా నేర్చుకోవచ్చునన్నారు. క్రెడిట్స్ మన పాఠ్య ప్రణాళికలో భాగం అవుతాయన్నారు. మన దగ్గర అందుబాటులో లేని కోర్సులు కుడా నేర్చుకునే అవకాశం ఉంటుంది. అత్యుత్తమ విశ్వ విద్యాలయాల నుంచి సర్టిఫికెట్లు ఉండడం వల్ల ఉద్యోగం సాధన మరింత సులభతరం అవుతుందన్నారు. మన పిల్లలకు ఇవ్వగలిగిన ఆస్తి విద్య మాత్రమే అన్నారు. నాణ్యమైన విద్య వారికి అందించగలిగితే పేదరికం నుంచి బయటపడతారన్నారు, మంచి కంపెనీల్లో ఉద్యోగాలు లభిస్తాయన్నారు. టాప్-50ర్యాంకింగ్స్‌లో ఉన్న 320 కాలేజీల్లో సీట్లు వస్తే, రూ.1,2కోట్ల వరకు కూడా ప్రభుత్వమే చెల్లిస్తోందన్నారు, విద్యామంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఆన్‌లైన్‌కోర్సులను ఇప్పుడు తమ ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో తీసుకుని రావడం ద్వారా పేద విద్యార్థులకు ప్రపంచస్థాయిలో గుర్తింపు లభిస్తోందన్నారు. ఇప్పటికే మన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అంత ర్జాతీయ స్థాయిలో గుర్తింపును అందుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీఎం జగన్ ఎడెక్స్ ఆన్‌లైన్ క్లాసులను ప్రారంభించారు. తన వద్దకు ఈ సందర్భంగా వచ్చిన విద్యార్థినీ, విద్యార్థులను రాష్ట్రంలో అందుబాటులోకి వచ్చిన నూతన విద్యావిధానం గురించి ప్రశ్నించారు. వర్చువల్‌గా వివిధ జిల్లా కలెక్టరేట్ల నుంచి ఆయన విద్యార్థుల అభిప్రాయాలను తీసుకున్నారు.

# నేడే సమాచార ఉపగ్రహ ప్రయోగం

>> అందులో మొదటిది ఘన ఇంధనం, రెండవది ద్రవఇంధనం, మూడవది క్రయోజనిక్ ఇంధనం కావడం విశేషం. ఈ రాకెట్‌తో కేవలం ఒకే ఒక్క ఉపగ్రహాన్ని అంతరిక్షంలోని జియో ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి చేరుస్తున్నారు. భూమికి 170 కిలోమీటర్లు తక్కువ దూరం, భూమికి 36,647 కిలోమీటర్ల ఎక్కువదూరం దీర్ఘ వృత్తా కార కక్ష్యలోకి చేరిన తర్వాత ఈ ఉపగ్రహాన్ని భూకేంద్రాల నుంచి నియంత్రించి నిర్ణీత కక్ష్యకు చేరుస్తారు. రాకెట్ ప్రయోగం జరిగిన తర్వాత 1123 నిమిషాలకు ఇన్‌శాట్ 3డిఎస్ కక్ష్యలో ప్రవేశిస్తుంది. **షార్‌లో మొదలైన కౌంట్‌డౌన్:** శ్రీహరికోటలో జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ప్రయోగానికి సంబంధించి శుక్రవారం మధ్యాహ్నం 2.05గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించారు. కేవలం రెండవ దశలో ఇంధనాన్ని సమకూర్చడం, సాంకేతిక వ్యవస్థలను సరిచూసుకోవడం ఈ కౌంట్‌డౌన్ ప్రక్రియలో నిర్వహిస్తున్నారు. పదిహేడున్నర గంటల కౌంట్‌డౌన్ తర్వాత శనివారం సాయంత్రం 5.35 గంటలకు శ్రీహరికోటలోని రెండవ ప్రయోగ వేదిక నుంచి జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్ నింగికి ఎగరనుంది. ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ ఇప్పటికే షార్‌ను చేరుకొని ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.


శుక్రవారం యాగంలో పాల్గొన్న చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు

# చంద్రబాబు నివాసంలో రాజశ్యామల యాగం

**అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు నివాసంలో శుక్రవారం రాజశ్యామల యాగం చేపట్టారు. మూడు రోజుల పాటు ఈ యాగం జరగనుంది.. ఇందులో భాగంగాతొలిరోజున జరిగిన పూజా కార్యక్రమాలు , యాగ క్రతువులో చంద్రబాబునాయుడు, భువనేశ్వరి దంపతులు పాల్గొన్నారు. 50 మంది రిత్వికులు యాగ నిర్వహణలో పాల్గొన్నారు. రాజ శ్యామల యాగంలో భాగంగా మూడు రోజులపాటు పలురకాల పూజలు, క్రతవులు నిర్వహించనున్నారు. ఆదివారం పూర్ణాహుతితో యాగం ముగియనుంది.

# 'వికసిత్ భారత్' దిశగా అడుగులు

>> వద్ద జాతీయ పతాకం ఉన్నదన్నారు. 75 ఏండ్ల స్వాతంత్ర్య సంబారాలను పురస్కరించుకుని నిర్వహించిన ఆజాదీకా అమృత్ మహోత్సవాల్లో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించుకోవటం జరిగిందన్నారు. ప్రజల్లో దేశభక్తి భావాలను పాదుకొల్పేందుకు హర్ ఘర్ తిరంగా నిర్వహించారన్నారు. గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోడి వికసిత్ భారత్ సంకల్పసిద్ధి దిశగా దేశ ప్రజలకు పిలుపునిచ్చారని, 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలిపి బృహత్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామి కావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వవిప్ ఉదయభాను ప్రసంగిస్తూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా మనకు స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు లభించాయన్నారు. ఆంధ్రప్రదేశ్ గేట్-వే గావున్న జగ్గయ్యపేటలో ఈకార్యక్రమం నిర్వహించుకోవటం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఘన చరిత్ర కలిగిన జగ్గయ్యపేటను అన్ని విధాలుగా మరింత అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామన్నారు. ఇక నుండి జాతీయ జెండా ప్రాంతాన్ని తిరంగ్ పార్కుగా నామకరణం చేస్తున్నట్లు ఉదయభాను ప్రకటించారు. ఎంపి కేశినేని శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుజాతి గర్వపడేలా ఇంత గొప్ప కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహించుకోవటం ఆనందాన్ని కలిగిస్తుందని, ఇందుకు విప్ ఉదయభానును అభినందిస్తున్నానన్నారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా పేరుపొందిన గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరించుకోవటం, ప్రభుత్వవిప్ ఉదయభాను చేపట్టిన చారిత్రాత్మక విశేషమన్నారు. జగ్గయ్యపేట బౌద్ధస్తూపం వద్ద పురావస్తు మ్యూజియంను ఏర్పాటు చేసేందుకు సహకరించాలని కోరుతూ గవర్నర్‌కు సభలో వినతిపత్రం సమర్పించారు. కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో ఈరోజు చాలా గొప్పరోజని కొనియాడారు. కాగా సభలో జాతీయపతాక సృష్టికర్త పింగళి వెంకయ్య మనుమడు జెవిఎన్ నరసింహం దంపతులను విప్ ఉదయభాను గవర్నర్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు.

అలాగే జగ్గయ్యపేట అభివృద్ధిలో సిఎస్ఆర్ నిధులు అందిస్తున్న కెసిపి, ఆల్ట్రాటెక్, రాంకో, కొహెన్స లైఫ్ సైన్సెస్ తదితర కంపెనీల ప్రతినిధులను ఉదయభాను ఘనం గా సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత గవర్నర్ దంపతులను పూర్ణకుంభంతో ఉదయభాను-విమలాభాను దంపతులు స్వాగతం పలికారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:16/02/24

DAY - SINGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 115798
2nd Prize Rs.7000/- 77141
3rd Prize Rs.3500/-
04900 05558 11369 12067 41619
43088 52175 75023 83521 94308
4th Prize Rs.200/-
0429 0442 0831 0854 3699 3953 8415
8436 8770 9377
5th Prize Rs.100/-
1872 4329 4512 5159 6664 7179 7566
8087 8203 8476
6th Prize Rs.50/-
0101 1723 3442 5207 6553 8082 9207
0122 1783 3500 5220 6620 8086 9216
0124 1990 3528 5241 6734 8259 9313
0211 2172 3684 5245 6872 8309 9400
0237 2275 3974 5334 6915 8407 9453
0408 2330 4115 5375 6926 8514 9469
0707 2460 4273 5384 7160 8569 9582
0771 2562 4814 5446 7211 8605 9596
0869 2634 4858 5539 7259 8679 9721
0991 2739 4888 5781 7297 8749 9957
1033 2750 4947 5846 7714 8751
1213 3079 4985 5989 7736 8794
1306 3163 5121 6153 7898 8802
1398 3177 5143 6251 7935 8906
1567 3256 5187 6321 8016 9041

DAY - KUIL SERIES Dr No:226
1st Prize Rs.100000/- 817331
2nd Prize Rs.7000/- 44470
3rd Prize Rs.3500/-
05622 15558 16810 30051 57737
63504 84958 86846 91039 99034
4th Prize Rs.200/-
0091 0750 1316 1801 4637 5634 7119
7674 8672 9338
5th Prize Rs.100/-
2475 2973 3218 4051 4720 5229 5374
6591 7085 7890
6th Prize Rs.50/-
0019 1331 2758 3984 5547 7333 8208
0068 1396 2786 4198 5592 7363 8260
0097 1465 2812 4243 5649 7482 8610
0340 1582 3018 4245 5829 7535 8914
0344 1606 3083 4463 5904 7672 8968
0396 1676 3312 4527 6043 7683 9152
0435 1902 3376 4582 6358 7757 9165
0638 1927 3418 4590 6694 7780 9260
0704 1933 3427 5106 6924 7901 9344
0855 1943 3453 5115 6986 7905 9688
0878 1995 3560 5156 6995 7981
0976 1997 3588 5189 7032 8001
0992 2161 3672 5192 7147 8003
1053 2238 3722 5459 7176 8034
1227 2357 3841 5497 7277 8204

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:16/02/24

DAY - ROSA SERIES Dr No:226
1st Prize Rs.100000/- 486202
2nd Prize Rs.7000/- 46098
3rd Prize Rs.3500/-
03007 15779 17700 23235 33283
56089 56090 58779 78505 85528
4th Prize Rs.200/-
1294 2343 2671 2839 3851 4578 5604
8227 8877 9168
5th Prize Rs.100/-
1214 2170 2287 3350 4029 6162 6252
7081 9698 9965
6th Prize Rs.50/-
0136 1599 3330 4336 6334 7727 9316
0176 1626 3349 4379 6397 7744 9332
0205 2042 3436 4438 6400 8044 9362
0501 2165 3508 4523 6568 8306 9455
0706 2253 3653 4538 6611 8383 9534
0750 2282 3794 4654 6743 8434 9782
0812 2352 3806 4739 6746 8609 9800
0834 2385 3854 4770 6751 8790 9820
0998 2466 3900 4834 6757 8832 9882
1015 2574 3995 5096 6786 8860 9969
1102 2635 4005 5208 7055 8902
1113 2741 4079 5243 7070 9079
1221 2948 4088 5511 7104 9151
1245 3159 4218 5513 7635 9213
1390 3292 4323 6082 7660 9239

DAY - DEAR SERIES Dr No:226
1st Prize Rs.100000/- 354100
2nd Prize Rs.7000/- 75337
3rd Prize Rs.3500/-
03029 13178 15291 23940 29172
38005 77836 78533 88410 94675
4th Prize Rs.200/-
2275 2786 3888 5224 5983 6050 6835
7822 8176 8555
5th Prize Rs.100/-
0412 0664 1752 2395 3182 3669 4164
5852 6106 6208
6th Prize Rs.50/-
0004 1380 2701 4771 6887 7935 9383
0037 1503 2779 4855 7133 7989 9399
0346 1673 2914 4886 7181 8393 9478
0367 1692 3195 4993 7189 8399 9501
0429 1809 3626 5172 7223 8427 9527
0552 1855 3707 5258 7241 8535 9632
0564 1914 3902 5552 7304 8880 9689
0897 2029 3931 5603 7333 8931 9856
0906 2137 4353 5832 7378 9067 9933
0932 2142 4390 5966 7397 9088 9995
1062 2230 4447 6068 7546 9124
1094 2375 4454 6395 7727 9158
1203 2413 4547 6419 7773 9285
1216 2534 4575 6671 7799 9331
1274 2603 4578 6693 7899 9357

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:16/02/24

DAY - THANGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 263290
2nd Prize Rs.7000/- 88185
3rd Prize Rs.3500/-
06695 17334 18568 21915 42425
44177 78274 79235 86644 98955
4th Prize Rs.200/-
0013 1793 3059 3242 3450 3840 6517
6743 9687 9904
5th Prize Rs.100/-
1965 2729 3009 3120 4415 4643 4812
5209 7550 9196
6th Prize Rs.50/-
0116 1980 3392 4905 6782 7716 9354
0124 2012 3502 5028 6965 7792 9405
0155 2115 3667 5150 7041 8144 9614
0525 2161 3698 5471 7176 8472 9638
0843 2183 3776 5704 7197 8556 9838
0876 2184 3823 5911 7214 8727 9860
0976 2249 4063 6002 7237 8743 9915
1352 2326 4192 6274 7423 8781 9923
1370 2385 4226 6337 7428 8871 9978
1563 2462 4288 6357 7440 8898 9982
1705 2500 4353 6461 7457 8952
1808 2558 4644 6511 7475 9012
1819 2670 4686 6531 7539 9078
1933 2730 4732 6628 7564 9120
1944 3049 4772 6630 7642 9217

DAY - VAIRAM SERIES Dr No:85
1st Prize Rs.50000/- 638675
2nd Prize Rs.7000/- 54827
3rd Prize Rs.3500/-
07497 30570 31930 40421 57221
58361 60932 67129 84975 97424
4th Prize Rs.200/-
0472 1988 3732 4774 4835 4898 6715
7231 8604 9525
5th Prize Rs.100/-
1766 2226 3309 5295 7596 8340 8759
9176 9275 9297
6th Prize Rs.50/-
0041 1396 3561 4672 6494 8140 9431
0172 1415 3616 4701 6646 8267 9516
0213 1618 3668 4730 6734 8465 9536
0347 1621 3728 4760 6794 8469 9549
0359 1645 3748 4825 6808 8575 9723
0403 1646 3970 4910 6831 8739 9768
0448 1676 4044 4964 6937 8852 9790
0462 1873 4054 5309 7233 8917 9808
0576 2188 4099 5390 7390 8972 9946
0614 2321 4226 5452 7537 9023 9976
0649 2941 4245 5610 7592 9026
0825 3481 4249 5739 7770 9042
0933 3486 4367 5745 7774 9100
0964 3544 4397 5857 7787 9205
1267 3556 4591 6198 8094 9401

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:16/02/24

DAY - NALLANERAM SERIES Dr No:226
1st Prize Rs.50000/- 946868
2nd Prize Rs.7000/- 38134
3rd Prize Rs.3500/-
00301 09849 12441 30265 31101
31597 38522 71341 76815 88560
4th Prize Rs.200/-
0064 2105 2573 2877 4859 4897 5493
8846 9248 9865
5th Prize Rs.100/-
1605 2540 2681 3904 4663 5865 6157
7160 9965 9986
6th Prize Rs.50/-
0057 2124 3366 4700 6289 7381 8673
0500 2241 3548 4739 6305 7412 8825
0598 2337 3762 4801 6321 7736 9024
0634 2342 3795 4918 6438 7852 9288
0777 2410 3816 5059 6509 7907 9481
0858 2477 3829 5138 6534 7971 9703
1133 2484 3849 5529 6671 7993 9739
1310 2772 3925 5687 6864 8188 9940
1451 2825 3971 5763 6897 8201 9955
1494 2848 4072 5780 6904 8269 9969
1692 2888 4103 5926 7171 8296
1709 2955 4134 5954 7189 8319
1797 3272 4224 6035 7213 8416
1930 3276 4441 6127 7264 8579
2093 3297 4599 6139 7376 8672

DAY - MANI SERIES Dr No:85
1st Prize Rs.50000/- 795697
2nd Prize Rs.7000/- 97572
3rd Prize Rs.3500/-
11353 33830 38945 44774 46538
59287 80009 80157 90840 99072
4th Prize Rs.200/-
0220 1701 1927 3851 4125 5589 6115
7787 8288 9365
5th Prize Rs.100/-
0490 0881 1764 2072 2698 3764 4873
4875 6559 9790
6th Prize Rs.50/-
0045 1840 3628 4765 5939 7602 9081
0139 1861 3724 4834 5989 7606 9123
0159 1903 3736 4903 6140 7609 9184
0343 1930 3791 4983 6191 7611 9238
0457 2175 3835 5155 6300 7653 9474
0476 2343 4010 5167 6387 7781 9477
0543 2352 4065 5261 6400 8059 9655
0775 2680 4098 5384 6502 8428 9684
0878 2770 4223 5398 6689 8468 9771
0961 2796 4367 5444 6860 8555 9827
1010 2852 4373 5496 7185 8606
1447 2876 4544 5692 7227 8743
1462 3057 4637 5731 7403 8789
1524 3245 4675 5877 7406 9036
1526 3293 4720 5889 7411 9066

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:16/02/24

DAY - KUMARAN SERIES Dr No:226
1st Prize Rs.50000/- 528476
2nd Prize Rs.7000/- 63817
3rd Prize Rs.3500/-
11253 40471 43141 44187 46071
46248 56286 68009 75954 96717
4th Prize Rs.200/-
0906 1764 2056 3139 4920 5154 5463
5828 9356 9423
5th Prize Rs.100/-
0666 0988 2073 3261 5048 6115 6281
7711 7955 8185
6th Prize Rs.50/-
0155 1660 3354 4837 5709 7612 9106
0165 1724 3395 4909 5856 7693 9279
0225 1944 3433 4923 5872 7836 9283
0379 2034 3521 4945 6125 7886 9297
0582 2204 3704 4984 6695 7959 9382
0705 2363 3898 4998 6723 7979 9493
0805 2405 3924 5034 6814 8016 9652
0824 2414 4043 5062 6874 8199 9711
0943 2451 4055 5103 7137 8260 9776
0973 2593 4113 5116 7177 8386 9892
1264 2604 4216 5448 7348 8480
1357 2635 4221 5526 7467 8706
1406 2856 4260 5577 7488 8719
1415 3134 4268 5636 7550 8784
1491 3253 4794 5638 7562 8992

DAY - VISHNU SERIES Dr No:226
1st Prize Rs.50000/- 842526
2nd Prize Rs.7000/- 76714
3rd Prize Rs.3500/-
10912 27654 35782 36944 55032
59582 76703 80037 81659 92315
4th Prize Rs.200/-
1148 1422 1450 3549 4026 4096 4775
5585 6338 8984
5th Prize Rs.100/-
1532 2205 3487 3498 4101 4593 5287
7370 8746 9872
6th Prize Rs.50/-
0158 2547 3867 5191 6840 7925 9263
0226 2549 3937 5240 6859 8009 9347
0303 2600 4012 5412 6988 8212 9585
0661 2671 4042 5647 7021 8298 9598
1001 2698 4189 5853 7139 8339 9692
1070 2950 4531 5961 7168 8379 9705
1222 2969 4538 6100 7232 8469 9712
1269 3081 4556 6291 7246 8472 9741
1348 3151 4597 6292 7385 8484 9840
1428 3247 4633 6381 7477 8602 9977
1688 3334 4662 6491 7527 8876
1901 3445 4671 6666 7533 9008
2181 3566 4793 6784 7570 9036
2380 3659 4887 6793 7787 9052
2383 3844 5056 6836 7922 9129

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:16/02/24

SWARNALAXMI SERIES Dr No:226
1st Prize Rs.50000/- 574300
2nd Prize Rs.7000/- 41463
3rd Prize Rs.3500/-
17354 17908 28589 39354 39736
52454 63207 74879 85442 96936
4th Prize Rs.200/-
0374 0613 2171 4335 5267 7112 8829
8914 9040 9703
5th Prize Rs.100/-
0657 3397 4282 5338 5582 7907 7986
8922 9061 9988
6th Prize Rs.50/-
0060 1604 2884 4859 6267 7484 9095
0075 1732 3217 4920 6282 7528 9171
0087 1745 3361 4947 6379 7686 9179
0142 1780 3398 4987 6533 7699 9202
0215 1948 3514 5030 6599 7709 9565
0512 2053 3543 5035 6633 7753 9596
0692 2180 3644 5140 6784 8247 9646
0859 2192 3783 5142 6945 8408 9860
0992 2333 3800 5193 7202 8531 9960
1118 2347 3850 5225 7242 8602 9981
1272 2358 4129 5251 7250 8696
1440 2484 4402 5793 7339 8885
1482 2661 4422 5854 7347 8953
1524 2692 4701 6119 7441 9046
1543 2798 4826 6249 7452 9063

DAY - LION SERIES Dr No:85
1st Prize Rs.50000/- 638914
2nd Prize Rs.7000/- 73139
3rd Prize Rs.3500/-
16344 27236 38554 49379 49887
51727 62187 73646 84736 95959
4th Prize Rs.200/-
2085 2410 2826 6019 7529 7634 8406
8884 9239 9604
5th Prize Rs.100/-
2212 2722 3181 5360 5642 6505 6828
7899 8895 9052
6th Prize Rs.50/-
0114 1203 2460 4116 5920 7092 8783
0309 1225 2584 4181 6004 7402 8858
0341 1273 2585 4365 6069 7468 9019
0343 1357 2651 4368 6190 7532 9138
0414 1492 2701 4371 6203 7667 9276
0544 1568 2781 4493 6285 7792 9427
0648 1597 2907 4596 6339 7913 9457
0831 1714 3002 4823 6398 7971 9555
0838 1765 3163 4824 6464 7993 9872
0850 1813 3201 5427 6508 8074 9906
0889 1978 3591 5462 6612 8220
1044 1983 3614 5492 6744 8361
1086 2097 3806 5688 6973 8382
1121 2336 3905 5762 6976 8476
1191 2421 3999 5810 6986 8647

# దేశవ్యాప్త గ్రామీణ బంద్ విఫలం

## సరిహద్దులో కొనసాగుతున్న రైతుల నిరసన, రైతు మేలుకోసమే ప్రభుత్వ పథకాలు: మోడీ


పంజాబ్-హర్యానా శంభు సరిహద్దువద్ద వాహాలతో మొహరించిన రైతులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** తాము పండించిన పంటలకు కనీస గిట్టు బాటు ధర లభించేలా చట్ట బద్ధమైన హామీ ఇవ్వాలని కోరు తూ నిరసన దీక్షలకు దిగిన రైతులు మంత్రుల కమిటీ జరి పిన చర్చలు కూడా విఫలం కావడంతో ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు మళ్లీ నిరసనలకే దిగారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన గ్రామీణ బంద్ ఈరోజు దేశంలో పాక్షికంగానే కనిపించింది. కొన్ని రాష్ట్రాల్లో నామమాత్రంగాకూడా లేదన్న వార్తలం దాయి. రైళ్లు, బస్సులు ఇతరరవాణా వ్యవస్థ యధాతథంగా పనిచేసింది. సంయుక్త కిసాన్ మోర్చా సహా ఈనెల16న రైతుసంఘాలు బంద్‌కు పిలుపు నిచ్చిన సంగతి తెలిసిందే. తమ డిమాండ్లసాధనకు రైతులుచేపట్టిన ర్యాలీలో భాగంగా గ్రామీణ బంద్‌ను నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ఈక్రమంలోనే శంభు సరిహద్దు వద్ద నిరసన తెలుపుతున్న 70 ఏళ్ల రైతు శుక్రవారం ఉదయం గుండెపోటుకు గురికావడంతో చికిత్సకోసం సమీప ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూనే ఆ రైతు మృతిచెందాడు. మరోవైపు రోహ్‌తక్ హిస్సార్ జాతీయ రహదారిపై మదీనా టోల్‌ప్లాజా, రోహ్‌తక్ పానిపట్ రహదారిపై మక్రాలీ టోల్‌ప్లాజావైపు రైతులు ర్యాలీగా వెళ్లారు. మధ్యాహ్నం 12 గంటలనుంచి మూడు గంటలవరకూ టోల్‌ప్లాజా కార్యకలాపాలను స్తంభింపచేసేందుకు సిద్ధం అయ్యారు. భారత్ బంద్‌కారణంగా పంజాబ్‌లో బస్సు సర్వీసులురద్దయ్యాయి. దీనితో ప్రయాణీకులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లను అంగీకరించేంతవరకూ నిరసన ఆగదని రాకేష్ తికాయిత్ వంటి నేతలు ప్రభుత్వానికి అల్టిమేటమ్ ఇచ్చారు. గిట్టుబాటుధర అనేది ఈరోజుకీరోజు తెచ్చేదికాదని, పరిశీలనలో ఉందని చెపుతున్నప్పటికీ రైతులు మాత్రం తమ డిమాండ్లు పరిష్కరించేంతవరకూ ఆందోళన ఆగదని తెగేసి చెప్పారు. కేంద్రమంత్రుల ముగ్గురు కమిటీ రైతు ప్రతినిధులతో హార్యానాలోచర్చలుజరుపుతున్న సంగతి తెలిసిందే. అయితేచర్చల వివరాలు మాత్రం బయటకు వెల్లడికాలేదు.

**రైతులకు మేలుచేసే పథకాలే: పధానిమోడీ**

ఇదిలా ఉంటే శుక్రవారం హర్యాణాలోపర్యటించిన ప్రధానిమోడీ మాట్లాడుతూ రైతులకు మేలుచేసేపథకాలపైనే మా ప్రభుత్వం పనిచేస్తోందని, గతంలో అన్నదాతలకు బ్యాంకులు రుణాలిచ్చేవికావని, కానీ ఇపుడు మేం వారికి గ్యారంటీ ఇచ్చామని మోడీ తెలిపారు. రైతులు ఆందోళన కొనసాగుతున్నవేళ ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఇదిలా ఉంటే రైతులు ఢిల్లీ, పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్ సరిహద్దుల్లోనే తమ నిరసనను కొనసాగిస్తున్నారు. ఎట్టిపరిస్థితుల్లోను ఢిల్లీలోనికి ప్రవేశిస్తామని రైతునేతలు ధీమా వ్యక్తంచేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 17-02-2024, శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
అష్టమి ఉ.8.16, కృత్తిక ఉ.8.45
వ.రా.1.10-2.48
దు.ఉ.6.42-8.16, ధనిష్ట కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం-ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** నిపుణుల సలహాలు పాటించి లాభపడతారు. సౌందర్య సాధకాల పట్ల ఆకర్షితులవుతారు.

**వృషభం :** సంవృద్ధికరమైన ఆర్థికవనరులు సంతోషానికి కారణం అవుతాయి.

**మిథునం :** సన్నిహితుల నుండి శుభవార్తలు అందుకుంటారు. క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తారు.

**కర్కాటకం :** కార్యాలయంలో మీ ప్రతిపాదనలను ఏకగ్రీవంగా ఆమోదగిస్తారు.

**సింహం :** మంచి మాటతీరుతో పదుగురి మెప్పును పొందుతారు. దైవ సందర్శనం చేసుకుంటారు.

**కన్య :** దూరప్రాంతాలలోని మీ వారితో సంభాషణలు సాగిస్తారు. ఋణాలు మంజూరవుతాయి.

**తుల :** పుస్తక పఠనం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**వృశ్చికం :** ఆధ్యాత్మిక ప్రసంగాల పట్ల ఆకర్షితులు అవుతారు. ఉద్యోగస్తులకు అనుకూలం.

**ధనుస్సు :** శత్రువర్గం బలహీనతలు తెలుసుకుని నేర్పుగా వ్యవహరిస్తారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**మకరం :** గతంలో మీకు సానుకూల పడని వ్యవహారాలు నేడు సానుకూలపడతాయి.

**కుంభం :** బ్యాంకు లావాదేవీలు పరిశీలించుకుంటారు. సంతృప్తి పడతారు. హోదా పెరుగుతుంది.

**మీనం :** దీర్ఘకాలిక ఆశయాలను నెరవేర్చుకొనడానికి కీలక స్థానాలలో ఉన్న వ్యక్తులతో సంభాషణలు సాగిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 26 నుంచి కాంగ్రెస్ ఎన్నికల శంఖారావం

>> అగ్రనేతలు ఎస్.రఘువీరారెడ్డి, డాక్టర్ శైలజానాథ్, తులసిరెడ్డి, రాజు, జంగా గౌతం, శంకర్, దాదాగాంధీ, కెటి శ్రీధర్, ప్రతాప్‌రెడ్డి, కోటా సత్యం, సుధాకర్, వాసు తదితరులు పాల్గొన్నారు. రాయలసీమలోని 8 జిల్లాల కాంగ్రెస్ నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభలో కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.. ఈ నెల 26న ఏఐసిసి అధ్యక్షులు ఖర్గేతో ఎన్నికల శంఖారావం అనంతపురం జిల్లా నుంచి ప్రారంభిస్తామన్నారు. ఈ సభకు పెద్ద ఎత్తున పెద్ద కాంగ్రెస్ అభిమామనులు సమీకరించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తాం అన్నారు. 26వ తేదిన జరుగు సభాలో ఖర్గే, షర్మిల, మాణిక్యం ఠాగూర్‌లతో కలసి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తాం అన్నారు. సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలను నేతలను కోరారు.

# నామినేషన్లు సక్రమమే

>> నామినేషన్ తిరస్కరించామన్నారు..దీంతో రాజ్యసభకు జరిగే ఎన్నికల్లో వైకాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు అభ్యర్థులే పోటీలో నిలిచారన్నారు. నిబంధనలను అనుసరించి ఈ నెల 20వ తేది సాయంత్రంం వరకు నామినేషన్లు ఉప సంహారణకు గడువు ఉందన్నారు. ఆ గడువు ముగిసిన తరువాత పోటీలో నిలిచిన ముగ్గురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ప్రకటిస్తామన్నారు. ఈ నామినేషన్లు పరిశీలన కార్యక్రమంలో పీవీ సుబ్బారెడ్డి, డిప్యూటీ సెక్రటరీ వనితా రాణి, అభ్యర్థుల తరపు ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజధాని ఫైల్స్ సినిమా విడుదలపై హైకోర్టు స్టే ఎత్తివేత

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని ఫైల్స్ సినిమా విడుదలపై ఏపీ హైకోర్టు స్టేను ఎత్తివేసింది.స్వేచ్ఛగా ఈ చిత్రాన్ని ప్రదర్శించుకోవచ్చునని ఆదేశాలు శుక్రవారం జారీ చేసింది.సీఎం జగన్ ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చేందుకు ఈ సినిమా తీసారని,గతేడాది డిసెంబర్18న సీబీఎఫ్‌సీ జారీ చేసిన ధృవపత్రాన్ని రద్దు చేయాలంటూ వైకాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి ఇటీవల కోర్టులో వ్యాజ్యం చేసారు.ఈ నెల 13న విచారణ జరిపిన హైకోర్టు సినిమా ప్రదర్శనను తాత్కాలికంగా నిలవరిస్తూ గురువారం మధ్యంత ఉత్తర్వులిచ్చింది,తాజా శుక్రవారం విచారణను చేపట్టిన హైకోర్టు సెన్సార్ బోర్డు రివైజింగ్ కమిటీ ఇచ్చిన ధృవపత్రాలను పరిశీలించింది.నిబంధనల మేరకు అన్ని సర్టిఫికెట్లు ఉన్నట్లు అభిప్రాయ పడింది. నేటి వరకు సినిమా విడుదలపై ఇచ్చిన స్టేను ఎత్తివేస్తున్నట్లు నేడు స్పష్టం చేసింది. నిబంధనల మేరకు అన్ని సర్టిఫికెట్ల జారీ స్పష్టం చేసింది.కౌంటర్‌ను దాఖలు చేయాలని ప్రతివాదులను హైకోర్టు ఆదేశించింది.

# సత్యవ్రత భాస్కర క్షేత్రంలో రథసప్తమి వేడుకలు

## సూర్యభగవానుని అభిషేకాలు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో సూర్య భగవానునికి విశేష అభిషేకాలు నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** సత్యవ్రత భాస్కర క్షేత్రంలో పురాణఇతిహాసాలు పేర్కొంటున్న శ్రీకాళహస్తి క్షేత్రంలో రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హిందూ సంస్కృతీ, సాంప్రదాయాల్లో రథసప్తమి విశిష్టమైన పర్వదినంగా భావిస్తారు. ఇంటింటా సూర్యపూజలను నిర్వహించి సూర్యదేవునికి విశేష పూజలను నిర్వహించటం ఆనవాయితి.ఈ నేప ధ్యంలో శుక్రవారం పూజల్లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ నాగేశ్వరరావు దంపతులు పాల్గొన్నారు. ఉదయం నుంచి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. శివయ్యసన్నిధిలో సూర్యభగవానునికి అభిషేకాలు:- శ్రీకాళహస్తీశ్వ రాలయం లో రథసప్తమి సందర్భంగా సూర్య దేవునికి విశేష పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆలయంలోని సూర్యదేవుని విగ్రహానికి విశేష అభిషేకాలు నిర్వహించి పుష్పాలంకరణలు చేసి హారతులిచ్చారు.ఈ అభిషేకాల్లో ఇఓ నాగేశ్వరరావు దంపతులు పాల్గొని పూజలు జరిపించారు. ఆలయ ఇఓ పర్యవేక్షణలో ఏర్పాట్లు జరిగాయి. అభిషేకాల్లోనూ ఆలయానికి విచ్చేసిన భక్తజనం స్వామి వారి ఆలయంలోని సూర్య దేవున్ని దర్శించుకొని భక్తి శ్రద్ధలతో మొక్కు కున్నారు. అలాగే జలవినాయకుని సమీపంలోని సూర్యదేవుని ఆలయంలోనూ విశేష పూజలను నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు నిర్వహించి విశిష్ట అలంకారం చేశారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో సూర్యదేవున్ని దర్శించుకొని పూజలు జరుపు కున్నారు. సూర్యపుష్కరిణి జలాలతో ఇక్కడే వెలసియున్న సూర్యపుష్కరిణి జలాలతో గతంలో స్వామి అమ్మవార్లకు నిత్యం అభిషేకాలను నిర్వహించే వారు. ఇక్కడి సూర్య పుష్కరిణి విశిష్టత గురించి పురాణాల్లో చెప్పబడి వుంది. సూర్య ప్రభ వాహనంపై స్వామి వారిని వుంచి గ్రామోత్సవం నిర్వహించారు. ఊరేగింపు: శ్రీకాళహస్తీశ్వ రాలయంలో శుక్రవారం రథసప్తమి సందర్భంగా ఆలయంలో అభిషేకాల నిర్వహణ తరువాత స్వామి అమ్మవార్లను గ్రామోత్సవానికి తరలిం చారు. ఉత్సవంతో పాటు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు రాగా వాహనాల మండపం వద్ద శ్రీకాళ హస్తీశ్వరుని సూర్యప్రభవాహనంపై ప్రతిష్టించారు. పూజలు నిర్వహించి ఉత్సవాన్ని కదలించారు. ఉత్సవాలతో పాటు ఆలయ ఇన్సెపెక్టర్ హరి యాదవ్, సూపరింటెండెంట్ నాగ భూషణం , ఆలయ ఉత్సవ ఉభయదారులు వెంటరాగా ఉత్సవం కన్నుల పండువగా సాగింది, ఉత్స వానికి ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందుల్లేకుండా ఎఎస్ ఐ జనార్ధన్‌నాయుడు పర్యవేక్షించారు.

# రూ.53కోట్లతో స్వర్ణముఖి ఆనకట్ట ఆధునీకరణ

## రూ2 కోట్లతో బట్టర్ ఫ్లై లైట్ల ఏర్పాటు :ఎమ్మెల్యే బియ్యపు మధుసూధనరెడ్డి



స్వర్ణముఖి ఆనకట్ట పనులకు భూమి పూజ అనంతరం మాట్లాడుతున్న ఎంఎల్ఏ

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మూడు రోజులుగా పాతిక శిలాఫలకాలు వేసామని మరో 100 వేయాల్సి ఉందని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.శుక్రవారం రూ.53కోట్లతో స్వర్ణముఖి నది పై ఆనకట్ట, రూ.2కోట్లతో నాలుగుమాడావీధుల్లో శ్రీ-కాళ-హస్తిని మరపించే విధంగా విద్యుత్ బట్టర్ ఫ్లై లైట్ల ఏర్పాటుకు ఆయన భూమి పూజలు జరిపారు. దేవస్థానం సారథ్యంలో పోలో మని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు భూమి పూజలు, శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు, సంబాభిషేకాలు ఏర్పాటు చేసారు. ఎన్నికల కోడ్ రాకముందే తాము చేపట్టిన, చేపట్టబోయే పనులకు సంబంధించిన పునాది రాళ్ళ సంబరాలకు ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నారు. సంజీవరెడ్డి నిర్మించారు:మధుసూధనరెడ్డి అభివృద్ధి చేస్తున్నా!! శ్రీకాళహస్తి నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించుటకు 1956లో స్వర్ణముఖి నదిపై ఆనకట్ట నిర్మించి సుమారు 15వేల ఎకరాలకు చెరువుల ద్వారా నీటిని అందిచగా ఈ ప్రాజెక్టు వద్ద ప్రత్యేక ఆనకట్ట నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.53కోట్లు సాధించామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వివరించారు.ఈ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలో జపాన్ నిధులు రూ.19కోట్లు మంజూరు కాగా అరా కొర పనులు చేసి కాంట్రాక్టర్, తెలుగుదేశం నాయకులు దిగమింగారన్నారు. నేడు రూ.53కోట్లతో ఇక్కడ ప్రాజెక్టును రూపకల్పన చేసామన్నారు. ప్రస్తుతం ఆనకట్ట నిర్మించి ఇక్కడ నదిలో నీరు నిల్వ చేయటం వల్ల ఇదో మరో ట్యాంక్‌బండ్‌గా మారటానికి వీలుంటుందన్నారు.అంతేకాక పట్టణ ప్రజల దాహార్తిని తీర్చు భూగర్భ జలాలు పెరగటానికి వీలుంటుందని వివరించారు.మారి రైతు,ప్రజాసంక్షేమ ప్రభుత్వమన్నారు. గతంలో పరిపాలించిన వారిది ప్రకటనలు దిగమింగే పాలన అని సునిశితంగా విమర్శించారు.అంతేకాక స్వర్ణముఖి ఆనకట్ట ఆధునీకరణకు తుడా నిధులు రూ.7కోట్లు వెచ్చించామన్నారు. రాబోవు రోజుల్లో రూ.44కోట్లతో శివం టు శివం రింగ్ రోడ్డు నిర్మాణాన్ని స్వర్ణముఖి ఆనకట్ట పక్కనే ఏర్పాటు చేయనున్నామని వివరించారు. గతంలో మంత్రిగా ఉన్న నాయకుడు చేయలేని అభివృద్ధిని ఎంఎల్ఏగా ఐదేళ్ళలో చేయగలగటం గర్వకారణంగా ఉందన్నారు.ఇక దేవాలయం పరిసరాల అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నామని ఎంఎల్ఏ మధుసూధనరెడ్డి వివరించారు.అలాగే నాలుగుమాడావీధుల్లో రూ.15కోట్లు వెచ్చించి అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్‌ను ఏర్పాటు చేసామన్నారు. అభివృద్ధి మా అజెండా అని వివరించారు.తాముచేపట్టిన ప్రగతిని కరపత్రాలు ద్వారా ఇంటింటికి తెలియజేస్తామన్నారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుతో పాటు ఇరిగేషన్ ఇఇ మదనగోపాల్,ఇఓ నాగేశ్వరరావు,పట్టణ పార్టీ అధ్యక్షుడు పగడాల రాజు,మాజీ కౌన్సిలర్ కంఠాఉదయ్‌కుమార్, మాజీ చైర్మెన్ మ్యాగీక్లారా, నందా తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబసభ్యులు నేడు తిరుపతికి

## - సింహానికి బలైన మృతదేహం మార్చురీలోనే

**తిరుపతి,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి ఎస్వీజూపార్కులో సింహాల ఎన్‌క్లోజర్‌పైకి ఎక్కి లోపలకు దూకి బలైన ప్రహ్లాద్‌గుజ్జర్(39) కుటుంబసభ్యులు శనివారం ఉదయం తిరుపతికి చేరుకుంటున్నారు. సింహం దాడిలో బలైన వ్యక్తి మృతదేహం తిరుపతి ఎస్వీవైద్యకళాశాల మార్చురీలోనే ఉంచారు. ఈ కేసుకు సంబంధించి తిరుపతి ఎంఆర్‌పల్లి పోలీసులు రాజస్థాన్ ఆళ్వార్‌జిల్లా పోలీసులకు సమాచారం అందించారు. అక్కడి పోలీసుల సహకారంతో మృతుని కుటుంబసభ్యులు తిరుపతికి వస్తున్నారు. మృతునికి పెళ్ళయిందని, కుటుంబకలహాలతో రెండు నెలల క్రిందట ఇంటినుండి అలిగి వచ్చేసిన గుజ్జార్ డ్రైవింగ్ లైసెన్స్ ఆధారంగా తిరుపతి పోలీసులు కుటుంబసభ్యులకు సమాచారమిచ్చారు. అతని కుటుంసభ్యులు నలుగురు తిరుపతికి వస్తున్నారు. వారు వస్తేగానీ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియవనేది పోలీసుల సమాచారం .అయితే గురువారం తిరుపతి జూలో ఎన్‌క్లోజర్‌లో ఉన్న రాజస్థాన్ నుండి వచ్చిన మగసింహం దొంగలపూర్ దాడిచేసి మనిషి రక్తం రుచిచూడటంతో దాన్ని జూలోనే నైట్‌సఫారీలో ఉంచారు. జూ అధికారులు ఈ సింహాన్ని బయటకు వదలడానికి కొంత సాహసం చేయడంలేదు. ఇప్పటికీ బోనులోనే ఉంచారు.


# తిరుమల సమాచారం

## సూర్యప్రభలో బాలమందిరం విద్యార్థుల సూర్యాష్టకం




**తిరుమల,ఫిబ్రవరి 16ప్రభాతవార్త ప్రతినిధి:** శేషాచలంకొండల్లో సూర్యజయంతి వేళ శుక్రవారం ఉదయం తొలిగా జరిగిన సూర్యప్రభవాహనసేవలో తిరుపతి ఎస్వీ బాలమందిరం విద్యార్థులు సూర్యాష్టకం పఠించారు. బాలమందిరంలో చదువుకుంటున్న వంద మం దికిపైగా విద్యార్థులు ఆలపించిన "ఆదిత్య హృదయం, సూర్యాష్టకం"సంస్కృత శ్లోకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్తరమాఢవీధిలోకి సూర్యప్రభవాహనం చేరుకోగానే విద్యార్థులు లయబద్దంగా ఈ సూర్యాష్టకం ఆలపించారు. కొన్నేళ్ళుగా బాలమందిరం విద్యార్థులు స్వామివారి వాహనసేవలో శ్లోకాలు ఆలపిస్తున్నారు.గతంలో జరిగిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు, ఇతర ఉత్సవాల్లోనూ విద్యార్థులు శ్రీనివాసగద్యం తదితర సంస్కృత శ్లోకాలు ఆలపించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుపతి జిల్లా ఎస్‌పి మల్లిక గర్గ్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## స్థానిక ఆలయాల్లోనూ వేడుకగా రథసప్తమి



**తిరుమల,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానంకు అనుబంధంగా ఉన్న తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయం, కోదండరామస్వామి ఆలయం, తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయం, శ్రీనివాసమంగాపురం కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయాల్లో రథసప్తమి వాహనసేవలు విశేషంగా నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు పలు వాహనసేవలు ఆలయ మాఢవీధుల్లో ఊరేగగా భక్తులు స్వామివారి సేవలో తరించారు. ఉదయం తొలివాహనంగా సూర్యప్రభవాహనంపై స్వామిఅమ్మవార్లు భక్తులకు కటాక్షించారు. తిరుపతి కోదండరామస్వామి ఆలయంలో డిప్యూటీ ఇఒ నాగరత్న, సూపరింటెండెంట్ రమేష్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు, చలపతి,సురేష్, గోవిందరాజస్వామి ఆలయంలో డిప్యూటీ ఇఒ వరలక్ష్మి, ఆలయ అర్చకులు, పద్మావతిఅమ్మవారి ఆలయంలో డిప్యూటీ ఇఒ గోవిందరాజన్ ఆలయ అధికారులు, అర్చకులు భక్తులకు ప్రశాంతంగా వాహనసేవలు వీక్షించేలా చూశారు.

## నేటినుండి తిరుపతి గోవిందరాజస్వామి తెప్పోత్సవాలు



**తిరుమల,ఫిబ్రవరి 16 ప్రభాత వార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం కు అనుబంధంగా ఉన్న తిరుపతిలోని గోవింద రాజస్వామి ఆలయం పుష్కరిణిలో వారం రోజులపాటు తెప్పోత్స వాలు జరగను న్నాయి. ఏటా స్వామివారికి జరిగే ఈ తెప్పోత్సవాలకు ఆలయ పుష్కరిణి సిద్దమైంది. 17వతేదీ శనివారం సాయంత్రం నుండి 23వరకు వారంరోజులు వివిధ అలంకరణల్లో స్వామివారు తెప్పలపై విహరించి భక్తులను కటాక్షిస్తారు. 17వతేదీ శనివారం సాయంత్రం 6.30గంటల నుండి 8గటంల వరకు స్వామివారు దేవేరులతో కలసి గోవిందరాజ పుష్కరిణిలో కోదండ రామస్వామిగా, 18న రుక్మిణీ సత్యభామసమేత పార్థసారధిస్వామిగా, 19న కల్యాణవేంకటేశ్వర స్వామి అలంకరణలో, 20న ఆండాళ్అ మ్మవారితో కలసి కృష్ణస్వామిగా, 21న 22,23న మూడు రోజులు గోవిందరాజ స్వామిగా ఉభయ దేవేరులతో కలసి కనువిందుచేస్తారు. చివరిరోజు తెప్పోత్సవం అనంతరం ఆలయానికి ఎదురుగా ఉన్న ఆంజనేయ స్వామి సన్నిధికి స్వామివారు వేంచేస్తారు.

## మినీబ్రహ్మోత్సవానికి తరలివచ్చిన అశేష భక్తులు

### - సంతృప్తికరంగా సౌకర్యాలు



**తిరుమల,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** సూర్యజయంతి సందర్భంగా కలియుగవైకుంఠం తిరుమలలో శుక్రవారం జరిగిన ఏడువాహనసేవల వీక్షణకు అశేషసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉదయం 5.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు భక్తులు ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో ఏర్పాటుచేసిన తాత్కాలిక షెడ్లలో వేచివుండి స్వామివారి వాహనసేవలు వీక్షించారు. భక్తులందరికి నిరంతరాయంగా అన్నప్రసాదాలు,తాగునీరు శ్రీవారిసేవకులు పంపిణీ చేశారు. షెడ్లకు అనుబంధంగా మరుగుదొడ్లు, మూత్రవిసర్జనశాలలను భక్తులకు అందుబాటులో ఉంచారు. శ్రీవారి ఆలయం, ఇతర ముఖ్యకూడళ్ళలో శోభాయమానంగా పుష్పాలంకరణ, విద్యుద్దీపాలంకరణలు చేపట్టారు. భక్తుల రద్దీకి అనుగుణంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టారు. 2,900మంది శ్రీవారి సేవకులు భక్తులకు సేవలందించారు. ఆలయ మాఢవీధుల్లోని నాలుగు మూలల్లో నాలుగు వైద్యబృందాలు అందూబాటులో ఉంచారు. టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా ఎస్‌పి మల్లికా గర్గ్ నేతృత్వంలో భక్తులకు సంతృప్తికరంగా సేవలందించారు. ఏడాదిలో జరిగే బ్రహ్మోత్సవాలకు విచ్చేసే తరహాలో రథసప్తమికి దాదాపు లక్షమంది వరకు భక్తులు తిరుమలకు చేరడంతో విశేషంగా సేవలందించారు.

# ఎన్నికల సమయంలో చిత్తూరులో అరాచకాలు సృష్టిస్తారు

## -కేంద్రబలగాలు, పరిశీలకులను నియమించండి

### కేంద్ర ఎన్నికల కమిషన్‌కు అచ్చెన్నాయుడు లేఖ

**అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** 2021 స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంలో ఎన్నికల సంఘాన్ని దూషిస్తూ, జిల్లా కలెక్టర్లను బెదిరించిన వైకాపా మంత్రి పెద్దిరెడ్డి రాబోయే సాధారణ ఎన్నికల్లో సైతం చిత్తూరులో అరాచకాలు సృష్టించే అవకాశం ఉందంటూ రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చన్నాయుడు భారత ఎన్నికల కమిషనర్‌కు లేఖరాశారు. 2021లో వైకాపా మంత్రి పెద్దిరెడ్డి సాక్షాత్తూ మీడియా సమక్షంలో ఎన్నికల సంఘాన్ని దూషించి, కలెక్టర్లను బెదిరించారని పేర్కొ న్నారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం చేసిన నిరంకుశ పాలన తీరుపై గతంలో ఎన్నికల సంఘానికి అనేకమార్లు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. వాటిని మరోమారు మీదృష్టికి తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారపార్టీ వైకాపా నాయకులు అనేక అరాచకాలకు పాల్పడ్డారని, పోటీచేయాలనుకున్న వారి నామినేషన్ పత్రాలను బలవంతంగా లాక్కెళ్లారని తెలిపారు.. నామినేసన్ కేంద్రంలోకి సైతం వారిని అనుమతించలేదన్నారు. కొందరు వైకాపాశ్రేణులు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను సైతం లెక్కచేయలేదన్నారు. రాష్ట్ర ఎనినకల కమీషనర్‌పై మౌఖిక దాడులకు దిగారన్నారు.

# సప్తవాహనాలపై శ్రీనివాసుడు, తొలివాహనంగా సూర్యప్రభవాహనం, చివరి వాహనంగా చంద్రప్రభవాహనం

## రథసప్తమి సందర్భంగా బ్రహ్మోత్సవాలను తలపించిన భక్తుల రద్దీ



**తిరుమల,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం సప్తమితిథిలో శుక్రవారం సూర్యజయంతి పర్వదినాన శేషాచలదీశుడు శ్రీవేంకటేశ్వరుడు ఒకేరోజు ఏడువాహనాలను అధిరోహించిన భక్తులను కటాక్షించాడు. మినీబ్రహ్మోత్సవమ్‌గా పిలిచే ఈ వాహనసేవల్లో తొలివాహనంగా సూర్యప్రభపై ఉదయం 5.30గంటలకు శ్రీదేవిభూదేవితో కలసి వేంచేపుచేసిన శ్రీమలయప్పస్వామి ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఊరేగారు. భక్తుల నుండి కర్పూరహారతులు అందుకున్నారు. ఏడుకొండలవాడా వేంకటరమణా గోవిందా గోవింద అంటూ భక్తులు సూర్యోదయం వేళ సప్తగిరుల్లో భక్తిభావం వెల్లివిరిసింది. రథసప్తమి వాహనసేవల్లో అత్యంత ప్రధానమైనది సూర్యప్రభవాహనసేవ. సర్వలోకాలకు చైతన్యాన్ని కలిగిస్తూ ఉదయించే సూర్యభగవానుడు తన ఉషారేఖలను స్వామివారి పాదాలపై స్పృశించి అంజలిఘటించాడు. ఈ వాహనసేవ అపురూప దృశ్యం తిలకించేందుకు తెల్లవారుజామున 4గంటలనుండే భక్తులు ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో భక్తితో పులకించారు. సూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు.సూర్యమండల మధ్యవర్తి శ్రీమన్నారయణుడే. మహాతేజ పూర్ణమైన సూర్యప్రభలో సూర్యనారాయణుడ్ని దర్శిస్తే ఇతోదిక బోగభాగ్యాలు, సత్సంతాన సంపదలు, ఆరోగ్యాలు సిద్దిస్తాయి. ఈ వాహనసేవలో టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుపతి జిల్లా ఎస్‌పి మల్లిక గర్గ్, అధికారులు, భక్తులు పాల్గొన్నారు. సూర్యజయంతిన శుక్రవారం ఉదయం తిరుమలలో ఐదుతలల శేషునిపై శ్రీమలయప్పస్వామి ఉభయదేవేరులతో కలసి ఊరేగారు. శేషవాహనాన్ని దర్శిస్తే భక్తులకు కుండలినీయోగ సిద్ధిఫలం లభిస్తుంది. వరుసగా గరుడవాహనంపై గజేంద్రమోక్షకుడు ఏడుకొండల దేవుడు భక్తులకు అభయమిచ్చాడు. తనకెంతో ప్రీతిపాత్రమైన గరుడుని వాహనంగా చేసుకుని రథసప్తమిన ఊరేగడం విశేషం. 108 దివ్యదేశాలలో గరుడవాహనానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు గోవిందనామాలతో శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం హనుమంతవాహనంపై శేషాచలదీశుడు రామునిగా భక్తులకు దర్శనమిచ్చాడు. హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. త్రేతాయుగంలో శ్రీరాముడికి తనదైన సేవచేసిన భాగ్యం కావడంతో హనుమంతవాహనంగా ఊరేగారు. మధ్యాహ్నం చక్రస్నానం మహోత్సవం అత్యంత వేడుకగా జరిగింది. స్వామివారి ఆలయానికి పక్కనే ఉన్న పవిత్రమైన పుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు విశేష అభిషేకాలు నిర్వహించిన అర్చకులు అనంతరం మూడుసార్లు పుణ్యస్నానాలాచరించారు. భక్తులు కూడా గోవింద నామస్మరణలతో పుణ్యస్నానాలాచరించారు. సాయంత్రం కల్పవృక్షవాహనం, సర్వభూపాలవాహనం, చివరగా చంద్రప్రభవాహనాలపై స్వామివారు మలయప్పస్వామి ఉభయదేవేరులతో కలసి తన భక్తులను కటాక్షించి మోక్షసిద్ది కలిగించాడు. ఈ వాహనసేవల్లో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుపతి జిల్లా ఎస్‌పి మల్లిక గర్గ్, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, విఎస్ఒ నందకిశోర్,తిరుమల సిఐలు విజయకుమార్, సత్యనారాయణ, అధికారులు, భక్తులు పాల్గొన్నారు. టిటిడి అధికారులు సకలసౌకర్యాలు, భక్తులకు గ్యాలరీల్లో అన్నప్రసాదాలు, తాగునీరు, పాలు, టీ,కాఫీ, మజ్జిగ నిరంతరాయంగా పంపిణీ చేశారు. సౌకర్యాలతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# జగన్‌ది ఐదేళ్ల విధ్వంస పాలన

## -పుస్తకావిష్కరణలో చంద్రబాబు: హాజరైన పవన్‌కళ్యాణ్




'విధ్వంసం' పుస్తకాన్ని ఆవిష్కరించిన చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ తదితరులు

**అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్‌ది ఐదేళ్ల విధ్వంస పాలన అని 'విధ్వంసం' పుస్తకం ఒక జర్నలిస్టు ధర్మాగ్రహం అని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. ప్రజలతో సైకో అని పిలిపించుకునే ఏకైక సిఎం జగనే అని అన్నారు. బానిసలుగా ఉంటారో, తిరుగబడతారో ఆలోచించాలని పిలుపునిచ్చారు. సీనియర్ జర్నలిస్టు ఆలపాటి సురేష్‌కుమార్ రచించిన 'విధ్వంసం' పుస్తకావిష్కణ గురువారం రాత్రి విజయవాలోని ఏ1 కన్వెన్షన్‌లో జరిగింది.. ముఖ్యఅతిథిగా చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ హాజరయ్యారు. అనంతరం చంద్రబాబు మాట్లాడారు.. ఈ ప్రభుత్వంలో అందరూ బాధితులమే అని అన్నారు. దళితులు, అమరావతి రైతులు, ఉద్యోగులు, పవన్‌కళ్యాణ్, నేనూ బాధితుడ్నే అని అన్నారు. రేపో ఎల్లుండో ఆలపాటి సురేష్‌కుమార్ కూడా బాధితులవుతారని అన్నారు. ఐదేళ్లలో జరిగిన సంఘటనలు ధైర్యంగా, విధ్వంసం పుస్తకంలో పొందుపరిచారన్నారు. ఇది కేవలం పుస్తకం కాదని, సమాజాన్ని, ప్రభుత్వాన్ని దగ్గరగాచూసిన ధర్మాగ్రహం అని అనాననరు. దేశ చరిత్రలో ఒక సిఎం విధ్వంసకర పాలనపైపుస్తకం రాయటం మొదటిసారి అని అన్నారు. 185 అంశాలతో పలు సంఘటనల గురించిరాశారన్నారు.. ప్రజలు, భావితరాలకు గుర్తుండే విధంగా సురేష్ రాసిన పుస్తకం అమరావతి మహిలలకు, మహిళా రైతులకు అంకితం చేయటంలో నిజాయితీ ఉందన్నారు. ఒక రాజధాని ప్రజారాజధాని కావాలని, అన్ని దేవాలయాల్లో చర్చిల్లో, మసీదుల్లో పూజలు చేసి అక్కడి మట్టిని తీసుకొచిన పునీతం చేశామని, అంతమంది దేవుళ్ల కూడా ఈ దుర్మార్గుడి చెర నుంచి అమరావతిని కాపాడలేకపోయారన్నారు.. శత్రువు కూడ పడని బాధ అమరావతి రైతులు పడ్డారన్నారు. తెలుగుజాతి నెంబర్ 1గా ఉండాలని నాకు, పవన్‌కు ఉన్న సంకల్పం అని అన్నారు. తెలుగు జాతిలో పేదరికం లేకుండా చేయటానికి పనిచేస్తామన్నారు. ఎన్నికలు అంటే ద్వంద యుద్ధమని, చొక్కాలు మడతపెట్టటానికి కాదన్నారు.. మంచికి కూడ హద్దులు ఉంటాయని, ఇష్టానుసారంగా మాట్లాడితే ప్రజలే పరిష్కారం చూపిస్తారన్నారు.. ఐదేళ్ల నరకాన్ని ప్రతిఒక్కరూ చర్చించాలన్నారు.

# రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

## -సుప్రీంకోర్టు తీర్పు పై కాంగ్రెస్ నేతల మొక్కులు




**తిరుపతి,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి** కేంద్రంలో ,ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకానుందని, ఇందుకు ప్రజలు కూడా సిద్దంగా ఉన్నారని మాజీకేంద్రమంత్రి,మాజీ ఎంపి డాక్టర్ చింతామోహన్ చెప్పారు. ఇప్పటికే కేంద్రప్రభుత్వంపై అనేక రాష్ట్రాల ప్రజలు విసిగిపోయారని, ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి ప్రభుత్వం, సిఎం జగన్ పాలన మోసాలమయంగా మారిందని ,ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఓడించడానికి సిద్దంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఎలక్ట్రోల్ బాండ్స్‌పై ఐదుమంది న్యాయమూర్తులతో కూడిన సుప్రీంకోర్టు బెంచ్ ఇచ్చిన తీర్పుపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రజలు సంసిద్దతతో ఉన్నారన్నారు. సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పుపై శుక్రవారం ఉదయం తిరుపతి అలిపిరి పాదాలమండపం వద్ద కాంగ్రెస్ నేతలు గోవిందనామాలతో, కొబ్బరికాయలు కొట్టి మొక్కారు.

దేశంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని కాంక్షించేది కాంగ్రెస్ పార్టీయేనని, సోనియాగాంధీ, మల్లికార్జునఖర్గే నాయకత్వంలో మళ్ళీ కాంగ్రెస్‌కు మంచిరోజులు వస్తాయని ఆయాన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వార్త

అందరిలోనూ మంచినే చూడటం మనం నేర్చుకుంటే మనలోని మంచి పెరుగుతుంది.

-రామకృష్ణ పరమహంస

# విస్తరిస్తున్న ర్యాగింగ్ భూతం

ఎన్ని చట్టాలు చేసినా కఠిన చర్యలు తప్పవని ఎందరు ఎన్నిసార్లు హెచ్చరించినా ర్యాగింగ్ భూతం వదిలిపెట్టడం లేదు. వికృతరూపం దాల్చిన ఈ ర్యాగింగ్‌కు ఇప్పటికే ఎందరో అమాయకులు బలైపోయారు. మరికొందరు విద్యాభ్యాసానికిస్వస్తి చెప్పిన సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. వాటిలో కొన్నిమాత్రమే వెలుగు చూస్తున్నాయి. తమకు జరిగిన అవమానాలు భరించలేక, బయటకు చెప్పుకోలేక వారిలోవారు కుమిలిపోతున్నారు. ఇన్నేళ్లుగా చాపకింద నీరులా విస్తరిస్తున్న ర్యాగింగ్ కారకులపై పాలకులు నిర్దిష్టమైన కఠిన చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఇలాంటి సంఘటనలు చాలాస్పష్టమైన సాక్ష్యాలతో వెలుగు చూసినప్పుడు కూడా వాటిని న్యాయస్థానం ముందుపెట్టి చట్టప్రకారం నిందితులకు శిక్షవేయించడంలో ప్రభుత్వ యంత్రాంగం ఘోరంగా విఫలమవుతున్నది.అందుకే పాలకులు ఎన్నిసార్లు హెచ్చరించినా ఈ ర్యాగింగ్ ఆగడం లేదు. తాజాగా మొన్న సోమవారం పెద్దపల్లిజిల్లా గోదావరి ఖని సింగరేణి ఇన్స్టిట్యూట్‌ఆఫ్ మెడికల్ సైన్స్ కాలేజీలో కొందరు సీనియర్లు చేసిన వికృత చేష్టలు జూనియర్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేశాయి. తలవెంట్రుకలు కత్తిరించడం లాంటి చర్యలతో భయాందోళనకు గురైన జూనియర్లు కాలేజీ వదిలి ఇళ్లకు వెళ్లిపోయినట్లు సమాచారం. ఈ విషయం కాలేజీ దృష్టికి రావడంతో ర్యాగింగ్‌కు పాల్పడిన సీనియర్లలో కొందరిని తప్పించి, మరికొందరిపై నామమాత్రపు చర్యలు తీసుకోవడంతో విద్యార్థులంతా ఒక్కసారిగా యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నాకు దిగారు. దీంతో యాజమాన్యం మిగిలిన వారిపై చర్యలకు ఒడిగట్టింది. ఇక్కడేకాదు తెలుగు రాష్ట్రాల్లోనూ, ఆ మాటకొస్తే దేశంలోనూ ర్యాగింగ్ కొనసాగుతూనే ఉన్నది. చట్టాలకు సామాన్యులు లోకువైతే సమర్థులకు చట్టాలు లోకువవుతున్నాయి. ఈ కారణంగానే నిందితులు ఏదోరకంగా బయటపడుతున్నారు. వాస్తవంగా ర్యాగింగ్ భూతాన్ని ఆనాటి ఉమ్మడి రాష్ట్రం నుంచి పారద్రోలడానికి 1997లో చట్టం తీసుకువచ్చినా అది కాగితాలకే పరిమితమవుతున్నది. ర్యాగింగ్ అనేది ముందుగా కేవలం ఇంజినీరింగ్, మెడికల్ వంటి ప్రొఫెషనల్ కాలేజీలో 19వ శతాబ్దం ఆరంభంలోనే మొదలైనట్లు చెబుతారు. ఇది రానురాను అన్ని కళాశాలలకు పాకింది. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సెకండరీ విద్యను పూర్తిచేసుకొని ఉజ్వల భవిష్యత్‌ను ఊహించుకుంటూ కాలేజీలోకి అడుగుపెట్టిన విద్యార్థులకు బెరకు,భయం పోగొట్టడానికి చేపట్టిన పరిచయ వినోద కార్యక్రమం ఇది. ప్రారంభంలో అంతవరకే పరిమితమై ఉండేది.కానీ ఆ తర్వాత శృతిమించి కొందరి విద్యార్థులకు ప్రాణాంతక వికృతకేళిగా మారిపోయింది. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా చేస్తున్న ఈ ర్యాగింగ్‌ను లేతమనసులు తట్టుకోలేకపోతున్నాయి. అశ్లీల సాహిత్యం, నీలిచిత్రాలు, మత్తుపదార్థాలు ఇతర బలహీనతలు తోడుకావడంతో ఈ అమానుషత్వం కొన్ని కాలేజీల్లో పరాకాష్టకు చేరింది. గతంలో మెరికల్లాంటి విద్యార్థులు ఎందరో దీనికి బలైపోయారు. ర్యాగింగ్‌కు భయపడి ఎందరో విద్యార్థులు విద్యాభ్యాసానికి స్వస్తిచెప్పున్న సంఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ర్యాగింగ్‌ను అదుపు చేయడానికి ప్రభుత్వం అసలు ఏమీ చేయడం లేదని చెప్పడంలేదు. చర్చలు తర్జన భర్జనలు ఎన్నోసార్లు జరిగాయి. మితిమీరుతున్న ఈ విష సంస్కృతిని నిరోధించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన చట్టమే తీసుకువచ్చింది.1997 మార్చి18న రాష్ట్ర శాసనసభ ఆమోదించిన ర్యాగింగ్‌చట్టం ప్రకారం ర్యాగింగ్ వేధింపులకు గురి చేసినవారికి ఆరునెలలు జైలుశిక్ష, లేదా వెయ్యి రూపాయల జరిమానా, లేదా ఏకకాలంలో రెండు శిక్షలు విధించవచ్చు. ర్యాగింగ్ పేరుతో దౌర్జన్యం చేస్తే యేడాదిపాటు జైలు,లేదా రెండువేల రూపాయల జరిమానా, లేక ఏకకాలంలో రెండు శిక్షలు విధించవచ్చు.అలాగే గాయపరిస్తే ఐదువేల రూపాయల జరిమానా, లేదా రెండేళ్ల జైలుశిక్ష, లేక రెండు శిక్షలు అమలు చేయవచ్చు. కిడ్నాప్ చేసినా, ఇతర అసహజ చర్యలకు పాల్పడినట్లు రుజువైతే ఐదేళ్ల జైలుశిక్షతోపాటు పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. మరణానికి కారకులైనా, ఆత్మహత్యలకు ప్రేరేపించినా జీవితకాలం, లేదా పదేళ్లపాటు జైలు, పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. వీటన్నింటికి మించి ర్యాగింగ్ చేసిన విద్యార్థులను ఆయా విద్యాసంస్థల నుంచి తొలగించడమేకాక వారిని మరోచోట ఎక్కడా చేర్చుకోరాదని చట్టంలో పేర్కొన్నారు. చట్టమైతే చేశారు కానీ దాన్ని త్రికరణశుద్ధిగా అమలు చేసే చిత్తశుద్ధి పాలకులకు లోపించింది. అందుకే ఈ రాక్షసక్రీడ విస్తరిస్తూనే ఉన్నది.సంఘటనలు వెలుగు చూసినప్పుడు నాలుగైదు రోజులపాటు అధికారులు,నేతలు,హడావుడిచేయడం, సస్పెన్షన్ లాంటి కంటితుడుపు చర్యలతో సరిపెట్టి ఆ తర్వాత మరచిపోవడం పరిపాటిగా మారిపోయింది. అందుకే రాష్ట్రంలో ఇన్ని సంఘటనలు జరుగుతున్నా రాక్షసక్రీడ ఇంత వికృతరూపం దాలుస్తున్నా ఒక్క కేసులో కూడా నిందితులను సాక్ష్యాలతో న్యాయం స్థానం ముందు ఉంచి శిక్ష వేయించలేకపోయారంటే ఏమనుకోవాలి? ప్రాణప్రదంగా పెంచుకున్న తమ బిడ్డలు కళ్ల ముందే చదువు సంస్కారం ఉందనుకున్న కొందరు వింతపశువుల వికృత చేష్టలకు బలవుతుంటే ఆ గర్భశోకాన్ని ఏమిచ్చి తీర్చగలం. రాజ కీయాలకు అతీతంగా నిర్దిష్టమైన చర్యలు తీసుకొని ర్యాగింగ్ పాల్పడేవారికి ప్రోత్సహించేవారికి తిరుగులేని హెచ్చరికలు అందించాలి. అప్పుడే ఈ ర్యాగింగ్ భూతాన్ని రాష్ట్రం నుంచి పారద్రోలగలుగుతాం. ఈ రకమైన దృఢసంకల్పం లోపించినప్పుడు ఈ చట్టాలు, చర్చలు అన్నీ నిష్ప్రయోజనమే.

నీ శత్రువుకన్నా, నీ నిర్లక్ష్యమే నీకు ఎక్కువగా కీడు చేస్తుంది.



బెర్నార్డ్ షా

సంతృప్తే మనిషికి సహజమైన సంపద. భోగాలు, విలాసాలు కృత్రిమమైన దారిద్య్రం వంటివి.



సోక్రటీస్

# ప్రజావాక్కు



## సిరిధాన్యాలకు మద్దతేది?

దేశంలో జీవనశైలి వ్యాధులు విజృంభిస్తున్నాయి. 25 శాతం భారతీయులు మధుమేహం, బి.పి వంటి వాటితో బాధపడుతున్నారు. పాతికశాతం భారతీయులు పోషకాహారలోపంతో బాధపడుతున్నారు.వీటికి పరిష్కారం ప్రజల ఆహారపు అలవాట్లలో సిరిధాన్యాలకు తగినంత పెంచడం.గతసంవత్సరం 2023చిరుధాన్యాల సంవత్సరంగా ప్రపంచమంతా పాటించినప్పటికీ ప్రజలలో వీటి వినియోగంపై ఆశించినగుణాత్మక మార్పురాలేదు. ప్రభుత్వం వైపు నుంచి కూడా చిరుధాన్యాలు పండించే రైతులకు తగిన సహకారం అందడం లేదు. చిరుధాన్యాలలో ఎనిమిది రకాలున్నప్పటికీ కేవలం సజ్జలు, రాగులకే మద్దతు ధరలు అందుతున్నాయి. వీటి విత్తనాలను కూడా రైతులకు రాయితీపై ప్రభుత్వం సమకూర్చడం లేదు. ఆరోగ్యకర సమాజం ఏర్పడడానికి ప్రభుత్వం చిరుధాన్యాలు పండించే రైతులను ప్రోత్సహించడంతోపాటు ప్రజల ఆహారపు అలవాట్లలో మార్పులు తీసుకురావడానికి తగిన ప్రచారం కల్పించాలి.

-శాగ శ్రీనివాస్, చిన్న పెండ్యాల, జనగామ జిల్లా

## ఉచితాలు ఇవ్వడం మానుకోండి

ప్రతి వస్తువు ఉచితంగా ఇస్తే ఎవ్వరూ కష్టపడరు. అందరూ కష్టపడాల్సిందే. ఉచితంగా భోజనం, విద్య, వైద్యం, పేదరికంతో ఉన్నవాళ్లకి ఇవ్వాలి.అంతేగాని అందరికీకాదు. ఉద్యోగులకు, పెన్షనర్‌లకు ఉచిత పథకాలు రద్దు చేయాలి. సాధారణంగా ఆరోగ్యం, విద్య వంటి వాటి దగ్గర ఎవరూ పసినారితనం చేయరు.డబ్బులు ఖర్చు చేస్తారు. అలాంటి వాళ్ళ ప్రభుత్వ పథకాలు వదులుకోవాలి.అలా చేస్తే పేదవాళ్లకి ఆసరా కల్పించినవారవుతారు.

-వి.వివేక్, విశాఖపట్నం

## సామాజిక మాధ్యమాలతో ముప్పు

ప్రస్తుత కాలంలో సామాజిక మాధ్యమాల వల్ల ఎన్ని ప్రయోజనాలున్నాయో అంతకురెట్టింపు నష్టాలు కూడా ఉన్నాయి.ఏదైనా ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు వైద్యుడి దగ్గరికివెళ్లి సంప్రదించకుండాసొంతంగా యూట్యూబ్, గూగుల్ వంటి సోషల్‌మీడియాలో వెతికి వచ్చిన రోగానికి సంబంధించిన మందులను మెడికల్ దుకాణాల్లో తెచ్చుకొని వేసుకుంటున్నారు. వీటివల్ల తాత్కాలిక ఉపశమనం లభించినా దీర్ఘకాలికంగా నష్టాలే ఎక్కువగా ఉన్నాయి.

-ఎన్.రామారావు, కర్నూలుజిల్లా

## మద్దతు ధర పెంచాలి

ఈ సంవత్సరం వర్షాకాలంలో వానలు సరిగా పడక అనావృష్టి ఏర్పడింది. వర్షాలు సకాలంలో కురవకపోవడం వల్ల ప్రతికూల వాతావరణంలో పత్తి దిగుబడులు చాలావరకు తగ్గిపోయాయి. ప్రస్తుతం మార్కెట్లో పత్తి క్వింటాలుకు 6,500 రూపాయలుగా ఉంది. పెరిగిన పంటసాగు ఖర్చులకు ఈ ధరలు రైతులందరికీ ఏ మాత్రం గిట్టుబాటు కావడం లేదు. అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పనిచేసి పంటలు పండించే పంటల మద్దతు ధరలను మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచడం లేదు. పంటసాగు కోసం పెట్టిన పెట్టుబడిలో 50 శాతం కలిపి మద్దతు ధరనునిర్ణయించాలని 'స్వామినాథన్'కమిటీ సిఫార్సులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడంలేదు. దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.కావునా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కర్షకుల సమస్యలను పరిష్కరించాలి.

-జి. నారాయణ, నల్గొండజిల్లా

## ట్రాఫిక్ నియమాలు పాటించండి

ప్రజల ప్రాణాలు తీసే హక్కు ఎవరికీ లేదు. ప్రతి వ్యక్తి రోడ్డు మీద ప్రయాణించేటప్పుడు గమనిస్తూనేఉంటారు. ప్రమాదాలు ముఖ్యంగా నాలుగు రకాలుగా జరుగుతున్నాయి. అవి ఒకటి యువకులు 2వీలర్‌లో ప్రయాణం చేసే వారికి లైసెన్సులు ఉండవు.అయినప్పటికీ అతివేగంగా ప్రయాణం చేయడంతోప్రమాదాలు చేస్తూ ఉంటారు. మరొకటి కొంతమంది ఆటోవాళ్లు అతి వేగంగా ప్రయాణం చేయడం వల్ల ప్రమాదాలకు గురి చేస్తూ ఉంటారు. మరో కొంత మంది అల్లరిమూకలు డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం వల్ల అత్యధిక ప్రమాదాలు జరుగుతున్నాయి.

-కె.సుబ్బరాయుడు, సాయిపేట, కడప

## నీటిఎద్దడిని అరికట్టలేమా?

గత సంవత్సరం ఆద్యంతం వరుణుడు మొరాయించి, బొత్తిగా కరుణించక అటు రాష్ట్రవ్యాప్తంగా, రైతు సోదరులు అనావృష్టి పరిస్థితులతో తీవ్రంగా తమ వ్యవసాయరంగంలో నష్టపోవడం తోపాటు,ఇటు ఈ రాష్ట్ర నప్రజలు కూడా చాలా తీవ్రంగా తాగు నీటికి ఈపాటికే అష్టకష్టాలు చవిచూశారు అనేమాట అక్షర సత్యం. ఇది ఇలావుంటే అతి త్వరలో రానున్న మండువేసవి కాలంలోతాగునీటికి ప్రజలఇంకెంత ఇబ్బందుల పాలుకావాలో, ముఖ్యంగా గ్రామాల్లోని ప్రజలు నీటికోసం ఎన్నికిలోమీటర్లు ప్రయాణించాలో తెలియని అగమ్యగోచర పరిస్థితి వారిది. కనుక వెంటనే సమస్యకు పరిష్కారం కనుగొనాలి.

-బి.మధుసూదన్, బేతంచెర్ల, నంద్యాల జిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ప్రజారోగ్యాన్ని కాటేస్తున్న కల్తీపాలు

ప్రధానంగా పాలల్లో కల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకంగా చేసే సూచనలు కన్పిస్తున్నాయి. అసలు స్వచ్ఛమైన పాల లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. కల్తీపాల ద్వారా దేశంలో కోట్లాది మంది అనారోగ్యం బారినపడుతున్నట్లు భారత ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికారి సంస్థ సర్వేలో వెల్లడైంది. చక్కెర, ఉప్పు, గంజిపొడి, బియ్యపుపిండి, యూరియా, గ్లూకోజ్,హైడ్రోజన్ పెరాక్సైడ్, కాస్టిక్ సోడా, వంటసోడా, డిటర్జెంట్, మైలమన్‌పొడి, నూనె తదితర పదార్థాలతో కల్తీ పాలను తయారు చేస్తున్నారు. కల్తీ పాలు తాగితే అజీర్తి సమస్యలతో ప్రారంభమై కడుపునొప్పితోపాటు మూత్రపిండాలు, కాలేయం, నాడీ వ్యవస్థపై ప్రభావం పడుతుంది. రసాయనికాలతో కూడిన పాలు దీర్ఘకాలం తీసుకుంటే కేన్సర్ వచ్చే ప్రమాదం ఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.

దామెర్ల సాయిబాబ

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడం లేదు. దేశంలో రాను రాను కల్తీ పెరిగిపోతున్నది. తాగే నీటిలో కల్తీ, పప్పులో కల్తీ చివరకు ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ, పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ అదీఇదీ అని తేడా లేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. అన్నింటికంటే ప్రధానంగా పాలల్లో కల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకంగా చేసే సూచనలు కన్పిస్తున్నాయి. అసలు స్వచ్ఛమైన పాల లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. కల్తీపాల ద్వారా దేశంలో కోట్లాది మంది అనారోగ్యం బారినపడుతున్నట్లు భారత ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికారి సంస్థ సర్వేలో వెల్లడైంది. చక్కెర, ఉప్పు, గంజిపొడి, బియ్యపు పిండి, యూరియా, గ్లూకోజ్,హైడ్రోజన్ పెరాక్సైడ్, కాస్టిక్ సోడా, వంటసోడా, డిటర్జెంట్, మైలమన్‌పొడి, నూనె తదితర పదార్థాలతో కల్తీ పాలను తయారు చేస్తున్నారు. కల్తీ పాలు తాగితే అజీర్తి సమస్యలతో ప్రారంభమై కడుపునొప్పితోపాటు మూత్రపిండాలు, కాలేయం, నాడీవ్యవస్థపై ప్రభావం పడుతుంది. రసాయనికాలతో కూడిన పాలు దీర్ఘకాలం తీసుకుంటే కేన్సర్‌వచ్చే ప్రమాదంఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.ఇక పాలల్లో చిక్కదనం రావాలని ఇటీవల కాలంలో ప్రొటీన్‌శాతాన్ని పెంచేందుకు ప్రమాదకరమైన మైలమన్ రసాయన పొడిని కలుపుతున్నారు. 2008లో చైనాలో ఈ రసాయనిక పొడులు కలిపిన పాలుతాగి మూడులక్షల మందికిపైగా పిల్లలు అస్వస్థలకు గురయ్యారు. అందులో కొందరు చిన్నారులు మృత్యువాతపడ్డారు. అది ప్రపంచ వ్యాప్తంగా కలకలంరేపింది.ఆ దేశపు ప్రభుత్వం పటిష్టమైన, కఠిన చర్యలకు శ్రీకారం చుట్టింది. మనదేశంలో మహారాష్ట్రలో 2019లో పాలల్లో మైలమన్ పొడిని కలిపినట్లు పరీక్షల్లో బయటపడింది. ఇక క్రిమిసంహారక మందులు పిచికారి చేసిన మేతను పశువులకు వేయడంతో దుష్ప్రభావాలకు కారణాలవుతున్నాయి. మరికొన్ని సందర్భాల్లో పాడిపశువులకు గాలికుంటు లాంటి వ్యాధులు సోకినప్పుడు,అనారోగ్యానికి గురైన కొన్ని మందులు వాడినపుడు పాలు పితకకూడదు. కానీ అవేమీ పాటించడం లేదు. ఇలాంటి ఎన్నో కారణాలతో పాలు కల్తీ అయిపోతున్నాయి. భారతదేశానికి సంబంధించి ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకోవాల్సిన పరిస్థితులు కూడా ఏర్పడ్డాయి. దేశ ప్రజలకు విక్రయించే పాలల్లో అరవైశాతంపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహార భద్రతా ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడించింది.యేడాది యేడాదికి పాల వినియోగం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆస్థాయిలో జరగడం లేదు. ప్రస్తుత లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా ముప్పైశాతం లోటు కన్పిస్తున్నట్లు అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. వేసవి కాలంలో ఇది మరింత పెరుగుతుంది. హోటళ్లల్లో విక్రయించే పన్నీర్‌బటర్ మసాల కూరల్లో సింథటిక్ పాలను అధికంగా వాడుతున్నట్లు బయటపడింది. బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్ జార్ఖండ్ లాంటి రాష్ట్రాల్లో తనిఖీ చేస్తే భారీఎత్తున కల్తీ జరిగినట్లు ఎఫ్‌ఎఫ్ఎస్ఐ వెల్లడించింది. తెలుగు రాష్ట్రాల్లో కల్తీ చేస్తున్న వ్యాపారులు ఎన్నోసార్లు పట్టుబడ్డారు. ఒక పాలవ్యాపారి ఇంటిపై దాడి చేసి యూరియా, డిటర్జెంట్ వంటి రసాయనికాలతో తయారు చేసిన కృత్రిమ పాలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామాల నుంచి వచ్చే పాల అమ్మకందార్లు ఏనీళ్లను అంటే ఆ నీళ్లను పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్, తదితర రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై ఎంత

## ఒక్క మాట

ప్రభావం పడుతుందో గుర్తించడం లేదు. పాల ఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. భారీఎత్తున చిన్న,సన్నకారు రైతులకు సమృద్ధిగా పాలుఇచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను సరఫరా చేశారు.అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో ఎనభైశాతంమంది రైతులు పాడిపశువులను అమ్ముకున్నారు.పాలరైతులకు ఇచ్చే ప్రోత్సాహకాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. గ్రామాల నుంచి కాకుండా పట్టణాలు, నగరాల నుంచి గ్రామాలకు ప్యాకెట్ పాలు సరఫరా అయ్యే దురదృష్టపు రోజులు దాపురించాయి. ప్రభుత్వ ఆధీనంలో నడుపుతున్న డయిరీలు నష్టాల ఊబిలో దిగబడిపోతున్నాయి. ప్రభుత్వం వద్ద ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకపోవడం, పాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురించాయి. మహాత్ముడు కూడా వ్యవసాయ అనుబంధ రాబడి పెంచితే తప్ప కోట్లాది గ్రామీణ పేదలపరిస్థితి మెరుగుపడదని ఎన్నోసార్లు వక్కాణించారు. పాల ఉత్పత్తికి అది ఒకమార్గం. కానీ స్వాతంత్య్రం వచ్చిన మొదట్లో దేశంలో ఆనాడు సదుపాయం లేకపోవడంతో పాలపొడిని తయారుచేస్తేనే వర్షాకాలంలో మిగులు, ఎండాకాలంలో కొరతను అధిగమించి రైతులకు గిట్టుబాటు ధరను కల్పించవచ్చుననే అభిప్రాయాలు వెల్లడయ్యాయి. నెదర్లాండ్ నుంచి కంపెనీ ప్రతినిధులు మనదేశానికి వచ్చి అప్పటి దేశ పరిస్థితులు పరిశీలించి బహిరంగ మరుగుదొడ్ల వల్ల వాతావరణం అంతా బ్యాక్టీరియాతో కలుషితమైందని ఆవు పాలు తప్ప గేదెపాలతో కండెన్సీ పాలను తయారు చేయలేమని నిస్సహాయత వ్యక్తం చేశారు. ఆనాడు సర్దార్‌వల్లభాయ్ పటేల్ ప్రోత్సాహంతో కురియన్ రంగప్రవేశం చేసి గేదెపాలతో పాశ్చాత్య దేశాలకు దీటుగా కండెన్సీపాలను తయారు చేశారు.నిజం చెప్పాలంటే భారతదేశంలో క్షీరవిప్లవానికి నాందిపలికిన వ్యక్తి కురియన్. ఇక్కడ కురియన్ గురించి కొంత ప్రస్తావించాల్సిన అవసరం ఉంది. కేరళ రాష్ట్రానికి చెందిన కురియన్ అమెరికాలో చదువు పూర్తి చేసుకొని గుజరాత్‌లో ఆనంద్ అనే గ్రామానికి ఒక చిన్న పరిశ్రమలో ఉద్యోగిగా చేరాడు. సర్దార్‌వల్లభాయ్ పటేల్ సహచరుడు కేశవ్‌భాయ్ పటేల్ కురియన్‌లో దాగివున్న అసాధారణ ప్రతిభను గుర్తించి అప్పటికే గ్రామాల్లో నష్టాల ఊబిలో నడుస్తున్న పాల ఉత్పత్తిదారుల సంఘం నిర్వహణకు సహకరించమని అభ్యర్థించారు. ఆయన అందుకు ముందుగా నిరాకరించినా ఆ తర్వాత అంగీకరించి భాగస్వామ్యం కావడంతో ఆ పాలసంఘాల ఆర్థిక పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది.దశలవారీగా పాల ఉత్పత్తి ఉద్యమం గుజరాత్ రాష్ట్రమంతా విస్తరించి ఢిల్లీకి చేరింది. ఆనాటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ కూడా కొంతవరకు ప్రోత్సహించారు.ఆ తర్వాత ప్రధానిగా వచ్చిన లాల్‌బహదూర్ శాస్త్రి ఈ విషయం తెలుసుకొని అందులో నిజానిజాలను క్షేత్రస్థాయికి వెళ్లి చూడాలని ఆ గ్రామంలోని ఒక రైతు ఇంటికి వెళ్లాడు. కానీ ఆ రైతుకు తన ఇంటికి వచ్చింది ఎవరో తెలియదు. ఆ రాత్రి శాస్త్రి రైతు ఇంట్లోనే ఉండి ఆ కుటుంబం మొత్తానికి కావలసిన రొట్టెలు తానే స్వయంగా చేసి ఇచ్చారు. అలా వారిని మాటల్లోకి దింపి పాలఉత్పత్తిలోని సాధక బాధకాలను,ఎలా వారు విజయపథంలో నడిచింది తెలుసుకున్నారు.మరుసటి రోజు ఉదయం అధికారులు వచ్చిశాస్త్రిని కలిసేవరకు తమ ఇంటికి వచ్చింది, తమతో గడిపింది దేశ ప్రధాని అనే విషయం ఆ రైతుకు కానీ, గ్రామ ప్రజలకు తెలియదు. అక్కడ పరిస్థితులు గమనించిన శాస్త్రి నేషనల్ డయిరీ డెవలప్‌మెంట్ బోర్డును స్థాపిస్తానని, దానికి నేతృత్వం వహించేందుకు ఢిల్లీకి రమ్మని ఎంత నచ్చచెప్పే ప్రయత్నం చేసినా కురియన్ మర్యాదపూర్వకంగా తిరస్కరించారు. తాను ఢిల్లీ రాలేనని, వచ్చినా ఉపయోగం ఉండదని అక్కడ అధికారులు తప్ప పాల రైతులు ఉండరని కురియన్ శాస్త్రికి సూటిగా చెప్పాడు.అందులోని వాస్తవాన్ని గ్రహించిన లాల్‌బహదూర్ శాస్త్రి నేషనల్ డయిరీ డెవలప్‌మెంట్ బోర్డు కేంద్ర కార్యాలయాన్ని ఢిల్లీలో కాకుండా కురియన్ ఉంటున్న ఆ గ్రామంలోనే నెలకొల్పి సారథ్యం,బాధ్యత ఆయనకి అప్పగించారు. ఒక వ్యక్తి త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేస్తే ఎంత మేలు చేయవచ్చో కురియన్ చేతల్లో చేసిచూపించారు. గుజరాత్ పాలసహకార సంఘాలఉత్పత్తి ఆనాడు కేవలం రెండు వందల నలభైఏడు లీటర్లు మాత్రమే. ఇప్పుడది ఆరేడు వందల కోట్ల లీటర్లకు చేరుకుంది. ప్రపంచంలో భారీగానే పాలఉత్పత్తిని చేసి భారతదేశానికి ఖ్యాతిగడించింది.అమూల్ బ్రాండ్‌కు విశ్వవ్యాప్తంగా గుర్తింపు లభించింది. కురియన్ సాధించిన క్షీర విప్లవంవల్ల దేశంలో కోట్లాది రైతు కుటుంబాలు ఆర్థికంగా స్థిరపడ్డాయి. ఒకనాడు ఉండటానికి చిన్న ఇల్లు ఇవ్వడానికి ఇష్టపడని ఆ గ్రామప్రజలకు ఆ తరువాత ఆయన ఆరాధ్యదైవం అయ్యారు. కురియన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి. అంతటి అంకితభావంతో పనిచేయకపోతేపోయారు ఆ బాటలో పయనించే దిశగా పాలకులు అడుగులు వేస్తే పాల ఉత్పత్తి పెరిగి కల్తీ బెడద తగ్గిపోతుంది. ●

# కోర్టు తీర్పులతోనే భారత ప్రజాస్వామ్య నడక!

ఐ.ప్రసాదరావు

భారతదేశంలో అత్యున్నతంగా పారదర్శకంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో పరిపాలన అందరికీ అందించాలనే ఉద్దేశంతో స్వాతంత్య్ర సమర యోధులు, మన రాజ్యాంగ నిర్మాతలు ఆశించారు.దానికి అనుగుణంగా డాక్టర్ బి.ఆర్‌అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి మనకు అందించారు.కొన్ని దశాబ్దాల పాటు ముఖ్యంగా ప్రజాప్రతినిధులు సేవానిరతితో పనిచేశారు. నైతిక, ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, ఫెడరల్ ఆశయాలసాధనకై కృషి చేశారు.మంచి చట్టాలు చేశారు. ప్రజాస్వామ్య గౌరవాన్ని కాపాడారు. ఆత్మసాక్షిగా పనిచేశారు. అందుకే రైలు ప్రమాదంజరిగితే లాల్ బహదూర్‌శాస్త్రి నైతిక బాధ్యతవహిస్తూ రాజీనామా చేసి తనపై ఉన్న గౌరవాన్ని మరింత ఉన్నంతగా తీర్చిదిద్దుకున్నారు.మరి నేటి మన ప్రజాస్వామ్యదేశంలో ప్రజాప్రతినిధులుగా ఉన్నవారు ఏ ప్రజాస్వామ్య, నైతిక విలువలతో ప్రవర్తిస్తున్నారో అవలోకనం చేసుకోవాల్సిన అవశ్యకత ఉంది. ముఖ్యంగా 1958 నుంచే అధికార పార్టీలకు కార్పొరేట్ సంస్థలు, వ్యక్తులు భారీ స్థాయిలో విరాళాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న తరుణంలోనే జస్టిస్ చాగ్లా తన తీర్పుతో ముకుతాడు వేయడం జరిగింది. కారణం కార్పొరేట్ వ్యక్తులకు ప్రభుత్వం లొంగి,వారికి అనుకూలమైన విధానాలు,చట్టాలుచేసి,సామాన్య ప్రజలను గాలికి వదిలేస్తుందని, ప్రజాస్వామ్యాన్ని పక్కదోవ పట్టిస్తుందని భావించారు. అయితే 1968 నుంచి భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో అనేక వక్రమార్గాలు వేళ్లనుకూంటూ నేడు బడా పారిశ్రామికవేత్తలకు, సంస్థలకు అనుకూలంగా పనిచేసే ప్రభుత్వాలు అటుకేంద్రంలోనూ, ఇటు రాష్ట్రాలలోనూ కొలువు తీరుతున్నాయి. 1990-91 నుంచి దేశంలో ఆచరణలోకి వచ్చిన సరళీకృత ఆర్థిక విధానాలు మరింత వేగంగా అన్నిరంగాల్లో అమలు చేయడంతో మొత్తం రాజకీయ పార్టీలు, నాయకులు పెద్దఎత్తున కార్పొరేట్ చేతుల్లోకి వెళ్లిపోయింది. వాస్తవానికి నేడు మనదేశంలో శాసనసభల్లో, పార్లమెంటు సభ్యుల్లో ఎక్కువ మంది వ్యాపారవేత్తలు, కార్పొరేట్ వ్యక్తులు, ధనికులున్నారు అంటే అతిశయోక్తి కాదు. అందుచేతనే భవిష్యత్తులో తమ అడుగుజాడల్లో నడిచే ప్రభుత్వాలే కేంద్రంలో, రాష్ట్రాల్లో ఉండాలనే ఉద్దేశ్యంతోనే వారికి అనుకూలమైన చట్టాలు తయారు చేయించుకుంటున్నారు. వీరికి ఉపయోగపడే రాజకీయ పార్టీలకు వివిధ రూపాల్లో ఎన్నికలవేళ భారీ విరాళాలు వివిధరూపాల్లో అందిస్తున్నారు.దీనిలో భాగంగా గతంలో కేంద్రప్రభుత్వం చేసిన వ్యవసాయ చట్టాలు, ఎన్నికల బాండ్లు, నూతన పెన్షన్ స్కీమ్, లేబర్ కోడ్ సవరణ చట్టాలు తదితరమైనవి. అందుచేతనే ప్రజలకు, ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికులకు, రైతులకు వివిధ వర్గాల వారికి నష్టం వాటిల్లే చట్టాలపై తరచూ ఆయా ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ప్రస్తుతం దేశరాజధాని న్యూఢిల్లీలో జరుగుతున్న రైతులు నిరసనలు, దేశవ్యాప్తంగా బంద్‌లు, 'హిట్ అండ్ రన్' చట్టానికి వ్యతిరేకంగా లారీ, ట్రక్కుల వారి ఆందోళన, సి.పి.యస్ రద్దు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికవర్గం ఆందోళనలు, నూతన లేబర్ కోడ్ వ్యతిరేకంగా శ్రామికులు ధర్నాలు, కొన్ని వర్గాల వారిని అణచివేసే ధోరణులకు వ్యతిరేకంగా మణిపూర్‌లో ఆందోళనలు, ఇంకా నిరుద్యోగం, అధిక ధరలు వంటి వాటిపై అనేక పోరాటాలు రోజురోజుకు ఉధృతం అవుతూ, దేశం అంతా అలజడులతో నిండిపోతుంది. కానీ మనదేశం అభివృద్ధి చెందుతున్నది అని నేటిపాలకులు ఊదరగొడుతూ ఉపన్యాసాలుఇస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ 'న్యాయస్థానాలే' కీలకపాత్రపోషిస్తూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలను తమ తీర్పులతో నియంత్రణ చేస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో ఇటీవల కాలంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న చట్టాలను రద్దు చేస్తూ సంచలన తీర్పు ఇస్తున్నారు. తాజాగా 'ఎలక్ట్రల్ బాండ్ల రద్దు తీర్పుప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంటు, శాసనసభ్యులు, శాసనమండలి సామాన్య ప్రజలకు అవసరమైన చట్టాలు చేయాలి. ప్రజల సామాజిక ఆర్థిక స్థాయినిపెంచి, అందరూ సమాన అభివృద్ధి, ఐక్యరాజ్యసమితి కోరుకుంటున్నట్లు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు చేరే విధంగా ప్రజాస్వామ్య వ్యవస్థలు పనిచేయాలి.కానీ నేడు ప్రజాస్వామ్య వ్యవస్థలు కార్పొరేట్ సంస్థలకు, వ్యక్తులకు లాభాలు చేకూర్చే విధానాలు అమలు చేస్తూ, సామాన్య ప్రజలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారు.అందుచేతనే వివిధ ఆందోళనల ద్వారా ప్రజలు, స్వచ్ఛంధ సంస్థలు తమ బాధలు, ఇబ్బందులు 'పిల్' వివిధ న్యాయ పద్ధతుల ద్వారా న్యాయస్థానాలను ఆశ్రయించి ఏకపక్షంగా చేస్తున్న చట్టాలను రద్దుచేయించుకోవడం సర్వసాధారణం అయిపోతున్నది. కొన్ని సందర్భాల్లో సుమోటోగా కొన్ని కేసులు నమోదుచేసి విచారణ జరుపుతున్నారు.ప్రజాప్రతినిధులు తమకు సహకరించే కార్పొరేట్ వ్యక్తులకు, కొన్ని ఇతరసంస్థలకు అనుకూలంగా పనిచేయడానికి సిద్ధపడుతున్నారు. అందుచేతనే భారత రాజ్యాంగ నియమాలు, ఆశయాలు, ప్రజాస్వామ్య లౌకికసామ్యవాద ఫెడరల్ విధానాలు సక్రమంగా అమలు చేయడానికి సాక్షాత్తు న్యాయవ్యవస్థలే నేడు మన ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్నాయంటే అతిశయోక్తికాదు. ●

# ఢిల్లీ సరిహద్దులో అన్నదాతల ఆందోళన

జాజుల దినేష్

రెండువేల ఇరవైలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏడాదిపాటూ రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళనలు చేశారు. అప్పట్లో మూడు కీలక వ్యవసాయ బిల్లుల సవరణను కేంద్రం వెనక్కి తీసుకుంది. ఇప్పుడు మళ్లీ ఆందోళనకు రైతులు సిద్ధమయ్యారు. ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్ రాష్ట్ర రైతు సంఘాలు 'మెగా మార్చ్' నిర్వహించనున్నారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతో పాటు తమ ఇతర డిమాండ్లు పరిష్కరించేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు యునైటెడ్ కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చాతోపాటు మరికొన్ని రైతు సంఘాలు దాదాపు 200కుపైగా రైతుసంఘాలు 'చలో ఢిల్లీకి' మార్చ్ నిర్వహించ తలపెట్టాయి.2021లో రైతులు తమ ఆందోళనను విరమించుకున్నప్పుడు పెట్టిన షరతుల్లో తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ పార్లమెంటు ఎదుట నిరసనకు సిద్ధమయ్యాయి. ఇప్పుడు తమ డిమాండ్ల సాధనకు మరోసారి హస్తినబాట పట్టేందుకుసిద్ధమయ్యారు.ఈ క్రమంలోనే వివిధరాష్ట్రాల నుంచి ఢిల్లీకి మెగామార్చ్ నిర్వహించాలని నిర్ణయించారు.ఈక్రమంలోనే రైతుల ఉద్యమాన్ని అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం అన్నిరకాల ముందస్తు చర్యలతో సిద్ధం అయింది. ఇందులో భాగంగానే మార్చి 12వ తేదీవరకు నెల రోజుల పాటు ఢిల్లీలో 144 సెక్షన్ విధిస్తూ పోలీసులు ఆదేశాలు జారీచేశారు. ఢిల్లీలోకి రైతులు ప్రవేశించకుండా కొన్ని ప్రాంతాల్లో సరిహద్దులను మూసివేసింది. ఇక మరికొన్ని సరిహద్దుల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి భారీ భద్రతా బలగాలను రంగంలోకి దింపింది. శాంతి, భద్రతల సమస్య తలెత్తవచ్చున్న ఆందోళనల నేపథ్యంలో నిర్ణయం తీసుకున్నామని ఢిల్లీ పోలీసులు తెలిపారు. రైతుల నిరసనల కారణంగా ఉద్రిక్త పరిస్థితులు తలెత్తే అవకాశంతో పాటు హింస చెలరేగే అవకాశం ఉందన్న ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఢిల్లీ పోలీసులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. డిమాండ్ల



సాధన కోసం దేశవ్యాప్తంగా రైతులు మరోసారి కదం తొక్కేందుకు సిద్ధం అయ్యారు. ఈ క్రమంలోనే దేశ రాజధాని చలో ఢిల్లీకి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే అసలు రైతులు ఎందుకు ఆందోళన చేస్తున్నారు. రైతుల డిమాండ్లలో మరికొన్ని ఉన్నాయి. 2020-21లో తమపై పెట్టిన కేసుల్ని తొలగించాలనీ, లిఖింపూర్ ఖేరీ ఘటనలో బాధితులకు న్యాయం చేయాలని, 2023ఎలక్ట్రిసిటీ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని, ఎమ్ఎస్‌పిపై స్వామినాథన్ కమిషన్ రిపోర్టును అమలు చేయాలని, దేశవ్యాప్తంగా రైతులు, రైతుకూలీల రుణాలను మాఫీ చేయాలని, ప్రపంచ వాణిజ్య సంస్థ నుంచి భారత్ తొలగాలనీ,వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులపై ఇంపోర్ట్ డ్యూటీ తగ్గించడం మానుకోవాలనీ, ఇంపోర్ట్ డ్యూటీ పెంచి దేశీయ రైతులను కాపాడాలనీ ఇలా చాలా డిమాండ్లను రైతులు వినిపిస్తున్నారు. అన్నదాతలు ట్రాక్టర్ ర్యాలీని 13న ఉదయం ప్రారంభించారు.పంజాబ్ ఫతేగడ్ సాహిబ్ నుంచి వేలాదిమంది రైతులు ట్రాక్టర్లతో ఢిల్లీ బయలుదేరారు. కొన్ని బృందాలుగా ఇంద్రప్రస్థ దిశగా కదిలింది. దీంతో దేశ రాజధాని సరిహద్దుల్లో పరిస్థితి ఉద్రిక్తంగా మారిపోయింది.వాహనాల రాకపోకలకు అంతరాయం కూడా ఏర్పడింది. సుదీర్ఘ ఆందోళనకు సిద్ధపడి అందుకు తగిన ఏర్పాట్లను చేసుకుని వచ్చినట్లు రైతులు వెల్లడించారు. ఆరు నెలలకు సరిపడే సామాగ్రి, వాహనాలకు డీజిల్‌ను తమవెంట తెచ్చుకున్నామని పంజాబ్‌కు చెందిన రైతులు తెలిపారు. సాగు చట్టాలకు వ్యతిరేకంగా 13 నెలల పాటు ఆందోళన నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. తమ సహనానికి పరీక్ష పెట్టినా డిమాండ్లు నెరవేరే వరకు నిరసనను కొనసాగిస్తామని తెలియ చేస్తున్నారు. రైతులను అరెస్టు రూపంలో అరికట్టడం సాధ్యపడదు అని చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్ ప్రయోగించారు. డ్రోన్ల సహాయంతో టియర్ గ్యాస్‌ను ప్రయోగించడంతో, ఆందోళనకారులు తలోదిక్కు పరుగులుతీశారు.అయినా వెనక్కి తగ్గని అన్నదాతలు గతంలో నిరసన తెలిపిన రైతులు ప్రభుత్వం ఇచ్చిన హామీలతో విరమించారు. అసలు ఆ హామీల అమలు ఎక్కడి వరకు వచ్చింది.మరి నేటి రైతుల ఆందోళనలపై ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుందో అని దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ●

# అసెంబ్లీలో కేజ్రీవాల్ విశ్వాస పరీక్ష తీర్మానం

## నేడు చర్చ.. ఓటింగ్

### ఇడి అరెస్టు వార్తల నేపథ్యంలో తాజా వ్యూహం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** మద్యం పాలసీ కుంభకోణంలో తన ప్రమేయం ఉందన్న ఆరోపణలపై ఈడీ అధికారులు పంపించిన ఆరు సమన్లను వ్యతిరేకించిన కేజ్రీవాల్‌ను ఏనిమిషంలో నయినా ఈడీ అధికారులు అరెస్టులు చేయవచ్చున్న ప్రచారం జోరందుకున్న నేపథ్యంలో కేజ్రీవాల్ ఢిల్లీ అసెంబ్లీలో హటాత్తుగా విశ్వాసపరీక్షకు తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానంపై శనివారం చర్చ జరగనున్నది. అసెంబ్లీ కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నారన్న నేపథ్యంలో ఏడుగురు బిజెపి ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ విధించిన తర్వాత కేజ్రీవాల్ ఆకస్మికంగా విశ్వాసపరీక్షకు ప్రాధాన్యతనిచ్చారు. మొత్తం 21 మంది ఎమ్మెల్యేలను బిజెపి కొనుగోలు చేస్తోందని, ఒక్కొక్కరికీ రూ.25కోట్ల చొప్పున ఇస్తోందని, త్వరలోనే మీ సీఎం కేజ్రీవాల్‌ను ఈడీ అదికారులు అరెస్టులు చేస్తారని ఇద్దరు బిజెపి నేతలు తమ ఎమ్మెల్యేలను సంప్రదించారని కేజ్రీవాల్ మీడియాకు తెలిపారు. ఇద్దరు ఎమ్మెల్యేలను సంప్రదించిన బిజెపి నేతలు వారికి భారీ ఆఫర్లు ఇచ్చినా వారంతా తిరస్కరించారని ముందు 21 మంది ఎమ్మెల్యేలు వస్తున్నారని చెప్పారని, ఆ తర్వాత ఏడుగురితో చర్చలు జరిపామని చెపుతున్నారని ఇదంతా బిజెపి మైండ్‌గేమ్ అని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో కేసులు నమోదు చేసినట్లుగానే ఢిల్లీలో కూడా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూలదోసేందుకు ఇలాంటి నీచమైన కొనుగోళ్ల ప్యాకేజిలను బిజెపి అమలుచేస్తోందని, ఒకసారి విఫలం అయిన బిజెపి మరోసారి ఆపరేషన్ లోటస్ చేపట్టిందని కేజ్రీవాల్ ఆరోపించారు. అందుకే తమ ఎమ్మెల్యేలంతా సంఘటితంగా ఆప్‌తోనే కొనసాగుతున్నారని ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకే తాము విశ్వాసపరీక్ష పెడుతున్నట్లుచెప్పారు. 70 మంది ఎమ్మెల్యేలున్న ఢిల్లీ అసెంబ్లీలో ఆమ్ ఆద్మీపార్టీకి 62 మంది ఎమ్మెల్యేలుంటే, బిజెపికి ఎనిమిది మంది ఎమ్మెల్యేలున్నారు. శనివారం చర్చల అనంతరం నిర్వహించే విశ్వాసపరీక్ష ఓటింగ్‌లో కేజ్రీవాల్ నిస్సందేహంగా నెగ్గుతారు. అయితే ఈడీ అధికారులు ఇప్పటికే మంత్రి అతిషి, కేజ్రీవాల్‌లకు నోటీసులు జారీచేసింది.

బిజెపి తమ ఎమ్మెల్యే లను కొనుగోలు చేసేందుకు కుట్రలు చేస్తోందని వీరు చేసిన ఆరోపణలపై ఢిల్లీ పోలీసులు నోటీ సులు జారీచేసారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేయడం బిజెపికి ఇది రెండోసారి అని వీరు ఆరోపించిన సంగతి తెలిసిందే. 2022లో కూడా ఆప్‌ప్రభుత్వం ఇదే విధంగా విశ్వాసపరీక్షను ప్రవేశపెట్టి ఓటింగ్‌లో విజయం సాధించిందని అన్నారు.

## గుజరాత్ హైకోర్టులో కేజ్రీవాల్‌కు చుక్కెదురు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** ఆప్ నేతలకు గుజరాత్ హైకోర్టులో చుక్కెదురైంది. ప్రధాని నరేంద్ర మోడీ విద్యా ర్హతపై చేసిన వ్యాఖ్యలపై ఓ విశ్వవిద్యాలయం దాఖలు చేసిన పరువు నష్టం కేసులో ఆ పార్టీ నేతలు అరవింద్ కేజ్రీవాల్, సంజయ్ సింగ్‌లకు ఊరట లభించలేదు. ఈ కేసుకు సంబంధించి ట్రయల్ కోర్టు జారీ చేసిన సమన్లను రద్దు చేయాలంటూ వారు హైకోర్టును ఆశ్రయించిన విషయం విదితమే. ఈ అభ్యర్థనలపై జస్టిస్ హస్ముఖ్ సుతార్ స్పందిస్తూ, ట్రయల్ కోర్టులోనే వారి వాదనలు వినిపించాలని సూచిస్తూ పిటిషన్లు కొట్టేశారు. తమ వ్యాఖ్యలపై గుజరాత్ యూనివర్శిటీ సెషన్స్ కోర్టును ఆశ్రయించకుండా, మేజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయలేరని ఆప్ నేతలు వాదించారు. పిఎం మోడీ డిగ్రీ విషయంలో ఆప్ నేతల వ్యా ఖ్యలు వెకిలిగా, అవమానకరంగా ఉన్నాయంటూ గుజరాత్ యూనివర్శిటీ గతేడాది ఏప్రిల్‌లో మెట్రో పాలిటిన్ కోర్టును ఆశ్రయించింది. అదే నెలలో 15వ తేదీన న్యాయస్థానం ఇద్దరు నేతలకూ సమన్లు జారీచేసింది. దీంతో కేజ్రీవాల్, సంజయ్‌సింగ్‌పై కోర్టులో ఈ సమన్లను సమీక్షించాలని కోరారు. అక్కడ దిగువ న్యాయ స్థానం చర్యలను సెషన్స్ కోర్టు సమర్థించింది. దీంతో ఇద్దరు నేతలు తాత్కాలిక స్టే కోసం హైకోర్టును ఆశ్రయించగా అక్కడ ఊరటలభించలేదు. దీంతో సుప్రీంకోర్టుకువెళ్లగా విచారణకు నిరాకరించారు. ఆతర్వాత సెషన్స్‌కోర్టు కొత్తబెంచ్‌కు ఈ విషయాన్ని అప్పజెప్పిన తర్వాత 10రోజుల్లో విచారణ పూర్తి చేయాలని హైకోర్టు సూచించింది.

# రష్యా ప్రతిపక్షనేత అలెక్సీ నవాల్నీ జైలులో మృతి



**మాస్కో, ఫిబ్రవరి 16:** రష్యా ప్రతిపక్ష నాయకుడు అలెక్సీ నవాల్నీ ఆర్కిటిక్ జైలు కాలనీలో మృతి చెందినట్లు అధికారులు ప్రకటించారు. రష్యా ఫెడరల్ విచారణాధికారుల కేసుల్లోనే నవాల్నికి 19 ఏళ్ల జైలుశిక్షను విధించారు. జైలులో ఉదయం లేచిన తర్వాత కొంతదూరం నడిచేందుకు వెళ్లిన నవాల్నీ స్పృహ కోల్పోయారని జైలులోని వైద్యులు ఆయనకు సపర్యలుచేసినా ఫలితం కనిపించలేదని మరణించినట్లు ధృవీకరించారని జైలు అధికారులు తెలిపారు. తిరిగి స్పృహలోకి వచ్చేవిధంగా అన్ని చర్యలు చేపట్టారని, అయితే సానుకూల ఫలితాలు రాలేదని, పారామెడికల్‌సిబ్బంది ఈ ఖైదీ చనిపోయినట్లు ధృవీకరించారన్నారు. మరణానికి గల కారణాలను గుర్తించాల్సి ఉందని రష్యా అధికారులు చెప్పారు. రష్యా విచారణకమిటీ మాట్లాడుతూ ఇందుకు సంబంధించి దర్యాప్తునకు ఆదేశించామన్నారు. నవాల్నీ ప్రెస్ కార్యదర్శి కీరా యార్మిస్ మాట్లాడుతూ నవాల్నీ మరణం సమాచారాన్ని తమకు ఇప్పటివరకూ అందించలేదని ఆరోపించారు. అలెక్నీ న్యాయవాది ఇపుడు ఖార్ప్ ప్రాంతానికి వెళుతున్నారని, జైలు అధికారులను కలిసి మొత్తం వివరాలు రాబడతారని చెప్పారు. నవాల్నీ మృతి సమాచారాన్ని రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు కూడా చేరవేసారు. 47ఏళ్ల నవాల్నీ రష్యాలో పేరుపొందిన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు. వ్లాదిమిర్‌పుతిన్ అవినీతి పాలనపై ఆయన గళమెత్తారు. ఆయనకున్న యూట్యూబ్ ఛానల్‌లో పుతిన్ అవినీతిని ఎండగట్టారు. వేలాదిగా రష్యన్లు ఆయన విడియోలుచూసి వీధుల్లోకి వచ్చి నిరసనప్రదర్శనలు చేసారు. రష్యాలో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలపై కఠిన చట్టాలున్నప్పటికీ ప్రజలు వీధుల్లోకి వచ్చారు. జర్మనీనుంచి రష్యాకు వచ్చిన వెంటనే రష్యా దర్యాప్తు అధికారులు 2021 తొలినాళ్లలోనే అరెస్టుచేసారు. జర్మనీలోనే నవాల్నిపై నోవిచోక్ అనే ప్రమాదకర రసాయనంతో ఆయనపై దాడిచేసారు. ఆయనపై నమోదయిన కేసులను విచారించిన రష్యా కోర్టులు ఆయనకు 19 ఏళ్ల జైలుశిక్షణు వేసాయి. గత ఏడాది చివరిలోనే నవాల్నిని రష్యాకు ఉత్తర ప్రాంత సైబీరియాలోని ఆర్కిటిక్‌ప్రిజన్‌కాలనీకి అంటే కఠినమైన జైలుకు తరలించారు. నవాల్నీ టెలిగ్రామ్ ఛానల్‌లో నవాల్నీ మృతికి ఘననివాళులు అర్పించారు. ప్రేమికులరోజునే నవాల్నీ తన భార్యకు నివాళులర్పిస్తూ పోస్టుచేసినట్లు ఆయన బృందం వెల్లడించింది. ప్రతిపక్షనేతగా బ్రల్లో విస్తృత ప్రాచుర్యం పొందిన నవాల్నిని 74వ ఏటవరకూ జైలులోనే ఉంచేవిధంగా పుతిన్ ప్రభుత్వం కేసులునమోదుచేసి ఆయన్ను జైలుకు పంపించింది. 19 ఏళ్ల జైలుశిక్షకు అదనంగా మరో ఐదు తీర్పులతో మొత్తం 12 ఏళ్ల జైలు శిక్షను జోడించారు. నవాల్నిపై పుతిన్ ప్రభుత్వం అనుసరిస్తున్న దమననీతిపై పాశ్చాత్యదేశాలు ఇప్పటికీ విమర్శిస్తూనే ఉన్నాయి. 2021నుంచి నవాల్నీ జైలులోనే ఉన్నారు. అంతకుముందు ఆయనకు జర్మనీనుంచి మాస్కోకు వస్తుండగా విమానంలోనే విషప్రయోగం జరిగిందన్న ఆరోపణలున్నాయి. రష్యా ఆసుపత్రినుంచి బెర్లిన్‌కు చికిత్సకోసం ఆయన్ను తరలించారు. ఐదునెలల తర్వాత రష్యాకువచ్చిన వెంటనే నవాల్నిని మళ్లీ అరెస్టుచేసారు. రెండున్నరేళ్లపాటు జైలులో ఉంచారు. ఇలా జైలుశిక్షను పొడిగిస్తూనే ఉన్న తరుణంలో గత ఏడాది డిసెంబరునుంచి ఆయన జైలులో కనిపించడంలేదన్న వార్తలు కూడా భగ్గుమన్నాయి. ఆ తర్వాత కొన్నిరోజులకు పోలార్ తోడేలు అన్న పేరున్న ఆర్కిటిక్ జైలుకు నవాల్నిని తరలించారు. జైలులో ఉండగానే నవాల్నీ కన్నుమూసారు.



## నేవీ నిఘా విమానాల కొనుగోలు!

### రూ.29 వేల కోట్ల డీల్‌కు రక్షణ మంత్రిత్వ శాఖ ఆమోదం!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** భారత నావికా దళానికి తొమ్మిది సముద్ర నిఘా విమానాలు, కోస్ట్‌గార్డ్‌కు ఆరు గస్తీ విమానాలను కొనుగోలు చేసేందుకు రక్షణ మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపింది. మేడ్ ఇన్ ఇండియా ప్రాజెక్టు కింద దేశంలో 15 మారిటైమ్ పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను తయారు చేయనున్నారు. వీటితో పాటు సి295 రవాణా విమానాలను సైతం తయారు చేయనున్నారు. ఈ డీల్ విలువ మొత్తం రూ.29 వేల కోట్లు. రక్షణ మంత్రిత్వ శాఖ కాన్పూర్‌కు చెందిన కంపెనీతో రూ.1752. 13 కోట్లతో ఒప్పందం చేసుకున్నది. ఈ డీల్ కింద 12.7 ఎంఎం రిమోట్ కంట్రోల్డ్ గన్స్ 463 కొనుగోలు చేయనున్నది. ఈ గన్స్‌ను నేవీతో పాటు కోస్ట్‌గార్డ్ సిబ్బందికి అందించనున్నారు. ఈ ఒప్పందాలు భారతదేశ సముద్రశక్తిని పెంచడంతో పాటు స్వావలంబన భారత్‌కు ప్రోత్సాహం అందిస్తాయని రక్షణశాఖ మంత్రిత్వ శాఖ వర్గాలు పేర్కొన్నాయి. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, ఎయిర్‌బస్ సంయుక్తంగా విమానాలను తయారు చేయనున్నారు. వీటిలో అత్యాధునిక రాడార్, సెన్సార్లు అమరుస్తారు. హిందు మహాసముద్రంలో పట్టు సాధించేందుకు చైనా ప్రయత్నిస్తున్నది. అదే సమయంలో అంతర్జాతీయ షిప్పింగ్ మార్గాలపై దాడులు పెరుగుతున్నాయి. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు భారత నావికాదళం సామర్థ్యం నిరంతరం పెంచుకుంటున్నది. భారత వైమానిక దళం ప్రకారం, 16 విమానాలను స్పెయిన్‌లో తయారు చేస్తారు. మిగతా 40విమానాలను గుజరాత్‌లోని వడోదరలో టాటా కంపెనీ తయారు చేయనున్నది.

# భారత్ సైన్యానికి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ

## చైనా దూకుడుకు చెక్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన సైన్యంలలో భారత్ సైన్యం కూడా ఒకటి. దేశాన్ని రక్షించడం కోసం ఎలాంటి సమయాల్లోనైనా ఎలాంటి యుద్ధానికైనా ముందుంటారు. ఇక సైన్యం అలా సిద్ధంగా ఉండటానికి వారికి కఠోర శిక్షణ ఇస్తారు. ఈ క్రమంలోనే 2020లో చైనాతో గల్వాన్ లోయ లో జరిగిన ఘర్షణ తర్వాత కేంద్ర ప్రభుత్వం.. భారత సైనికుల శిక్షణలో కీలక మార్పులు చేసింది. ఆ ఘటన తర్వాత సైన్యానికి మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ఇప్పించి.. వారిని రాటుదేలుస్తోంది. ఆయుధాలు వాడనిసమయంలో కూడా ప్రత్యర్థిని మట్టికరిపించి..దేశాన్ని రక్షించేందుకు సైన్యాన్ని తయారు చేస్తున్నారు. ఇండియన్ ఆర్మీలోని ఆయా రెజిమెంట్ల సైనికులకు రోజువారీ ఫిట్‌నెస్ శిక్షణతోపాటు.. వివిధ మార్షల్ ఆర్ట్స్‌ను కూడా నేర్పిస్తున్నట్లు సైనిక వర్గాలు చెప్పినట్లు నేషనల్ మీడియాలో ఒక కథనాన్ని ప్రచురించింది. పంజాబ్ రెజిమెంట్‌లోని సైనికులకు ఘాతక్.. గూర్ఖా రెజిమెంట్‌కు కుక్రీ డ్యాన్స్.. మద్రాస్ రెజిమెం ట్‌కు కలిరిపయట్టు వంటి మార్షల్ ఆర్ట్స్ నేర్పిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఇప్పటికే పంజాబ్ రెజిమెంట్ సైనికులను అరుణాచల్‌ప్రదేశ్‌లోని కిబితు ప్రాంతంలో ఉన్నతాధికారులు మోహరించారు. ఆ రెజిమెం ట్‌కు చెందిన సైనికులు ఇటీవలే జర్నలిస్టుల ముందు మార్షల్ ఆర్ట్స్‌ను ప్రదర్శించడంతో బయటపడింది. ఇక పంజాబ్ రెజిమెంట్ యూనిట్‌కు చెందిన మేజర్ కార్తికేయ జైస్వాల్ ఈ మార్షల్ ఆర్ట్స్ ట్రెనింగ్ గురించి మీడియాతో మాట్లాడారు. స్థానికంగా విధులు నిర్వర్తించే భూభాగం, ఆ ప్రాంతాలతోపాటు సైనికులు సరిహద్దుల్లో గస్తీ కాసే సమయంలో ఎదురయ్యే సవాళ్ల భిన్నంగా ఉంటాయని పేర్కొన్నారు. వేగంగా ప్రవహించే నదులు, ముళ్లు,వర్షాలు, ఎప్పటికప్పుడు త్వరంగా మారిపోయే వాతావరణం, ఎత్తయిన శిఖరాలు సరిహద్దుల్లో ఉంటాయని తెలిపారు. అందుకోసం సైనికులకు రోజువారీ శిక్షణ అవసరమని వెల్లడించారు. అందులో మార్షల్స్ ఆర్ట్స్ కూడా భాగమని వివరించారు. ఇక మేజర్ కార్తికేయ జైస్వాల్ చెప్పిన విషయాన్నే పంజాబ్ రెజిమెంట్ యూనిట్ కమాండింగ్ అధికారి కర్నల్ ప్రిన్స్ రోహిత్ కూడా వెల్లడించారు.

చైనా సైనికులతో భారత్ సైనికులు 2020జూన్‌లో గల్వాన్ లోయ ల్ ఘర్షణ పడిన తర్వాత ఇండియన్ ఆర్మీ ఈ మార్షల్‌ఆర్ట్స్‌ను మిలటరీ ట్రెనింగ్‌లో ప్రవేశపె ట్టింది. ఉధంపూర్‌లోని నార్తన్ కమాండ్.. ఇజ్రాయెల్‌కు చెందిన క్రావ్ మాగా అనే మార్షల్ ఆర్ట్స్‌ను ట్రెనింగ్‌లో భాంగం చేశారు. ఈ మేరకు ఆయా యూనిట్లకు నార్తర్న్ కమాండ్ లేఖలు రాసింది. ఈ నేపథ్యంలోనే ఆయా యూనిట్లు తమకు అవసరమైన మార్షల్ ఆర్ట్స్‌ను ఎంచుకు న్నాయని సైనిక అధికారి ఒకరు వెల్లడించారు. భారత సైనికులకు ప్రస్తుతం నేర్పించిన మార్షల్స్ ఆర్ట్స్‌కారణంగా ఇప్పుడు సరిహద్దుల వెంట ఘర్షణలు జరిగినా ఎం ఆందోళన చెందాల్సిన అవస రం లేదని పేర్కొన్నారు.

# ఏడుగురు కేంద్ర మంత్రుల్ని తిరిగి రాజ్యసభకు పంపని బిజెపి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** దేశంలోని 15 రాష్ట్రాల్లో ఉన్న 56 రాజ్యసభ స్థానాలకు ద్వైవార్షిక ఎన్నికలు ఈ నెలలో జరగనున్నాయి. ఈ నెల 27న జరిగే ఈ ఎన్నికల్లో అధికార, విపక్ష పార్టీలకు చెందిన పలువురు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాజ్యసభ ఎన్నికల విషయంలో తీసుకుంటున్న నిర్ణయాలు చర్చనీయాంశమవుతున్నాయి. ఇదే క్రమంలో ఇప్పటికే రాజ్యసభ సభ్యులుగా ఉన్న ఏడుగురు కేంద్రమంత్రుల్ని మరోసారి బిజెపి నామినేట్ చేయకపోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర ఆరోగ్య మంత్రి మన్సుఖ్ మాండవియా, విద్యామంత్రి ధర్మేంద్రప్రధాన్, జూనియర్ ఐటి మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, పర్యావరణ మంత్రి భూపేందర్ యాదవ్, మత్స్య మంత్రి పురుషోత్తమ్ రూపాల, మైక్రో, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రి నారాయణ్ రాణే, జూనియర్ విదేశాంగ మంత్రి వి.మురళీధరన్‌లకు ఈసారి బిజెపి రాజ్యసభ టికెట్లు నిరాకరించింది. అయితే మరికొన్ని రోజుల్లో లోక్‌సభ పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో కేంద్రమంత్రులుగా ఉన్న వీరిని కాదని ఇతరులను బిజెపి రాజ్యసభకు పంపుతోంది. అదే సమయంలో వీరిని లోక్‌సభ ఎన్నికల్లో బరిలోకి దింపబోతోంది. ఈసారి అయోధ్య రామమందిరం నిర్మాణం పూర్తికావడంతో దేశవ్యాప్తంగా బిజెపి గాలి బలంగా ఉంటుందన్న అంచనాలున్నాయి. ఈ నేపథ్యంలో వీరిని లోక్‌సభ ఎన్నికల్లో బరిలోకి దింపితే సునాయాసంగా గెలిచి వస్తారని బిజెపి లెక్కలేస్తోంది. దీంతో వీరికి బదులుగా ఇతరుల్ని రాజ్యసభకు పంపుతోంది.

# కార్టొశాట్-2 ఉపగ్రహం తీసి పంపించిన భూమి చిత్రాలు



కార్టొశాట్-2 తీసి పంపించిన భారత భూభాగం

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ గతంలో ప్రయోగించిన కార్టొశాట్-2 ఉపగ్రహం హై రిజల్యూషన్ ఇమేజింగ్‌తో భూమి చిత్రాలను తీసి శాస్త్రవేత్తలకు పంపించింది. అత్యంత శక్తివంతమైన ఈ రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహం ఈ నెల 14న ఇస్రో శాస్త్రవేత్తలకు విలువైన సమాచారం అందించినట్లు శుక్రవారం ప్రకటించారు. భూమికి 635 కిలోమీటర్లు-380 కిలోమీటర్ల మధ్య దూరంలో పరిభ్రమిస్తున్న కార్టొశాట్-2 ఉపగ్రహం అక్కడి నుంచే మన దేశంలోని భూభాగాన్ని నిశితంగా పరిశీలించి ఫొటోల ద్వారా సమాచారం అందించింది. ఈ ఫొటోలను ఇస్రో తన ఎక్స్ ఖాతాలో ప్రచురించింది.

# ఎయిర్‌పోర్టులో వీల్‌చైర్ లేక.. నడుచుకుంటూ వెళ్లి వృద్ధుడి మృతి

**ముంబై, ఫిబ్రవరి 16:** మహారాష్ట్రలోని ముంబై ఎయిర్‌పోర్టులో విషాదకర ఘటన చోటు చేసుకుంది. చక్రాల కుర్చీ అందుబాటులో లేకపోవడంతో 80యేళ్ల వృద్ధుడు ప్రాణాలు కోల్పోయారు. విమానం నుంచి ఇమ్మిగ్రేషన్ కౌంటర్ వద్దకు నడుచుకుంటూ వెళ్లి అక్కడే కుప్పకూలి చనిపోయాడు. ఫిబ్రవరి 12న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అమెరికాలోని భారత సంతతికి చెందిన వృద్ధుడు గత సోమవారం తన భార్యతో కలిసి ఎయిరిండియా విమానంలో న్యూయర్క్ నుంచి ముంబై చేరుకున్నారు. టిక్కెట్ కొనుగోలు సమయంలోనే వీరిద్దరూ వీల్‌చైర్ ప్రయాణికులుగా బుక్ చేసుకున్నారు. ఎయిర్‌పోర్టులో సరిపడా చక్రాల కుర్చీలు అందుబాటులో లేకపోవడంతో వీరికి ఒకటే ఇచ్చారు. అందులో తన భార్యను కూర్చోబెట్టిన అతడు, ఆమె వెంట నడుచుకుంటూ వెళ్లాడు. విమానం దిగిన ప్రాంతం నుంచి దాదాపు 1.5 కిలోమీటర్లు నడిచిన అతడు ఇమ్మిగ్రేషన్ కౌంటర్ వద్దకు రాగానే ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. ఎయిర్‌పోర్టు సిబ్బంది వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయినట్లు ధ్రువీకరించారు. ఘటనపై ఎయిరిండియా దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. 'ఇది దురదృష్టకర ఘటన. ఆ రోజు వీల్‌చైర్‌లకు డిమాండ్ ఎక్కువగా ఉంది. చక్రాల కుర్చీని ఏర్పాటు చేసే వరకు ఎదురుచూడాలని మేం ఆ ప్రయాణికుడికి చెప్పాం. కానీ ఆయన తన భార్య వెంటే నడుచుకుంటూ వెళ్తానని చెప్పారు. మృతుడి కుటుంబంతో మేం సంప్రదింపులు జరుపుతున్నాం. వారికి అవసరమైన సాయం అందిస్తాం' అని ఎయిరిండియా తన ప్రకటనలో వెల్లడించింది.

ఘటనపై ముంబై ఎయిర్‌పోర్టు ప్రతినిధులు స్పందించలేదు. న్యూయార్క్ నుంచి ముంబై చేరుకున్న ఆ విమానంలో 32 మంది వీల్‌చైర్ కోసం బుక్ చేసుకున్నట్లు ఎయిర్‌పోర్టు వర్గాలు వెల్లడించాయి. గ్రౌండ్ సిబ్బంది వద్ద కేవలం 15 మాత్రమే అందుబాటులో ఉన్నా యని పేర్కొన్నాయి.

## అయోధ్య రామాలయం ప్రతిరోజు గంటసేపు మూసివేత!



**అయోధ్య, ఫిబ్రవరి 16:** అయోధ్యలో రామాలయాన్ని ఈ శుక్రవారం నుంచి ప్రతిరోజు ఒక గంట సేపు మూసి ఉంచనున్నారు. మధ్యాహ్నం వేళ ఆలయాన్ని మూసివేయనున్నారు. ఆ ఆలయ ప్రధాన పూజారి ఈ విషయాన్ని తెలిపారు. జనవరి 22వ తేదీన ఆలయాన్ని ఓపెన్ చేసిన విషయం తెలిసిందే. అయితే భారీ సంఖ్యలో భక్తులు వస్తున్న నేపథ్యంలో ఇప్పటి వరకు ఆలయాన్ని మధ్యాహ్నం మూసివేయలేదు. ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు ఆలయాన్ని తెరిచి ఉంచుతారు. తెల్లవారుఝామున 4 గంటలకే బాలరాముడికి పూజలు చేస్తారు. కానీ రెండు గంటలు విరామం తీసుకుని ఆరు గంటల నుంచి దర్శనానికి అవకాశం కల్పిస్తారు. రామ్‌లల్లా అయిదేళ్ల బాలుడు అని అన్ని గంటలపాటు విశ్రాంతి తీసుకోకుండా ఆ చిన్నారి ఉండలేరని, రామ్‌లల్లాకు విశ్రాంతి అవసరమని, మధ్యాహ్నం 12.30 నిమిషాల నుంచి 1.30 వరకు ఆలయాన్ని మూసివేయాలని ట్రస్ట్ నిర్ణయించినట్లు ఆచార్య సత్యేంద్ర దాస్ తెలిపారు. రామాలయాన్ని తెరవడానికి ముందు టెంటులో ఉన్న సమయంలో ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు దర్శనం ఉండేది. దాంట్లో మధ్యాహ్నం 1.30 నుంచి 3.30 వరకు బ్రేక్ తీసుకునేవారు.

# ఆస్పత్రిలో చేరిన ప్రియాంకగాంధీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియాంక గాంధీవాద్రా ఆస్పత్రిలో చేరారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా వెల్లడించారు. అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చేరానని, అందువల్ల శుక్రవారం భారత్ జోడో న్యాయ్ యాత్రలో పాల్గొనలేనంటూ ట్వీట్ చేశారు. కాగా, ప్రియాంక గాంధీ సోదరుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్‌యాత్ర శుక్రవారం సాయంత్రం బీహార్ రాష్ట్రం నుంచి ఉత్తరప్రదేశ్‌లోకి ప్రవేశించనుంది. న్యాయ్ యాత్ర యుపిలోకి ప్రవేశించిన తర్వాత చందౌలీలో తన సోదరుడితో ప్రియాంకగాంధీ చేరాల్సి ఉంది. అయితే అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చేరడంవల్ల ఇవాళ యాత్రలో పాల్గొనలేనంటూ వెల్లడించారు. 'భారత్ జోడో న్యాయ్ యాత్ర ఉత్తరప్రదేశ్‌కు చేరుకోవడానికి నేను ఎంతో ఆసక్తిగా ఎదురు చూశాను. కానీ అనారోగ్యం కారణంగా ఈరోజే నేను ఆస్పత్రిలో చేరాల్సి వచ్చింది. ఆరోగ్యం కుదు టపడగానే యాత్రలో చేరతాను' అంటూ ట్వీట్ చేశారు. యాత్ర యుపిలో ప్రవేశిస్తున్న సందర్భంగా తన సోదరుడు రాహుల్‌గాంధీ, ఇతర కాంగ్రెస్ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల స్తంభన! ఐటి ట్రిబ్యునల్‌లో అప్పీలుతో మళ్లీ పునరుద్ధరణ

## ఇదంతా ఎన్డీయే కుటక్రోణమేనన్న కాంగ్రెస్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** దేశంలో సార్వత్రిక ఎన్నికల హడావుడి నడుస్తోన్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆరోపణలు చేసింది. తమ పార్టీ బ్యాంకు ఖాతాలు స్తంభించాయని శుక్రవారం ప్రకటించింది. వాటిలో యూత్ కాంగ్రెస్ ఖాతాలు కూడా ఉన్నాయని తెలిపింది. ఆదాయపు పన్నుశాఖ అధికారులు తమ ఖాతాలను స్తంభింపచేసారని ప్రకటించిన వెనువెంటనే కొద్దిసేపటికే మళ్లీ ఖాతాలను పునరుద్ధరించారు. 'ఇది ప్రజాస్వామ్య ప్రక్రియకు విఘాతం కలిగించే దెబ్బ' అని కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అజయ్ మాకెన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాతాలను ఆదాయపన్ను శాఖ స్తంభింపచేసిందని చెప్పారు. 'ఖాతాల స్తంభనపై ఆదాయపు పన్నుశాఖ ఢిల్లీ అప్పిలేట్ ట్రిబ్యునల్‌లో అప్పీలుచేయడంతో ఖాతాలపై స్తంభనను తొలగించారని డిపిసిసి అధ్యక్షుడు అజయ్‌మాకెన్ చెప్పారు. విద్యుత్ బిల్లులు, సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి ప్రస్తుతం మా చేతిలో ఒక్క రూపాయి కూడా లేదు. న్యాయ యాత్రతో పాటు పార్టీకి చెందిన రాజకీయ కార్యకలాపాలపై ఈ నిర్ణయం ప్రభావం చూపనుంది. మేం జారీచేసిన చెక్కులను బ్యాంకులు అంగీకరించడం లేదని మాకు సమాచారం అందించింది. కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్‌అయ్యాయి. క్రౌడ్ ఫండింగ్ ద్వారా వచ్చిన డబ్బు నిలిచిపోయింది' అని మాకెన్ తెలిపారు.



# ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం..11 మంది సజీవ దహనం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 16:** దేశ రాజధాని ప్రాంతంలో ఘోరం జరిగింది. అలీపూర్ పెయింట్ ఫ్యాక్టరీలో పేలుడు సంభవించిన మంటలు చెలరేగగా పదకొండు మంది మృతిచెందారు. మంటలు అదుపులోకి వచ్చినప్పటికీ మరికొందరి ఆచూకీ లేకపోవడంతో మృతులసంఖ్య ఇంకా పెరగవచ్చని భావిస్తున్నారు. అలీపూర్ దయాల్‌పూర్ మార్కెట్‌లో ఓపెయింట్ ఫ్యాక్టరీలో మంటలు చెలరేగగా అవి చుట్టుపక్కల ఇళ్లు, దుకాణాలకు సైతం వేగంగా వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక దళం అక్కడికి చేరుకని గాయపడినవారిని ఆస్పత్రికి తరలించారు. సమాచారం 5గం.లకు సమాచోరాం చేరగా అక్కడికి చేరుకుని 9గం.లలోపు మంటలు అదుపులోకి వచ్చాయి. 22 ఫైరింజన్లలో అతికష్టం మీదే అదుపులోకి వచ్చాయని గాయపడినవారిని ఆసుపత్రికి తరలించారన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు.

## మణిపూర్‌లో మళ్లీ హింస: ఇద్దరు మృతి

**ఇంఫాల్, ఫిబ్రవరి 16:** మణిపూర్‌లో మరోసారి హింసాత్మక పరిస్థితులు నెలకొన్నాయి. కుకీ, జో తెగలు అధికంగా ఉండే చురచంద్‌పూర్ జిల్లాలో గురువారం అర్ధరాత్రి వందలాది మంది పోలీస్ సూపరిండెంట్ కార్యాలయంపై దాడికి పాల్పడ్డారు. దీంతో ఇద్దరు మృతి చెందగా, 25 మందికిపైగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 14న చురచంద్‌పూర్ జిల్లాకు చెందిన పోలీస్ హెడ్ కానిస్టేబుల్ సియామ్‌లాల్‌పాల్ రాష్ట్రంలో అల్లర్లకు పాల్పడుతున్న సాయుధ వ్యక్తులతో సెల్ఫీ దిగిన విడియో సోషల్ మీడియాలో వైరలైంది. దీంతో జిల్లా ఎస్పీ శివానంద్ ఆయనను విధుల నుంచి సస్పెండ్ చేశారు. ఈ నేపథ్యంలో హెడ్ కానిస్టేబుల్‌ను అన్యాయంగా సస్పెండ్ చేశారని ఆరోపించారు. తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్‌తో సుమారు 400 మందితో కూడిన సాయుధ గుంపు ఎస్పీ కార్యాలయంపై దాడికి పాల్పడింది. ఆఫీస్‌లోకి చొరబడి ఆస్తులను ధ్వంసం చేశారు. అంతేకాకుండా రాళ్లతో విరుచుకుపడ్డారు. ఈ దాడికి ప్రతిస్పందనగా భద్రతా బలగాలు ఆందోళన కారులపైకి టియర్ గ్యాస్ షెల్స్‌ను ప్రయోగించారు. ఈ క్రమంలోనే ఇద్దరు మరణించగా, 25 మందికిపైగా గాయపడ్డట్టు పోలీసులు తెలిపారు. కాగా చురచంద్‌పూర్ కుకీ-జో తెగల ఆధిపత్యం ఉన్న జిల్లా. గతేడాది ప్రారంభమైన జాతి ఘర్షణల వల్ల ఎక్కువగా ప్రభావితమైన ప్రాంతం ఇదే కావడం విశేషం.

# రాజధాని ఫైల్స్ సినిమాను అడ్డుకోవడం జగన్ పిరికి పంద చర్య




**- పరదాల చాటున తిరిగే ముఖ్యమంత్రికి రైతు ఆవేదన కనిపించదు**
**- టిడిపి నేత గోరంట్ల**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** రాష్ట్ర రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులు పడుతున్న ఆవేదనను, ఇబ్బందులను సామాజిక బాధ్యతతో సినిమా తీస్తే ఆ సినిమాను చూసి జగన్ రెడ్డి వెన్నులో వణుకు పుట్టిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన ఘనత జగన్ రెడ్డిదేనని రాష్ట్ర రాజధాని కోసం 34వేల మంది రైతులు నిస్వార్ధంగా అన్ని వర్గాల వారు, కులాల వారు భూములు ఇచ్చారని నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజధాని ఏర్పాటును స్వాగతిస్తున్నామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే మూడు రాజధానుల పేరుతో డ్రామాలు ఆడాడని గోరంట్ల మండిపడ్డారు. రాష్ట్ర రాజధానిగా అమరావతి వస్తే అక్కడ ఉన్న పేదవారికి, పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్న నమ్మకంతోనే నాడు చంద్రబాబు నాయుడు అమరావతిని రాజధానిగా చేయాలని దానికి అక్కడున్న రైతులు సహకరించాలని ఆయన కోరడంతో 34వేల మంది స్వచ్ఛందంగా భూములు ఇచ్చారని నేడు వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక 276 మంది రైతులను పొట్టన పెట్టుకుని వేల మంది రైతు కుటుంబాలను రోడ్డున పడేసింది నిజం కాదా అని గోరంట్ల ప్రశ్నించారు. సామాజిక బాధ్యతతో వాస్తవాలను సినిమాగా తీస్తే తప్పెలా అవుతుంది అని మీరు చేసిందే కదా వాళ్లు చూపించింది . మరి ఉలుకెందుకు అని మొన్నటి వరకూ మూడు రాజధానులు అన్నారు. ఇప్పుడు ఉమ్మడి రాజధాని అంటున్నారు అని గోరంట్ల మండిపడ్డారు. జగన్ రెడ్డి గొప్ప నాయకుడని, గొప్ప మేధావని తనకి తాను డప్పు కొట్టుకుంటూ తీయించుకున్న చిత్రాలకు జనాలు రావడం లేదని చిత్రానికి ప్రేక్షకులను తీసుకొచ్చే బాధ్యతను వాలంటీర్లకు, ప్రభుత్వ ఉద్యోగులకు జగన్ బాధ్యత అప్పచెప్పారని వారి చిత్రాలకు రెవెన్యూ అధికారులు కలెక్టర్ల దగ్గర ఉండి కలెక్షన్స్ చూడాలని ఈ ముఖ్యమంత్రి చెప్పడం సిగ్గుచేటు అని గోరంట్ల అన్నారు. ఇక రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ హయాంలో కట్టిన టిడ్కో ఇళ్లను నాలుగు సంవత్సరాల పది మాసాలు ఇవ్వకుండా ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓట్ల కోసం ప్రజలను మోసగిస్తున్నారని, ఎందుకు పనికిరాని పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని, ఒక రాజమండ్రి అభివృద్ధి అంతా తానే చేశారని ఎంపీ చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, సుందరీకరణ పేరుతో కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని పాడు చేస్తున్నారని నగరంలో చాలా చోట్ల రోడ్లు, డ్రైనేజీలు బాలేదని అవి వారికి కనిపించడం లేదని గోరంట్ల అన్నారు. ఈ కార్యక్రమంలో నూర్ బాషా సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ షేక్ సుభాన్, పిన్నింటి ఏకబాబు, పిన్నింటి రవిశంకర్, షేక్ ఖాసీం, సయ్యద్ ఉమర్, అనసూరి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# అరసవిల్లి శ్రీసూర్యనారాయణస్వామి సన్నిధిలో రథసప్తమి

**- అర్ధరాత్రి క్షీరాభిషేకంతో ప్రత్యేకపూజలు**
**- ఇతర రాష్ట్రాల నుంచి తరలి వచ్చిన భక్తులు**



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ సూర్యనారాయణస్వామి వారి రథసప్తమి వేడుకలు అర్ధరాత్రి 12.30 గంటల నుంచి స్వామి వారికి అభిషేకాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వామివారి నిజరూప దర్శనానికి జిల్లా నలుమూలల నుండే కాక ఇతర రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలి వచ్చారు. ముందుగా విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి ప్రారంభించి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పాలకమండలి సభ్యుల పట్టువస్త్రాలు అర్పించారు. స్వామి వారి నిజరూప దర్శనాన్ని దర్శించుకున్న ప్రజాప్రతినిధులు, రాష్ట్ర రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, బెల్లాన చంద్రశేఖర్, శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, పాలవలస విక్రాంత్, శాసన సభ్యులు గొర్లె కిరణ్‌కుమార్, విశ్వాసరాయి కళావతి, కంబాల జోగులు, తెలంగాణ రాష్ట్రం ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా, జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక స్వామివారిని దర్శించుకున్నారు. రథసప్తమి ప్రత్యేక అధికారి విజయ్‌కుమార్ పట్టువస్త్రాలు సమర్పించారు. కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి కుటుంబ సభ్యులు, బాలల హక్కుల కమిషన్ మెంబర్ గొండు సీతారాం, ఆహార సలహా మండలి సభ్యులు కాంతారావు, చోడవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ స్వామిని దర్శించుకున్నారు.



# తిరుపతిలో అధికార పార్టీ నేతల భూకబ్జా, అక్రమ నిర్మాణాలు

**- పట్టించుకోని టిటిడి పాలకవర్గం**
**టిడిపి అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్**

**అమరావతి,ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జగన్ పాలనలోప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గొప్ప పుణ్యక్షేత్రం తిరుమలలో భూకబ్జాలు, ఆక్రమణలు పెచ్చుమీరాయని, వైకాపానేతలు తిరుమల తిరుపతిలో ఎక్కడా సెంటు భూమి వదలకుండా కబ్జా చేస్తున్నారని, అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నా టిటిడి ఈఓకు ఏమాత్రం పట్టటం లేదని టిడిపి అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఉదయం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. విశాఖ శారదపీటంకు ఇటీవల టిటిడి 5వేల చదరపు అడుగుల భూమిని వసతిగదుల నిర్మాణం నిమిత్తం కేటాయించారన్నారు. టిటిడి కేటాయించిన భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకముందే విశాఖ శారదాపీఠం ఎలాంటి అనుమతిలేకుండా 4,817 చదరపు అడుగుల భూమిని ఆక్రమించిందన్నారు.. ఇచ్చిన భూమిలో ఎలాంటి నిర్మాణం పనులు ప్రారంభించకుండా, మరలా భూమి ఎలా ఆక్రమిస్తారని ప్రశ్నించాల్సిన టిటిడి విభాగం, అక్రమించిన 4,817 చదరపుఅడుగులు భూమిని రెగ్యులరైజ్ చేసిందన్నారు.. ఇదేమీ విధానం అంటూ, ఇందుకు టిటిడి ఈవో, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, దేవాదాయ శాఖ విజిలెన్స్ అధికారులు ఏంచేస్తున్నారని ప్రశ్నించారు. శారదాపీఠం అక్రమించిన భూమిని ప్రత్యేక జీవో ఇచ్చి మరీ రెగ్యులరైజ్ చేయాల్సిన అవసరం టిటిడికి ఎందుకొచ్చిందన్నారు. దీనికి హిందువులకు సమాధానం చెప్పాలన్నారు. ఇదే పనిని ఎవరైనా అడుగు జాగాలేని పేదవాడు చేస్తే ఊరుకుంటారా? అని నిలదీశారు. శారదా పీఠం భూఆక్రమణపై ఒక సామాన్య భక్తుడు హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (రిట్ పిటిషన్) వేస్తే, తిరుమలలోని గోగర్భం వద్ద నిర్మిస్తున్న భవనాల పనుల్ని తక్షణమే ఆపేయాలని, సెట్ బ్యాక్స్ వదలకుండా ఇష్టానుసారం నిర్మాణం చేపట్టం సరైన పద్ధతి కాదని చెబుతూ, న్యాయస్థానం స్పష్టమైన తీర్పు ఇచ్చిందన్నారు. హైకోర్టు తీర్పు వచ్చాక కూడా టిటిడి అధికారులు స్పందించకుండా తేలుకుట్టిన దొంగల్లా మిన్నకుండిపోయారన్నారు.

# కోళ్లు పట్టుకునేందుకు పశు సంవర్ధక శాఖ వేట ప్రారంభం

**కోవూరు, (నెల్లూరు) ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో బర్డ్ ఫ్లూ వ్యాధి కోళ్లకు సోకిన విషయం నిర్ధారణ కావడంతో ఎట్టకేలకు శుక్రవారం జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారులు అప్రమత్తం అయ్యారు. జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ఆదేశాల మేరకు పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మహేశ్వరుడు, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య, పశు సంవర్ధక శాఖ వైద్యులు, పశు సహాయకులు ప్రత్యేకమైన మాస్కులు ధరించి ప్రతి ఇంటికి వెళ్లి ఈ వ్యాధి సోకిన కోళ్లను పట్టుకునే కార్యక్రమాన్ని చేపట్టారు. చనిపోయిన ఈ కోళ్లను ఒక ప్రత్యేక గొయ్యి తీసి అందులో పాతిపెట్టేలా చర్యలు తీసుకుంటున్నారు. నిబంధనల ప్రకారం కోళ్ల మృతిచెందిన ప్రాంతానికి 10 కిలోమీటర్ల పరిధిలో 3 రోజులపాటు చికెన్ షాపులను మూసి వేయాలని ఇదివరకే జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా గుమ్మలదిబ్బ ప్రాంతం పరిధిలో మూడు నెలల వరకు చికెన్ సాపులను తెరవకుండా సంబంధిత అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. అన్ని ప్రధాన శాఖలు సమన్వయం చేసుకుని ప్రజల్లో కోళ్ల పెంపకం దారుల్లో చికెన్ షాపు యాజమాన్యంలో అవగాహన తీసుకుని రావాలని అధికారులు ఆదేశాలు ఇచ్చారు. ఇప్పటికే కోవూరు సర్పంచ్ విజయ, పంచాయతీ కార్యదర్శి శివకుమార్‌లు ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఈ గ్రామంలో ఉండి గ్రామంలో ఎక్కడా కూడా చెత్తాచెదారాలు లేకుండా శానిటైజేషన్ ప్రక్రియను యుద్ధప్రాతిపదిన చేపట్టారు. మొత్తం మీద రాష్ట్ర వ్యాప్తంగా కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామం ఒక్కసారిగా వెలుగులోకి రావడంతో ప్రజల్లో ఆందోళన బయలుదేరింది. రెవెన్యూ, పోలీస్, పశు సంవర్ధక శాఖ, వైద్య ఆరోగ్య శాఖలు అధికార సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఈ బర్డ్ ఫ్లూ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేలా చర్యలు తీసుకున్నారు.



చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరిన నేతలు

# చంద్రబాబు సమక్షంలో పలువురు టిడిపిలో చేరిక

**అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** సార్వత్రి ఎన్నికలు సమీపిస్తున్న వేళ్ల వైకాపాకు తట్టిషాక్ తగులుతోంది.. వివిధ నియోజకవర్గాల్లోనేతలు ఆపార్టీని వీడి టిడిపిలో చేరుతున్నారు. తాజాగా కర్నూలు, కదిరి, రాయదుర్గం, కోవూరు, అద్దంకి నియోజకవర్గాలకు చెందిన నేతలు ఉండవల్లిలోని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునివాసంలో ఆయన సమక్షంలో పార్టీలోచేరారు.. కోవూరు నియోజకవర్గానికి చెందిన నెల్లూరు జిల్లావైకపా రైతు విభాగం అధ్యక్షుడు సూరా శ్రీనివాసులురెడ్డి, బుచ్చిరెడ్డిపాలెం జడ్పీటిసి సూరా దీప, కౌన్సిలర్ అందె ప్రత్యూష, అద్దంకి నియోజకవర్గంకు చెందిన వైకపా రాష్ట్ర కార్యదర్శి అట్లా చిన్నవెంకటరెడ్డి, సంతమాగులూరు, ఎంపిపి ఏనుబర్ల యలమంద, కర్నూలు నియోజకవర్గానికి చందిన మైనార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఖాసీ, వాసవీ పైపుల కంపెనీ అధినేత సత్రశాల జగన్నాధన, లక్ష్మీనారాయణరెడ్డి, ఆళ్లగడ్డ నియోజకవర్గానికి చెందిన కాటన్‌బోర్డు మాజీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి,

రాయదుర్గం నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులు డాక్టర్ నీలకంఠారెడ్డి, సహా అయా నియోజకవర్గాల మాజీ జడ్పీటీసలు, ఎంపిపిలు, సర్పంచ్‌లు ,
సీనియర్ నాయకులు టిడిపిలో చేరారు. వీరికి చంద్రబాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 'రాజధాని ఫైల్స్' సందేశాత్మకంగా ఉంది: అచ్చెన్నాయుడు

**అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జరుగుతున్న యదార్ధ సంఘటనలు, అమరావతి కోసం 1500 రోజులకు పైగా అలుపెరుగని పోరాటం చేస్తున్న ఉద్యమ నేపథ్యాన్ని కేవలం 150 నిముషాల వ్యవధిలో సహజసిద్ధంగా చిత్రీకరించటం నిజంగా అభినందనీయమని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం 'రాజధాని ఫైల్స్' సినిమాను వీక్షించిన అనంతరం ఆయన మాట్లాడారు.. ఎక్కడా అన్పించకుండా, ఆ పాత్రల్లో ఏదో ఒక పాత్రను మనకు అన్వయించుకునేలా చేయ గలగటం,
అలాగే సందేశాత్మకంగా ఉండే ఒక అర్ధవంతమైన ముగింపు ఈచిత్రానికి హైలెట్ అన్నారు అమరావతి ఉద్యమానికి, ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్‌కు మనం నిజంగా ఏదైనాచేయాలి అని అనుకుంటే పదిమందిని ప్రోత్సహించటం కనీసంకొంత మందికైనా కనువిప్పు కల్గించిన వారమవుతామని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.

# జిల్లాలోని అన్ని స్థానాల్లో టిడిపి జెండా ఎగురుతుంది

**- అన్ని నియోజకవర్గాల్లో సమన్వయ కమిటీ సమావేశాలు**
**- 22న జిల్లాస్థాయిలో భారీ బహిరంగ సభ**
**- సత్యసాయి జిల్లా టిడిపి నేతల తీర్మానం**

**అనంతపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త బ్యూరో** వచ్చే ఎన్నికల్లో శ్రీ సత్యసాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో టిడిపి జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. రామగిరి మండలం, వెంకటాపురం గ్రామంలో జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. జిల్లా తెదేపా అధ్యక్షులు బికె.పార్థసారధి, మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె ర ఘునాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ధర్మవరం తెదేపా ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నియోజకవర్గాల్లో చేపట్టబోయే అంశాల గురించి చర్చించారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, అలాగే వైసీపీ నుంచి పార్టీలోకి వచ్చే వారికి సముచిత స్థానం కల్పించడం, వారికి ధైర్యం ఇవ్వడం వంటి అంశాల గురించి చర్చించారు. పార్టీ కోసం గత ఐదేళ్లుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ కేసులు భరిస్తూ, ఆర్థికంగా దెబ్బతిన్న నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఈనెల 19న నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని తీర్మానించారు. అలాగే ఈ నెల 22న జిల్లా స్థాయి బహిరంగ సభను నిర్వహించుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో శ్రీ సత్యసాయి జిల్లాలో వైసీపీ కనుమరుగవుతుందన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో కనీసం డిపాజిట్లు కూడా వచ్చే అవకాశం లేదన్నారు. ఇప్పటికే ఈ ప్రభుత్వంపై అన్ని వర్గాల వారు ఆగ్రహంగా ఉన్నారన్నారు.

# నేను ఖూనీలు చేసినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటూ


**- రఘువీరారెడ్డి పొలిటికల్ బ్రోకర్ - మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**అనంతపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కీలక మంత్రిగా పని చేసి ప్రస్తుతం సిడబ్ల్యూసి సభ్యునిగా ఉన్న మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి పై వైసిపి నేత, రాష్ట్ర మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపణ చేశారు. రఘువీరారెడ్డి పొలిటికల్ బ్రోకర్ అని, పుట్టపర్తి సత్యసాయిబాబా చనిపోయినప్పుడు ఆయన పార్థీవ దేహం తరలించక ముందే అప్పుడు మంత్రిగా ఉన్న రఘువీరారెడ్డి డబ్బు సంచులను తరలించారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కాంగ్రెస్ చచ్చిపోయిందని ఇటీవల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన వ్యాఖ్యలపై శుక్రవారం ఉదయం అనంతపురంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. మంత్రి పెద్దిరెడ్డి రఆమచంద్రారెడ్డి ఫైర్ అయ్యారు. కూనీలు చేసేవారు కూడా కాంగ్రెస్ గురించి మాట్లాడతారా అంటూ కౌంటర్ ఇచ్చారు. మాజీ మంత్రి రఘువీరారెడ్డి వ్యాఖ్యలపై మంత్రి మళ్లీ పై విధంగా విరుచుకుపడడం విశేషం. ఈ నెల 18తేదిన రాప్తాడులో సిద్ధం సభ నిర్వహిస్తున్న నేపథ్యంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఏర్పాట్లను శుక్రవారం మధ్యాహ్నం పలువురు ఎమ్మెల్యేలు వైసీపీ నాయకులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విలేక రులతో మాట్లా డుతూ.. అనంత పురం జిల్లా రాప్తాడులో ఈనెల 18న జరిగే సిద్ధం సభ ద్వారా సీఎం వైఎస్.జగన్ రాష్ట్ర ప్రజలకు సందేశాన్ని ఇస్తారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడ జరగని విధంగా ఇక్కడ సభ నిర్వహిస్తామన్నారు. ఇతర పార్టీలు కూడా సీఎం వైఎస్‌జగన్ సభపై దృష్టి పెట్టారు. ముందు జరిగిన రెండు సిద్ధం సభలకంటే ఇంకా గొప్పగా ఉంటుందని ఎన్నికల పోరాటానికి సంసిద్ధం అనెందుకే సిద్ధం సభ అని ఆయన వ్యాఖ్యానించారు. శాసనసభలు అందరూ పెద్ద ఎత్తున పార్టీ క్యాడర్‌ను సభకు తీసుకురావాలని కోరారు. ఆ రోజు మధ్యాహ్నం ఒంటి గంటకు అందరూ సభా ప్రాంగణానికి చేరుకోవాలని పిలుపునిచ్చారు.

# వలంటీర్లే వైఎస్సార్సీ భావి లీడర్లా?



**జగన్ వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ స్పందించాలి**
**- ఐదేళ్లుగా రూ.9,633 కోట్ల ప్రజలసొమ్ము వారికెలా ఎలా దోచిపెట్టారు**
**- తన కోసం, తనపార్టీ కోసం పనిచేయాలని జగన్ చెప్పటమేంటి?**
**- ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నాం - టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమా**

అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి: వలంటీర్లే వైకాపా భావి నాయకులు.అన్న జగన్‌రెడ్డిపై, 5 ఏళ్లుగా వారి సేవలు పొందిన వైకాపాపై ఎన్నికల కమిషన్ కఠినచర్యలు తీసుకోవాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండాఉమామహేశ్వరరావు అన్నారు.. 5 ఏళ్లుగా ప్రజాసేవకులుగా ఉంటారని చెప్పిన వలంటీర్లు ఎన్నికలకు రెండు నెలలముందు వైకాపా నాయకులు ఎలా అయ్యారో, జగన్‌రెడ్డి 5 ఏళ్లలో వారికి రూ.9,663 కోట్ల ప్రజలసొమ్ము ఎలా దోచిపెట్టారో ఎన్నికల సంఘం ప్రశ్నించాలన్నారు.. జగన్‌రెడ్డి తనపార్టీ భావినాయకులకు దోచిపెట్టిన సొమ్మును పైసలతోసహా అతని నుంచే రాబట్టాలన్నారు.. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలో బొండా ఉమా మీడియాతో మాట్లాడారు.. 5ఏళ్లుగా వలంటీర్ల సేవలు పొందిన వైకాపా గుర్తింపు రద్దుచేసి, ఎన్నికల్లో పోటీచేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వలంటీర్లు ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి జగన్‌రెడ్డిపై, వైకాపా నాయకులపై తిరగబడాలన్నారు..వలంటీర్ల సభలో జగన్‌రెడ్డి తన నిజస్వరూపం బయటపెట్టుకున్నారన్నారు.. ఇప్పటి వరకు వలంటీర్లను.. ప్రజలకు సేవచేయటానికి నియమించామని చెప్పిన సిఎం, వైకాపా నేతలు, ఇపుడు 50 రోజుల్లో ఎన్నికలు వస్తున్నందున నా వలంటీర్ల సైన్యం తన కోసం వైకాపా కోసం పనిచేయాలని చెప్పటమేంటని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి మాటలు నమ్మి వలంటీర్లు నిజంగా ఆయన చెప్పినట్టు చేస్తే, భవిష్యత్‌లో వచ్చేప్రభుత్వం ఆ వ్యవస్థను ఎందుకు కొనసాగిస్తుందని అన్నారు. వలంటీర్లను బలిచేయటానికి జగన్‌సిద్ధమయ్యారని అన్నారు. ఈ వాస్తవాన్ని వారంతా గ్రహించాలన్నారు. వైకాపా భావి నాయకులని చెప్పిన జగన్ వలంటీర్లకు 5ఏళ్లుగా రూ,9,663 కోట్ల ప్రజల సొమ్మును జగన్‌రెడ్డి ఏ చట్టం ప్రకారం దోచి పెట్టారని నిలదీ ారు.. వలంటీర్లు ప్రజాసేవకుల నిన్నటివరకు చెప్పి, వారంతా తమ పార్టీన వారే అంటున్నారు.

# వేదోక్తంగా శ్రీ మల్లేశ్వర స్వామివార్ల దేవాలయ పునప్రతిష్ఠ ఉత్సవాలు

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 16, ప్రభాత'వార్త' :** బెజవాడ దుర్గమ్మ సన్నిధిలో వేంచేసియున్న దేవదేవుడు శ్రీ మల్లికార్జున స్వామి వార్ల దేవాలయ పునప్రతిష్ట ఉత్సవాలు మూడోరోజు వేదమంత్రాల నడుమ అగ్ని హోమాలు నిర్వహిస్తూ అర్చకస్వాములు శుక్రవారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 వరకు శాంతిపాఠము, గణపతిపూజ, కర్మణ పుణ్యాహవచనము, మండపపూజలు, మంటపదేవతా హోమాలు, మూలమంత్ర హోమములను వేదోక్తంగా నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు శివప్రసాద్ శర్మ, ఉప ప్రధానార్చకులు కోట ప్రసాద్, శంకరశాండిల్య, ప్రధానార్చకులు దుర్గాప్రసాద్, వేదపండితులు, అర్చకస్వాములు పాల్గొని పూజాది క్రతువులు నిర్వహించారు. ప్రతిష్ఠించబోయే మూర్తులకు అంగాధిహోమములు, జలాధివాసం నిర్వహించారు. - దుర్గమ్మ సేవలో కేంద్ర రక్షణమంత్రి సాంకేతిక సలహాదారు డా జి సతీష్‌రెడ్డి: మాజీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్ ఆర్‌అండ్‌డి కార్యదర్శి, ఛైర్మన్ డిఆర్‌డిఓ మరియు కేంద్ర రక్షణమంత్రి సాంకేతిక సలహాదారు డా జి సతీష్‌రెడ్డి శుక్రవారం దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఇఒ కెఎస్ రామారావు అనంతరం దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. - సూర్యభగవానునికి రథసప్తమి పూజలు: రథ సప్తమి పర్వదినాన సర్వలోకాలరేడు సూర్యభగవానునికి అర్చకులు వేదమంత్రాలతో అర్చనలు నిర్వహించారు. సూర్యనమస్కారాలు చేస్తూ ఆదిత్య హృదయం, అరుణపారాయణలు పటిస్తూ దినకరునికి పూజలు నిర్వహించారు.

# కొండెపి నియోజకవర్గంలో అధికారుల మార్పిడి తీరుపై ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు చేస్తాం

**టిడిపి ఎమ్మెల్యే బాలవీరాంజనేయస్వామి**

**అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికార దుర్వినియోగం, దొంగ ఓట్లతో కొండెపిలో గెలవాలనుకుంటున్న మంత్రి సురేష్ కలలు కల్లలుగానే మిగులుతాయని తెదేపా ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామి అన్నారు.. అధికార దుర్వినియోగాలకు పాల్పడి, దొంగ ఓట్లతో కొండెపి నియోజకవర్గంలో గెలవటానికి మంత్రి సురేష్ ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. మంత్రి పదవిని ఉపయోగించి, ఇష్టానుసారం పక్క జిల్లాల నుంచి తహశీల్దార్లు, డిప్యూటీ కలెక్టర్లు, ఎమ్డీఓలను కొండెపిలో నియమించారన్నారు.. అధికారుల బదిలీలపై కలెక్టర్‌ని ప్రశ్నిస్తే ఆయన నుంచి సమాధానం లేదన్నారు. శుక్రవారం
టిడిపి జాతీయ కార్యాలయంలో ఎమ్మెల్యే బోలా బాల వీరాంజనేయస్వామి మీడియాతో మాట్లాడారు. కొండెపి నియోజకవర్గంలో జరుగుతున్న అధికారుల మార్పుపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు చేశామన్నారు. ఇదే విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లి మంత్రిసురేష్ ప్రయత్నాలకు అడ్డుకట్ట వేస్తామనారు.

# వైఎస్సార్సీ నేతలు చొక్కాలు మడతపెడితే, మేం కుర్చీలు మడతపెట్టి తిరగేస్తాం

**- మీడియాతో మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్**



**అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో గతంలో ఏ పార్టీ ప్రభుత్వం ప్రకటించని విధంగా టిడిపి అధినేత చంద్రబాబునాయుడు 'బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ' పేరుతోరాష్ట్ర ప్రజలకు గొప్ప భరోసా కల్పించారని , దానిలో భాగంగా త్వరలో ఏర్పడబోయే టిడిపి-జనసేన ప్రభుత్వం అందించే పథకాలు పొందటానికి రిజిస్ట్రేషన్ పొందిన 956లక్షల కుటుంబాలకు అభినందనలు తెలియజేస్తున్నామని టిడిపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం ఇక్కడి టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. దేశంలో ఇప్పటి వరకు ఏ రాజకీయ పార్టీ చంద్రబాబులా ప్రజల సంక్షేమం గురించి ఆలోచించలేదన్నారు. గతంలో ఆయన పేదలకు అమలుచేసిన సంక్షేమ పథకాలు, భవిష్యత్‌లో అందిస్తానని చెబుతున్న సంక్షేమ పథకాలే అందుకు నిదర్శనమన్నారు.. జగన్‌రెడ్డి పాదయానరతలో 627 హామీలిచ్చి అధికారంలోకి రాగానే కేవలం 15శాతం మాత్రమే అమలు చేసి ప్రజల్ని వంచించారన్నారు. జగన్‌రెడ్డిని నమ్మి మోసపోయిన ప్రజలకు న్యాయంచేయటానికి చంద్రబాబు కొత్త పథకాలను ప్రకటించారని తెలిపారు. 95 లక్షల కుటుంబాలు ఎన్నికల్లో టిడిపి ఓటేసి, జగన్‌ను రాష్ట్రం నుంచి తరిమికొట్టటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వైకాపా ప్రభుత్వంలో ఆదాయం తగ్గి ఖర్చులు పెరిగాయన్నారు.. పెరిగిన ధరలు, వివిధ చార్జీలు, పన్నుల పెంపుతో జగన్‌రెడ్డి ప్రజల్ని దారుణంగా దోచేశారన్నారు. ప్రజల సొమ్ముతోపాటు,అప్పుల సొమ్ముని కూడా జగన్‌రెడినడ హారతి కర్పూరలగా ఖర్చుచేస్తూ రాజభోగాలు అనుభవిస్తున్నారన్నారు. ప్రజలు మరలా నిజమైన సుఖసంతోషాలు పొందాలంటే చంద్రబాబు ప్రకటించిన సూపర్ 6తోనే సాధ్యమన్నారు. జగన్‌రెడ్డి వలంటీర్ల సభలో టిడిపికి ఇచ్చింది వార్నింగ్ అయితే, మేం ఇచ్చేదఇ కూడా వార్నింగే అన్నారు. చేతులు మడతపెట్టాలని వ్యాఖ్యలు ద్వారా భయపెట్టేలా మాట్లాడిన జగన్ మాటలు భవిష్యత్‌లో ఎన్నికలు హింసాత్మకంగా మారబోతున్నాయని అనటానికి నిదర్శనమన్నారు. లోకేష్ శంఖారావం సభలు జగన్‌గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయని అన్నారు.

# రాజ్యాధికారంలో కీలక భూమికను పోషించే దిశగా కాపులు,ఉపకులాలు సంఘటితం కావాలి

## వివిధ పార్టీలకు చెందిన నాయకులు, విశ్రాంత అధికారులు, ప్రముఖులు

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యాధికారంలో కీలక భూమికను పోషించే దిశలో కాపులు,ఉపకులాలు అత్యంత సంఘటితంగా ఉండాలని రాష్ట్ర కాపు ఐక్య కార్యచరణ సమితిలో పాల్గొన్న వివిధ పార్టీలకు చెందిన నాయకులు,విశ్రాంత అధికారులు,ఆయా రంగాల ప్రముఖులు విజ్ఞప్తి చేసారు.అధికారం ఎవ్వరి సొత్తు కాదని, రాష్ట్ర జనభాలో అత్యధికంగా ఉన్న కాపు,తెలగ,బలిజ,ఒంటరి కులాలు ఏ రాజకీయ పార్టీలో ఉన్న సంఘటితంగా ఉండాలన్నారు.రాష్ట్రంలో నూతన జిల్లాలకు శ్రీకృష్ణదేవరాయలు,వంగవీటి మోహనరంగా,తొలి స్వాతంత్ర్య సమరయోధుడు కన్నెగంటి హనుమంతు,సామాజిక ఉద్యమకారుడు పెరియార్ రామస్వామి పేర్లు పెట్టాలన్నారు.రాష్ట్ర కాపు జెఏసీ ,కాపు జాగృతి ఆధ్వర్యంలో విజయవాడలో కాపు మున్నూరు కాపు,బలిజ,తెలగ తూర్పు కాపులు.ఒంటరి ప్రతినిధుల సభ జెఏసీ అధ్యక్షుడు చందు జనార్ధన్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది.తమిళనాడు ప్రభుత్వంలో పూర్వపు ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన డాక్టర్ పి,రామ్మోహనరావు,జీఎస్టీ పూర్వపు కమీషనర్ రంగిశెట్టి మంగబాబు,కాపునేతలు నల్లా విష్ణు,ఆకుల రామకృష్ణ, వాసురెడ్డి ఏసుదాసు,,ముత్యాల నాయుడు,కమ్మెల అయ్యప్ప,అరటి ప్రకాష్, సాయి సుధాకరనాయుడు, సిహెచ్ దీపికానాయుడు, కమ్మెల రజిని,ఓ.మార్కెండేయ,ముత్యాల రమేష్ ,నరహరిశెట్టి నరసింహరావు తదితరులు కీలక ప్రసంగాలు చేసారు.ఈ సభ ప్రారంభంలో కాపు నేతలంతా దివంగత వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వక్తలు వివిద



కాపు ఐక్యవేదిక సదస్సులో వంగవీటి రంగా విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాపు,బలిజ,ఒంటరి,మున్నూరు,తూర్పుకాపునేతలు

అంశాలపై మాట్లాడారు.ఈ సభలో కాపు ఉద్యోగులపై అనునిత్యం అణిచివేతలు,వేధింపులు, చార్జ్ మోమోలు,సస్పెన్షనులు కొనసాగుతున్నాయన్నారు. తక్షణమే బేషరతుగా అన్ని రద్దు చేయాలన్నారు .దీనిపై కార్యచరణ ప్రకటిస్తామన్నారు.కాపు,తెలగ, ఒంటరులకు బీసీ రిజర్వేషన్‌ను కల్పించాలన్నారు.కులాల వారిగా కులగణనను చేపట్టి రాష్ట్రంలో ఉన్న కాపు సామాజికవర్గ వాస్తవ సంఖ్యను లెక్కించి దామాషా ప్రకారం విద్య,ఉద్యోగ, ఉపాధి రాజకీయాల్లో అవకాశాలు కల్పించాలన్నారు.
కాపు కార్పోరేషన్ నిధులు సంవత్సరానికి రూ.2000కోట్లు విడుదల చేయాలని కోరారు



# వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలి-టిడిపి, జనసేన శ్రేణులు సిద్ధం కావాలి

## శంఖారావం సభలో నారా లోకేష్

**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా) ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని తరిమి కొట్టేందుకు తెలుగుదేశం-జనసేన శ్రేణులు సిద్ధంగా ఉండాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలంలోని రామతీర్థంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు ఆధ్వర్యంలో జరిగిన శంఖారావం సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం స్కామ్‌ల ప్రభుత్వంగా మారిందని విమర్శించారు. పేదలందరికీ ఇళ్ళ పేరుతో ఒక్కో కుటుంబానికి సెంటు స్థలం చూపించి 7 వేల కోట్ల రూపాయిలు కొట్టేశారని ఆయన ఆరోపించారు. ఆ స్థలాల లెవిలింగ్‌ల పేరుతో మరో 2,200 కోట్ల రూపాయిలు దోచేశారని కూడా టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వడ్డీతో సహా ఆ సొమ్మును కక్కిస్తామని లోకేష్ స్పష్టం చేశారు. ఉత్తరాంధ్రా అమ్మలాంటిదని, అమ్మ ప్రేమకు కండిషన్‌లు ఉండవనీ అన్నారు. అలాగే, ఉత్తరాంధ్రా ప్రజల ప్రేమకు కూడా కండిషన్‌లు ఉండవని , ఎవరైనా మంచి పనిచేస్తే జీవితాంతం గుర్తుపెట్టుకుంటారని చెడు చేస్తే పాతేస్తారని ఆయన అన్నారు. వైసీపీ నాయకులు చొక్కా చేతులు మడత పెట్టుకుని పోరాటానికి సిద్ధంగా ఉండాలంటున్న వాఖ్యలను ప్రస్తావిస్తూ మీరు చొక్కా మడత పెడితే మేం కుర్చీలు మడతపెడతామని, తమ జోలికి వస్తే ఎవర్నీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. తెలుగుదేశం-జనసేన కార్యకర్తలు కుర్చీలు మడిస్తే మీరు ఉండరని, తమ జోలికి వస్తే మీకు సీటు లేకుండా చేస్తామని, అందుకు మీరు రెడీనా అని జగన్‌కు పరోక్షంగా సవాల్ విసిరారు. రాజధాని ఫైల్స్ సినిమా రాకుండా జగన్ బ్యాచ్ అడ్డుకుంటున్నారని, జగన్ రెడ్డి ఓ సైకో అని, వైకాపాలో ఉన్న వారందరూ సైకోలు, బ్లేడ్ బ్యాచ్‌లేనని ఈ సందర్భంగా లోకేష్ ఆరోపించారు. రాజధానికి మద్దతునిస్తామని చెప్పి మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతున్నారని లోకేష్ ఎద్దేవా చేశారు. ఉత్తరాంధ్రాలో ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేదని, అభివృద్ధి చేయలేదని విమర్శించారు. స్వంత బాబాయ్ వైవీ సుబ్బారెడ్డి హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉండాలని అనడం సిగ్గుచేటని లోకేష్ విమర్శించారు. ఉన్న రాజధానిని చెడగొట్టి, రాజధానిని కట్టలేక, అవకాశం లేని హైదరాబాద్ కావాలనడం విడ్డూరంగా ఉందని ఆక్షేపించారు. ప్రజలే తమ స్టార్ క్యాంపెయినర్స్ అని చెబుతున్న జగన్ టైం, డేట్‌ఫిక్స్ చేస్తే బూమ్ బూమ్ షాపుల వద్దకు వెళ్దామా అని లోకేష్ సవాల్ చేశారు. మద్యం ధరలు పెంచి నాసిరకం మద్యం బ్రాండ్లతో పేదల ఆరోగ్యాన్ని పాడుచేస్తున్నారని ఆయన విమర్శించారు. టిడిపి-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెరుగైన టెక్నాలజీతో ఇళ్లు కట్టిస్తామని ఆయన భరోసానిచ్చారు. జగన్‌కు భయం పట్టుకుందని, రాత్రి పూట కలలో కూడా చంద్రబాబు కనిపిస్తున్నారని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. భోగాపురం ఎయిర్‌పోర్టు, రామతీర్థం ప్రోజెక్టు, గోస్తనీ, చంపావతి అనుసంధానం చేస్తానని అన్నారని ఎంత వరకు పూర్తి చేశారని లోకేష్ ప్రశ్నించారు. చాలా మంది అధికారులు వైసీపీకి అనుకూలంగా వ్యవహరించి తమ పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్నారని, వారి పేర్లను ఎర్ర పుస్తకంలో రాసుకుంటున్నానని, ప్రభుత్వం వచ్చిన తర్వాత వారిపై న్యాయ విచారణ చేయించి తప్పు చేసినట్లు తేలితే సదరు అధికారులను జైలుకు పంపించి ఉద్యోగం నుంచి

# మంత్రి ముందే.. ముఖం చాటేసిన ఎమ్మెల్యే - నేరుగా ఇంటికే వెళ్లిన మంత్రి

## - కలిసి కట్టుగా పని చేయాలని సూచన - మంత్రి విజ్ఞప్తిని పట్టించుకోని ఎమ్మెల్యే వర్గీయులు

**కదిరి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** సిట్టింగ్ ఎమ్మెల్యే సిద్దారెడ్డిని కాదని వైకాపా అధిష్టానం నియోజకవర్గ సమన్వయ కర్తగా మగ్బుల్‌ను నియమించింది. జీర్ణించుకోలేని ఎమ్మెల్యే వర్గీయులు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను ఏ మాత్రం పట్టించుకోకుండా అధిష్టానం తీసుకున్న నిర్ణయం పట్ల నియోజకవర్గ వ్యాప్తంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు వ్యతిరేకిస్తున్నారు. అందులో భాగంగా ప్రజాప్రతినిధులు సైతం వారి పదవులకు రాజీనామాచేసినప్పటికీ వైసీపీ అధిష్టానం లెక్క చేయలేదు. సిట్టింగ్ ఎమ్మెల్యేకే మరోసారి అవకాశం కల్పించాలని నిరసన కార్యక్రమాలు వ్యక్తం చేసినా ఫలితం లేదు. దీంతో అధిష్టానం తీసుకున్న నిర్ణయం పట్ల ఎమ్మెల్యే మౌనంగా ఉన్నారు. అయితే ప్రభుత్వ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నారు. సమావేశాలు ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి గురించి పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. ప్రజల ఆశీస్సులు మరోసారి జగన్‌పై ఉండాలని తెలుపుతున్నారు. ఇలా ఉండగా మంత్రి పెద్దిరెడ్డి కారణంగానే సిట్టింగ్ ఎమ్మెల్యేకు టికెట్ రాలేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పార్టీ కార్యక్రమాలతోపాటు, ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ విధేయంగా ఉన్న సిద్దారెడ్డికి ఎందుకు టికెట్టు కేటాయించలేదని ఆయన వర్గీయులు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పిస్తున్నారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తిని అధిష్టానం లెక్క చేయలేదు. అయితే నియోజకవర్గంలో అసమ్మతి నాయకులను ఏకతాటిపై తెచ్చేందుకు మంత్రి పెద్దిరెడ్డికి బాధ్యతలు అప్పగించారు. అందులో భాగంగా మంత్రి పెద్దిరెడ్డి అధిష్టానం ఆదేశాల మేరకు గత కొన్ని రోజుల క్రితం నియోజకవర్గంలో పర్యటించి వైకాపా నాయకులు ఇస్మాయిల్, బత్తల హరి ప్రసాద్, సాదర్ అలీఖాన్, వెంకటరామిరెడ్డి మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్‌రెడ్డిలను విడివిడిగా కలిసి పార్టీ ప్రకటించిన మగ్బుల్ అహ్మద్ గెలుపుకు పాటుపడాలని అందరికీ సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అప్పట్లో ఎమ్మెల్యేను కలిసేందుకు మంత్రి ప్రయత్నాలు చేసినప్పటికీ బెడిసి కొట్టాయి. మంత్రి వస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే ఇతర ప్రాంతాలకు వెళ్లారు. మరోసారి నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన మంత్రికి అదే అనుభవం ఎదురైంది. అంతటితో ఆగని అధిష్టానం వైకాపా పెద్దలను ఎమ్మెల్యే వద్దకు పంపినా వారి విజ్ఞప్తిని సిద్దారెడ్డిని సున్నితంగా తిరస్కరించినట్లు తెలుస్తోంది. ఈ నెల 18న రాప్తాడులో నిర్వహించే సిద్ధం సభ ఏర్పాట్లను పరిశీలించడానికి శుక్రవారం కదిరి మార్గాన వెల్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎస్కార్ట్ హడావుడి లేకుండా గుట్టు చప్పుడు క ఆకుండా ఎమ్మెల్యే సిద్దారెడ్డి ఇంటికి చేరుకున్నారు. ఎమ్మెల్యేతో మాట్లాడటానికి ప్రయత్నాలు చేనసినప్పటికీ సిద్దారెడ్డి మాత్రం మౌనంగా ఉన్నట్లు తెలుసోత ంది. పార్టీ అభ్యర్థి గెలుపుకు దోహద పడాలని కలిసి కట్టుగా పని చేయాలని మంత్రి తెలిపినప్పటికీ మంత్రి ముందే ఎమ్మెల్యే ముఖం చాటేశారన్న సమాచారం వినిపిస్తోంది.

# ఉన్నతవిద్యతో ఉజ్వల భవిష్యత్తు

## కెఎల్‌మాట్-2024 పరీక్ష ఫలితాలు విడుదల చేసిన మంత్రి సీతక్క



శుక్రవారం కెఎల్‌యు క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జ్యోతిప్రజ్వలన చేస్తున్న మంత్రి సీతక్క

**హైదరాబాద్ (దుండిగల్), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** ఏ రంగంలోనైనా రాణించాలంటే ఉన్నతమైన విద్య, పరిజ్ఞానంతోనే సాధ్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళాశిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. భౌరం పేటలోని కెఎల్‌యు క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వల గావించారు. ఈ సందర్భంగా హైదరాబాద్, విజయవాడ క్యాంపస్‌లలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశానికై జాతీయ స్థాయిలో మొదటి విడతగా నిర్వహించిన కెఎల్‌మాట్-2024 పరీక్ష ఫలితాలను మంత్రి విడుదల చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యా కోర్సులను చదవడం ద్వారా మంచి స్థానాలను అందుకోగలరన్నారు. మెరుగైన విద్య ద్వారనే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. నేను విద్యార్థినే అని, అదివాసి బిడ్డను అయిన నేను ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నప్పటికి చదువు మాత్రమే నిలబట్టేగలదు అనే సంకల్పంతో ఎల్‌ఎల్‌బి పూర్తి చేసి ఉస్మానియా యూనివర్సిటిలో ఎల్‌ఎల్‌ఎం చేస్తున్నానని తెలిపారు. రాష్ట్రంలో ఉన్నత విద్య, ఉద్యోగాలను పెంపొందించేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారి భద్రత, స్వయం శక్తి వంటి అంశాలపై ప్రత్యేక కార్యచరణ చేస్తున్నట్లు పేర్కొన్నారు. యూనివర్సిటిలో మౌళికవసతులు, పరిశోధన కేంద్రాలను పరిశీలించిన మంత్రి సంతృప్తిని వ్యక్తం చేసి ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి జాతీయస్థాయిలో నిర్వహించే తుది విడత ప్రవేశ పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేశారు. కెఎల్ ఎడ్యూకేషన్ ఫౌండేషన్ కార్యదర్శ కోనేరు కాంచనలత మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాల్లో నిష్ణాతులను చేసే విధంగా తమ విద్యా విధానం ఉంటుందని, విద్యార్థులు ఆశించిన విధంగా వారి అభివృద్ధికి సంపూర్ణ సహాకారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటి వైస్‌చాన్సిలర్ డా.ఎన్.వెంకట్రామ్, అడ్మిషన్స్ డైరెక్టర్ డా.జె.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డా.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత

## అగ్రికల్చరల్ వర్సిటీలో అగ్రిటెక్-24 ప్రదర్శనలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** రాజేంద్ర నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రి కల్చరల్ యూనివర్శిటిలో శు క్రవారం కాన్ఫడ రేషన్ ఆఫ్ ఇండియా ఇండస్ట్రీస్ సహకారంతో నాలుగవసారి ఏర్పాటు చేసిన అగ్రిటెక్ సౌత్ 2024 ప్రదర్శనను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి తగిన ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.రైతులకు టెక్నాలజీ అందుబాటులోకి వచ్చే విధంగా శాస్త్ర వేత్తలు,అధికారులు కృషి చేయాలని ఆయన తెలియజేశారు.కార్యక్రమంలో కారె న్ల్ యూనివర్శిటి ప్రొఫెసర్ రోని కొఫ్మన్,రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి,ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రి కల్చరల్ యూనివర్శిటి ఇంఛార్జి విసి రఘు నందన్‌రావు,సిఐఐ చైర్మన్ సి.శేఖర్ రెడ్డి,కోరమాండల్ ఫెర్టిలైజర్ తెలంగాణ జిఎం సుబ్బారెడ్డి,డా.బి.గోపి డైరెక్టర్ వ్యవసాయ శాఖ ఉద్యావన శాఖ డా.ప్రవీణ్ రావు,చైర్మన్ స్టింగ్ కమిటి అనిల్ కుమార్,మాజీ చైర్మన్ సిఐఐ సౌత్ అధికారులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# సమగ్ర కుల గణనకు అసెంబ్లీ ఆమోదం

## చరిత్రాత్మకం: మంత్రి పొన్నం

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** సమగ్ర కుల గణన తీర్మానాన్ని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించడం చారిత్రాత్మకమని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కుల గణన తీర్మానానికి ఏకగ్రీవంగా మద్దతు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సహచర మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలనీ, జిత్నా హిస్సేదారి ఉత్నా భాగీదారి అని రాహుల్ గాంధీ పిలుపును అనుగుణంగా రాష్ట్రంలో శ్రీకారం చుట్టడం, ఆ తీర్మానాన్ని బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా అసెంబ్లీలో ప్రవేశపెట్టడంతో తన జన్మ ధన్యమైందన్నారు.

# కులగణనపై అసెంబ్లీ ఆమోదం.. సిఎంకు ధన్యవాదాలు

## బిసి కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు



అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఘనంగా సన్మానిస్తున్న పొన్నం ప్రభాకర్, వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, బుర్రా వెంకటేశం తదితర ప్రముఖులు

**హైదరాబాద్ (నాంపల్లి), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరి వాస్తవ స్థితిగతులు, వివరాలను శాస్త్రీయంగా సేకరించేందుకు సామాజిక, ఆర్థిక, కులసర్వే (గణన) నిమిత్తం ప్రవేశపెట్టిన ప్రభుత్వ తీర్మానంను శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించినందుకు రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ఆనందాన్ని వ్యక్తపరిచారు. రాష్ట్రంలోని బలహీనవర్గాలు తమ జీవితాలలో సమున్నతంగా ఎదిగే లక్ష్యసాధనకు ఇదొక శుభారంభంగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా బిసిలు దశాబ్దాలుగా ఇంటింటికెళ్లి తమ లెక్కలుతీసి జనాభా ప్రాతిపదిక తమకు వాటా కల్పించాలని చేస్తున్న డిమాండ్ ఇప్పుడు నెరవేరబోతున్నదని, ఇది చారిత్రిక ఘట్టానికి శ్రీకారమని వకుళాభరణం అన్నారు. కులసర్వే త్వరితగతిన పూర్తయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, బిసిల చిరకాల డిమాండ్లన్నీ క్రమంగా నెరవేరాలని డా. కృష్ణమోహన్‌రావు ఆకాంక్షించారు. బిసి సంక్షేమశాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ తీర్మానంను ప్రవేశపెట్టడం, అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించడం హర్షదాయకమన్నారు. సిఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతాభినందనలు తెలిపారు. పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలిసి పుష్పగుచ్ఛం, శాలువాతో సన్మానించి కృతజ్ఞతాభినం దనలు తెలిపిన వారిలో డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, బిసి సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, కమిషనర్ బాల మాయాదేవి తదితరులు ఉన్నారు.

# కార్మిక, రైతువ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలని సీపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ఫిబ్రవరి 16న పారిశ్రామిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ నిర్వహించాలని కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చాలు ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర కార్మికులు, రైతులు చేస్తున్న సమ్మెలో భాగంగా శుక్రవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో జరిగిన భారీ బహిరంగసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని, 4 కోడ్‌లను రద్దు చేయాలని ఇప్పటికే దేశంలో 26 సార్లు పెద్ద ఎత్తున నిరసన సభలు, సమావేశాలు, ధర్నాలు, ప్రదర్శనలు చేయటం జరిగిందని, అయినా ప్రభుత్వం తన విధానాలను కొనసాగిస్తూనే ఉందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం రైతులపై వారి జీవితాలపై తీవ్రమైన దెబ్బ తీసేందుకు రైతు వ్యతిరేక మూడు చట్టాలను తీసుకొచ్చి రైతులపై బలవంతంగా రుద్దటంతో రైతులు రోడ్డునపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎన్‌టియుసీ ఆర్.డి.చంనరదశేఖర్, ఏఐటియుసి నాయకులు ఎం.నర్సింహ, సిఐటియు ఎం వెంకటేష్, సీపీఎం నాయకులు ఎస్.వీరయ్య,



ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

న్యూడెమోక్రసీ నేత కే.గోవర్ధన్, టీడీపీ మాజీ శాసన సభ్యులు కాట్రగడ్డ ప్రసూన, ఐఎఫ్‌టియు నాయకురాలు ఎస్.ఎల్.పద్మ, అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు తెలంగాణలో అంతా బాగుందనుకున్నా.. ఇన్ని సమస్యలా?

## బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ప్రశ్నలపై మంత్రి కోమటిరెడ్డి అపహాస్యం

## జీరో అవర్‌లో పలువురు సభ్యులు లేవనెత్తిన అంశాలు



మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** బంగారు తెలంగాణ నిర్మించారని ఇక మేం ఏదో సాఫీగా చిన్నాచితక పనులు చేసుకుంటే సరిఅనుకున్నాం కానీ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలే అనేక సమస్యలు ఉటంకిస్తూ గత పాలన డొల్లతనం వెల్లడిస్తున్నారని జీరో అవర్ సందర్భంగా రోడ్లుభవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సభ్యుల సమస్యలకు సమాధానం ఇస్తూ అవహాస్యం చేశారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశం ఏడవరోజు శుక్రవారం జీరో అవర్‌తో స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రారం భించారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో జరిగిన అవినీతి అక్రమాలపై చర్చ జరపాలనీ,రాష్ట్రప్రభుత్వం సిబిఐ విచారణకు కేంద్రానికి లేఖరాయాలని బిజెపి వాయిదా తీర్మానం ఇచ్చింది.సభలో బిసి కుల గణన పై ప్రభుత్వం తీర్మానం పెట్టడంతో పాటు నీటిపారుదలశాఖపై శ్వేత పత్రం విడుదల చేసే అంశం ఉండటంతో ఒంటి గంట వరకు జీరో అవర్‌ను కొనసాగించారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్ తొలుత మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి రిజార్వయర్‌ను పూర్తి చేస్తే షాద్‌నగర్ నియోజకవర్గంలో సాగునీరు తాగు నీరు సమస్య తొలగించే అవకాశం ఉంటుందని అన్నారు.డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లనిర్మించారు వాటిని పంపిణీ చేయకపోవడంతో అవి శిథిలావస్థకు చేరుతున్నాయని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళనిర్మాణం కోసం ఎస్సీ అసైన్డ్‌భూమలు లాక్కున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ ఎమ్మెల్యే మానేరు గంగుల కమలాకర్ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి నిధులు కేటాయింపులు నిలిపివేయవద్దని కోరగా దీనికి రోడ్డుట్రాన్స్‌పోర్టు సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి వెంకటరెడ్డి వారించి ఆయన సమాధానం ఇస్తూ మానేరు రివర్‌ఫ్రంట్ నిర్మాణం సందర్భంగా జరిపిన ప్రేళ్ళులలో సదాశివపల్లె, హౌజింగ్ బోర్డులో పలు ఇళ్ళు ధ్వంసమైనాయని, ఇతర రకాల ఫిర్యాదులు వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విచారణ జరిపి దానిని కొనసాగించే విషయంలో నిర్ణయం తీసుకొంటారని వివరించారు. గడ్డం వివేక్ మాట్లాడుతూ పత్తి సేకరణకు సిసిఐ వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలని దీనితో ఆదిలాబాద్ జిల్లాలోని మార్కెట్ యార్డుల ముందు ట్రాఫిక్‌జామ్ కూడా ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ ప్రాజెక్టు నీళ్ళు రావడంలేదని విశాఖ చారిటేబుల్ ట్రస్టుద్వారానైనా బోర్లు వేయిద్దామని గతంలో భావించామని అయితే బోర్లు బావులు తవ్వకూడదని గత ప్రభుత్వం కఠినచట్టాలు చేసిందని వాటిని సవరించి వేసవి దాహార్తి తీర్చడానికి బోర్ వెల్ వేసే నిర్ణయం తీసుకోవాలని సూచించారు. చెన్నూరు నియోజకవర్గంలో మిషన్ భగీరథ పూర్తిగాఫెయిల్ అయిందని మురికి,వాసనపట్టిన నీరు సరఫరా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఉప్పల్ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రోడ్ కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూ ఫ్లైవోవర్ నిర్మాణం పనులు వేగం పెంచాలని అదేవిధంగా వరంగల్‌వైపు రోడ్డును త్వరగా పునరుద్దణ చేయాలని కోరారు. చొప్పదండి ఎమ్మెల్యే మెతుకు సత్యం లెదర్‌పార్క్ ఏర్పాటు చేయాలని నారాయణపూర్ రిజర్వాయర్ కుడి ఎడుమ కాలువ పనులు లైనింగ్ చేయాలని,కొండగట్టు నల్లగొండ గ్రామాల్లోని దేవాలయాను అభివృద్ధి చేయాలని కోరారు. గంగాధరకు డిగ్రీ కళాశాల ఇవ్వాలని కోరారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పేరులోనే ఉంది కానీ నాగర్‌కర్నూల్ దాటి నీరు కల్వకుర్తికి చేరడంలేదని 178 కోట్లు అప్పుతెచ్చి కట్టినారు కానీ ఒక వ్యక్తికి టేకుచెట్లు తొలగించేందుకు ఆశించిన ఐదలక్షల నష్టపరిహారం ఇవ్వడానికి విముఖత చూపుతూ ప్రాజెక్టును నిలిపివేయడంతో కల్వకుర్తికి నీరు చేరడంలేదని అన్నారు. కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్‌ఘనపూర్ ఎలకుర్తికు 2016లో కేంద్ర మంత్రి మనోహర్ పారేకర్ చేత మంజూరైన సైనిక పాఠశాలను సికిందరాబాద్‌కు తరలించవద్దని దేశంలో 100 కొత్త సైనిక పాఠశాలు కేంద్రం మంజూరు చేసిందని వాటిలో కొత్తగా మరో నాలుగు తెచ్చుకోవాలని స్థలమార్పు వద్దని సూచించారు. కాకతీయుల తోరణం, చార్మినార్‌ను రాష్ట్ర అధికార చిహ్నంను తొలగించడం సరికాదని అన్నారు.
మంత్రి వెంకటరెడ్డి కడియం శ్రీహరికి సమాధానం ఇస్తూ ఇన్ని రోజులు అధికారంలో ఉండి మీ స్నేహపార్టీ నుంచి ఎందుకు ఆ పాఠశాలను ప్రారంభించు కోలేపోయారని ఎదురు ప్రశ్నవేశారు. రామ గుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు సమానపనికి సమాన వేతనం సింగరేణిలో ఇవ్వాలని కోరారు. సిరిసిల్ల జోన్ నుంచి మెదక్‌ను తొలగించాలని సునీతా లక్ష్మారెడ్డి సూచించారు.

# నాగచైతన్యచే 'ఆరంభం' టీజర్ రిలీజ్

మోహన్ భరత్‌న, సుప్రిత సత్యనారాయణ్ , భూషణ్ కళ్యాణ్, రవీంద్ర విజయ్ కీలకపాత్రల్లో నటిస్తున్న చిత్రం ఆరంభం.. ఈసినిమాను ఏవీటి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అభిషేక్ విటి నిర్మిస్తున్నారు. అజయ్ నాగ్.వి దర్శకత్వం వహిస్తున్నారు. ఒక డిఫరెంట్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఆరంభం సినిమా టీజర్‌ను స్టార్ హీరో నాగచైతన్య రిలీజ్ చేశారు. టీజర్ ఇంట్రెస్టింగ్‌గా



ఉందన్న నాగచైతన్య మూవీ టీమ్‌కు ఆల్ ది బెస్ట్ విషెస్ తెలిపారు. అనంతరం నాగచైతన్య మాట్లాడారు.. థ్రిల్లర్, యాక్షన్ ఎలిమెంట్స్‌తో ఆరంభం టీజర్ చాలా ఇంట్రెస్టింగ్‌గాఅన్పించిందనానరు. కొన్నిక్యారెక్టర్స్ లో గ్రే షేడ్స్ ఉన్నాయన్నారు. త్వరలో ఈసినిమాను థియేటర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందు మూవీ టీం ప్లాన్ చేస్తున్నారు.

# 'ఇద్దరికీ కొత్తేగా' ప్రారంభం

కె. హేమచంద్రారెడ్డిని హీరోగా పరిచయం చేస్తూ కృష్ణ క్రియేషన్స్ పతాకంపై కుల్లపరెడ్డి సురేష్‌బాబు స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్నచిత్రం ఇద్రికీ కొత్తేగా.. వసంత పంచమి, ప్రేమికుల రోజును పురస్కరించుకుని తాజాగా ఫిల్మ్‌నగర్ దైవసన్నిధానంలోఘనంగా ప్రారంభోత్సవం జరుపుకుంది. ప్రముఖ నిర్మాత శ్రీనివాసరావు క్లాప్ ఇచ్చారు. సి.కళ్యాణ్ కెమెరా స్విచ్చాన్‌చేశారు.. కెఎల్ దామోదర ప్రసాద్ తొలి సన్నివేశానికి దర్శకత్వం వహించారు.. హైకోర్టు న్యాయమూర్తి శ్వేత,



ప్రసన్నకుమార్, తమ్మారెడ్డి భరద్వాజ , రిటైర్డ్ జడ్జి మాల్యాద్రి, మేక మేనక స్క్రిప్టును దర్శకుడు సురేష్‌బాబుకు అందించారు. ఈసందర్భంగా చదలవాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ, వకాలత్ సినిమాతో హీరోగా మారిన సురేష్‌బాబు ఇపుడు దర్శకత్వం వహిస్తున్న ఈసినిమాలో కె.హేమ చంద్రారెడ్డి హీరోగా లాంచ్ చేస్తున్నారన్నారు.. మా అందరి సపోర్‌న ఆయనకు ఉంటుందన్నారు. కార్యక్రమంలో సి.కళ్యాణ్, కెఎల్ దామోదర ప్రసాద్, తమ్మారెడ్డి భరధ్వాజ, హైకోర్టు న్యాయవాది శేత్వారెడ్డి,కాజా సూర్యనారాయణ, దర్శక, నిర్మాత సురేష్‌బాబు తదితరులు మాట్లాడారు.

# పొట్టేల్... నుంచి పవర్‌ఫుల్ సాంగ్


గ్రామీణ నేపథ్యంలో సాగే సినిమాల్లో ఫ్రెష్‌నెస్, హానెస్టీ ఉంటుంది.. పల్లెటూరి వాతావరణంలో జరిగేసినిమాల్లో ఎమోషన్స్ పండితే అద్భుతాలు సృష్టిస్తాయి.. సాహిత్, మెత్కూరి దర్శకత్వం వహించిన పొట్టేల్ గ్రామీణ నేపథనయంలో కొత్త కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న చిత్రం. ఈసినిమా ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది... మొదటి సింగిల్ నాగిరో



చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.. ఈపాట సినిమాలోని రొమాంటిక్ లేయర్‌ను ఆవిష్కరించింది. మ్యూజికల్ జర్నీలో భాగంగా రెండో సింగిల్ నవ్వరేతో ముందు వచ్చారు మేకర్స్... శేఖర్ చంద్ర సంగీతం అందించారు.. నిషా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిశాంక్‌రెడ్డి కుడితి , ప్రజ్ఞా సన్నిధి క్రియేషన్స్ పై సురేష్‌కుమార్ సడిగే నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో అనన్య నాగళ్ల హీరోయిన్‌గా నటించింది.. మోనిష్ మారుతీ రాజు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

# 'మైరా' లాంటి సినిమా అవసరం: జీయర్‌స్వామి

పద్మశ్రీ ఫీచర్స్ పతాకంపై కన్నడలో తనకంటూ ప్రత్యేక గుర్తింపుతెచ్చుకున్న స్మైల్ శ్రీను దర్శకత్వంలో తెలుగులో డైరెక్టుగా వస్తున్న పాన్ ఇండియా చిత్రం మైరా.. ఈచిత్ర దర్శకుడు స్మైల్‌ఎను పరమహంస పరివ్రాజకాచర్య, ఉభయ వేదాంత నరపవర్తకాచార్య శ్రీశ్రీశ్రీ త్రిదండి వేనాధరామానుజ జీయర్‌స్వామి వారిని కలిసి ఈచిత్రం స్క్రిప్టు పూజ చేయించి స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఈసందర్భంగా జీయర్‌స్వామి మాట్లాడారు.. మైరా లాంటి చిత్రాలు ఇప్పటి



సమాజానికి చాలా అవసరం అని అన్నారు. ప్రకృతికి విరుద్ధంగా జీవిస్తూ, పర్యావరణాన్నిన నాశ నం చేస్తున్న ప్రస్తుత సమాజానికి ఈచిత్రం ఎంతగానో ఉపయోగ పడేసినిమా మైరా అవుతుందని అన్పిస్తోం దన్నారు. ఈచిత్రాన్ని తెలుగు, కన్నడ భాషల్లో మాత్రమేకాకుండా అన్ని భాషల్లో పాన్‌ఇండియా సినిమాగా తియ్యండని, ఇలాంటి మంచి చిత్రానికి నా ఆశీస్సులు, సపోర్ట్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు స్మైల్ శ్రీను మాట్లాడుతూ మేం చేస్తున్న ఈచిత్రానికి తెలుగులో ఒక స్టార్ హీరోయిన్‌తోచేయటానికి ప్లాన్ చేస్తున్నామన్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియ జేస్తామన్నారు.



న్యూ ఫోటో లుక్: రకుల్ ప్రీత్‌సింగ్

# అల్లరి నరేష్ 'ఆ ఒక్కటీ అడక్కు' సంగతులు

అల్లరి ఈజ్ బ్యాక్.అల్లరి నరేష్ తన గత కొనినన సినిమాల్లో కొన్ని సీరియస్ సబ్జెక్టులను ప్రయత్నించి తన బిగ్గెస్ట్ పోర్ట్ కామెడీకి తిరిగి వచ్చారు.. తన 61వ సినిమా కోసం డెబ్యూ డైరెక్టర్ మల్లి అంకంతో చేతులుకలిపారు.. అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రాన్ని చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. భరత్ లక్ష్మీపతి సహనిర్మాత.. శుక్రవారం మేకర్స్ టైటిల్, ఫస్ట్‌లుక్, గ్లింప్స్‌ను విడుదల చేశారు.. అల్లరి నరేష్ తండ్రి ఈవివి



సత్యనారాయణ కెరీర్‌లో ఎపిక్ హిట్‌గా నిలిచిన చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు' ఈ పేరుని ఈ చిత్రానికి టైటిల్‌గా పెట్టారు.. అల్లరి నరేష్ పాత్రను పరిచయం చేయటంతోపాటు సినిమా ప్రమైజ్‌ను గ్లింప్స్ ఆసక్తికరంగా పరిచయం చేసింది.. అల్లరి నరేష్ పాత్ర పేరు గణ, అతని పెళ్లి గురించి కుటుంబసభ్యులు ఇరుగుపొరుగు వారు అడుగుతారు.. టైటిల్‌ను రివీల్ చేస్తూ ఆ ఒక్కటీ అడక్కు.. అని వారికి సమాధానమిచ్చారు.. పెళ్లి అనేది పాన్‌ఇండియా సమస్య అని చెప్తాడు.. అయితే సినిమా తెలుగులో మాత్రమే విడుదల కానుంది.. టైటిల్ లాగే, గ్లింప్స్ హిలేరియస్‌గా నవ్వులు పూయించింద.. ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది.. మార్చి 22న విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు.

# ఇమ్రాన్‌హష్మీ తెరవెనుక షోటైమ్ సిరీస్

ఇమ్రాన్ హష్మీ, మహిమా మక్వానా, మౌనిరాయ్ , రాజీవ్ ఖం డేల్‌వాల్ , శ్రియాశరణ్, విశాల్ వశిష్ట కీలకపాత్రల్లో నటించిన వెబ్‌సిరీస్ షోటైమ్..ధర్మాటిక్ ఎంటర్‌టైన్‌మెంట్‌పై సుమిత్ రాయ్, పోరన్నర్ మిహిర్ దేశాయ్ రూపొందించి, రచించారు.. దీనికి మిహిర్ దేశాయ్ , అర్చిత్ కుమార్ దర్శకత్వం వహించారు. సుమిత్‌రాయ్, మిధున్ గంగోపాధ్యా , లారా చాందిని స్క్రీన్‌ప్లే అందించారు.... జెహాన్ హండా, కరణ్ శ్రీకాంత్ శర్మ సంభాషణలు రాశారు. ఎంతో ఆసక్తిగా




ఎదురుచూస్తున్న సిరీస్ షోటైమ్‌ట్రైలర్‌ను విడుదల చేశారు.. డబ్బు, వ్యాపారం, గ్లామర్, సంబంధాలు, జీవనశైలి బాలీవుడ్‌లో అత్యంత రహస్యంగా ఉంచబడిన అన్ని రహస్యాలను షోటైమ్ మార్చి 8న డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ప్రత్యేకంగా విడుదలకానుంది. కార్యక్రమంలో ధర్మాటిక్ ఎంటర్‌టైన్‌మెంట్ వ్యవస్థాపకుడు, ఎండి కరణ్‌జోహార్ మాట్లాడుతూ, షోటైమ్ అనేది పరిశ్రమలోని అనేక విభిన్నఛాయలను ప్రదర్శించే కార్యక్రమం అన్నారు. కార్యక్రమంలో క్రియేటర్ సుమిత్ రాయ్ తదితరులు మాట్లాడారు.,

# దసరా కానుకగా ఎన్టీఆర్ 'దేవర'

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ తాజా భారీ చిత్రం దేవర.. ఈసినిమాతో ఎన్టీఆర్ మరోసారి మాస్ అవతార్‌లో తన సత్తా చాటటానికి సిద్ధమవుతున్నారు.. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ ఆలీఖాన్ కీలకపాత్రలో నటిస్తున్నారు. దర్శకుడు కొరటాల శివ తెరకెక్కించబోతున్న ఈచిత్రం రెండు భాగాలుగా రూపొందుతోంది.. అందులో తొలిభాగం దేవర పార్ట్ 1 ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 10న విడుదల కానుంది.. దసరా సందర్భంగా దేవర పార్ట్1 అక్టోబర్ 10న తెలుగు, హిందీ,తమిల, కన్నడ, మలయాళ భాషల్లో



విడుదల చేయనున్నారు. ఈమేరకు రిలీజ్ చేసిన పోస్టర్ ఒకటి నెట్టింట్లో అభిమానులను తెగ ఆకట్టుకుంటోంది. ఎన్టీఆర్ పోస్టర్‌ను చూసి పానయన్స్ సంబరపడుతున్నారు.. ఈ పోస్టర్ చూస్తుంటే యాక్షన్ సీక్వెన్స్ హైలెవల్‌లో ఉండబోతోందని తెలుస్తోంది. ఎన్టీఆర్‌ను మరింత మాస్ క్యారెక్టర్‌లో చూపించబోతున్నారని తెలుస్తోంది. ఇదివరకే రిలీజ్ చేసిన దేవర గ్లింప్స్ ఏరేంజ్‌లో ట్రెండ్ అయ్యిందో సోషల్‌మీడియాలో ఎలాంటి రికార్డులు క్రియేట్ చేసిందో తెలిసిందే. ఎన్టీఆర్ టైటిల్‌పాత్రలో నటిస్తున్న దేవర చిత్రంలో ఇంకా ప్రకాష్‌రాజ్, శ్రీకాంత్ తదితరులు నటిస్తున్నారు .నందమూరి కళ్యాణ్‌రామ్ సమర్పణలో ఎన్టీఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్స్ పై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె. ఈచిత్రాన్నినిర్మిస్తున్నారు. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు..

# మైండ్ బ్లోయింగ్ యాక్షన్ సీన్స్...

ఫైటర్ చిత్రం విడుదలైన నెలలోనే స్టార్ హీరో హృతిక్ రోషన్ తన తదుపరి చిత్రం కోసం కసరత్తు స్టార్ట్‌చేశారు.. జనవరి 25న విడుదలైన ఫైటర్ చిత్రం థియేటర్లలో విజయవంతంగా రన్ అవుతున్న సంగతి తెలిసిందే.. హృతిక్ నటించబోయే తదుపరి చిత్రం ఏదో కాదు. ఫ్యాన్స్ ఆసక్తికరంఆ ఎదురుచూస్తున్న వార్ 2.. రీసెంట్ ఇంటర్వ్యూలో సైతం హృతిక్ ఈచిత్రం షూటింగ్ గురించి మాట్లాడారు. అతి త్వరలో వార్ 2 మొదలుకాబోతోంది.. బహుశా నాకు ఊపరి తీసుకునే టైంకూడ ఉండదేమో అని తెలిపారు.. 2019లో విడుదలైన వార్ చిత్రంలో హృతిక్ ఏజెంట్ కబీర్ పాత్రలో అదరగొట్టారు. ఆ మూవీ గురించి ఆడియెన్స్ ఇప్పటికే మాట్లాడుకుంటున్నారు.. హృతిక్, టైగర్ ష్రాఫ్ కలిసి నటించిన ఆ చిత్రం అంతలా ప్రభావం చూపింది.. దీంతో వార్2పై ఆసక్తి పెరిగిపోయింది.. వచ్చే వారమే వార్ 2 షూటింగ్ ప్రారంభం కాబోతున్నట్టు తాజాగా యూనిట్ అధికారికంగా ప్రకటించింది. వార్2లో ఈసారి హృతిక్‌తోపాటు యంగ్ టైగర్ ఎన్టీఆర్ కూడ



నటిస్తున్నారు అని చెప్పగానే అంచనాలు తారస్థాయికి చేరారు. ఈ స్పై యూనివర్స్‌లో తారక్ భాగం కాబోతుండటం ఆసక్తిగా మారింది.. యష్ రాజ్ ఫిలిమ్స్ స్పైయూనివర్స్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని దర్శకఉడు ఆయాన్ ముఖర్జీ రూపొందిస్తున్నారు. ఈచిత్రంలో హృతిక్ రోషన్‌ను మరింత కొతనగా చూపించబోతున్నట్టు తెలిసింది. హృతిక్ ఫిబ్రవరి 23న ఉంచి వార్ 2 షూటింగ్‌లో జాయిన్ అవుతారు.. ఈ ఫస్ట్‌షెడ్యూల్‌లో దర్శకుడు ఆయాన్ ముఖర్జీ, హృతిక్‌రోషన్ ఇంట్రడక్షన్ సీన్‌ను రెండువారాల పాటు చిత్రీకరించబోతున్నారు. ఆడియెన్స్ కి గూస్ బంప్స్ తెప్పించే విధంగా మైండ్ బ్లోయింగ్ యాక్షన్‌తో హృతిక్ ఇంట్రడక్షన్ ఉండబోతోందని తెలిసింది.. గత రెండు వారాల నుంచి హృతిక్ వార్ 2 చిత్రం కోసం పర్ఫెక్ట్ బాడీ షేప్ పొందేందుకు జిమ్‌లో కష్టపడుతున్నారు. ఆ సమయంలోనే హృతిక్ గాయపడ్డారు. ప్రస్తుతం హృతిక్ కోలుకుంటున్నారు. వచ్చేవారం షూటింగ్ కోసం రంగంలోకి దిగబోతున్నట్టు యూనిట్ తెలిసింది.. ఈచిత్రం డార్క్ థీమ్‌లో ఇండియన్ స్క్రీన్‌పై నెవర్ బిఫోర్ యాక్షన్ ఫీస్ట్ అందించబోతునన్నట్టు తెలుస్తోంది.

# 'డర్టీఫెలో' సాంగ్ రిలీజ్

శ్రీమతి గూడూరు భద్రకాళీ సమర్పణలో రాజ్ ఇండియా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై శాంతి చంద్ర, దీపిక సింగ్, మిస్ ఇండియా 2023 సిమ్రితి, హీరోహీరోయిన్లుగా ఆడారి మూర్తి సాయి దర్శకత్వంలో జిఎస్‌బాబు నిర్మించిన చిత్రం డర్టీఫెలో.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకని, రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఈసినిమాలోని సందేవేల పాటను ప్రముఖ దర్శకుడు సాయిరాజేష్ రిలీజ్ చేశారు.. ఈకార్యక్రమంలో తెలుగు దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, చిత్రం హీరోశాంతి చంద్ర, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, నా మిత్రుడు శాంతి చంద్ర




నటించిన డర్టీఫెలో సినిమాలో సందెవేళ సాంగ్ బాగుందన్నారు.. సినిమా రిలీజ్ అయ్యి మంచి హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరో శాంతి చంద్ర మాట్లాడుతూ, త్వరలో ఈచిత్రం రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామన్నారు.

# బ్యాగ్ కొనాలా?



ఒకప్పుడు హ్యాండ్‌బ్యాగ్ అలంకారమే కావొచ్చు. కానీ, ఇప్పుడు మహిళల అవసరం, సౌకర్యం, స్టైల్.. ఇలా చాలానే చెప్పొచ్చు. మరి అంతటి ముఖ్యమైన వస్తువుని ఎంచుకునేటప్పుడు జాగ్రత్తలు పాటించకపోతే ఎలా? అందుకోసమే మీకీ చిట్కాలు.

✪ మీరెందుకునే బ్యాగు ఏ అవసరాలకు తగ్గట్లు తీసుకుంటున్నారో స్పష్టత ఉండాలి. సర్దుకోవాల్సిన వస్తువులను బట్టి పరిమాణాన్ని ఎంచుకోవాలి. అది మన శరీరాకృతికి నప్పేలానూ ఉండాలి. అంటే ఉదాహరణకు పొట్టిగా ఉన్నవారికి పెద్ద బ్యాగులు అంతగా నప్పవు. సన్నగా, పొడవుగా ఉండి ఉదాహరణకు పొట్టిగా ఉన్నవారికి మాత్రం కాస్త పొట్టిబ్యాగులు నప్పుతాయి. ఇలా ఎవరికి ఏం బాగుంటాయో సరి చూసుకుని కొనుక్కోవాలి.

✪ బ్యాగు కంటికింపుగానే కనిపించడమే కాదు నాణ్యంగా ఉండాలి. సౌకర్యాన్నివ్వాలి. లేదంటే మీరెంత ఇష్టంగా కొనుక్కున్నా అది మన్నికగా ఉండదు. ముఖ్యంగా ఉంచాలి. సౌకర్యాన్నివ్వాలి. లేదంటే మీరెంత ఇష్టంగా కొనుక్కున్నా అది మన్నికగా ఉండదు. ముఖ్యంగా నిత్యం వాడేవి బరువునీ, ఒత్తిడినీ తట్టుకుంటాయో లేదో ఒకటికి రెండు సార్లు గమనించుకోవాలి. ఇందుకోసం జిప్‌లూ, హ్యాండిల్ ఒకటికి రెండు సార్లు పరీక్షించుకోవాలి. లోపలి లైనింగ్ వాటర్‌ప్రూఫ్ అయి ఉంటే మరీ మంచిది.

✪. టీనేజర్స్ బోల్డ్ కలర్స్ ఎంచుకోవచ్చు. బ్యాక్‌ప్యాక్‌లు, స్లింగ్ బ్యాగుల ట్రెండ్ ఏ మాత్రం తగ్గడం లేదు. కాలేజీ యువత పేస్టల్ కలర్స్‌లో ఫ్లోరల్, ఆబ్‌స్ట్రాక్ట్ ప్రింట్లలో వీటిని తీసుకోవచ్చు. బ్లాక్ , బ్రౌన్ నేవీ, గ్రే వంటి రంగులు విమెన్ ప్రొఫెషనల్స్‌కి సూటవుతాయి. పార్టీవేర్‌గా అయితే, మీరు వేసుకున్న దుస్తులు, వెళ్లే వేడుక థీమ్ ఆధారంగా ఎంచుకుంటే బాగుంటుంది. □

# రాజకీయాల్లో నిజాయితీ అవసరం..



**నాన్నా.. నేను పెద్దయ్యాక రాజకీయాల్లోకి వెళ్తా ఐదో తరగతి చదువుతున్న ఆ చిన్నారి మాటలకి అమ్మానాన్నలు సంతోషించలేదు సరికదా, మౌనంగా ఉండిపోయారు. అలా ఎందుకు ఉండిపోయారో తర్వాతి కాలంలో ఆ అమ్మాయికి తెలిగ్గానే అర్థమైంది.** కానీ యువత, ముఖ్యంగా అమ్మాయిలు రాజకీయాల్లోకి రావాలంటే మార్పు రావాలన్న ఉద్దేశంతో ఇండియన్ స్కూల్ ఆఫ్ డెమోక్రసీ'ని స్థాపించి దేశవ్యాప్తంగా రాజకీయ నాయకులకు పాఠాలు నేర్పుతున్నారు హేమాక్షి మేఘాని.. మీ రోల్ మోడల్ ఎవరు? .. అని ఓ అమ్మాయినో, అబ్బాయినో అడిగి చూడండి. వెంటనే నచ్చిన హీరో పేరో, క్రికెటర్ పేరో.. ఇంకా అడిగితే ఓ వ్యాపారవేత్త పేరోన చెబుతారు. రాజకీయ నాయకుల పేర్లు ఎందుకు చెప్పరు? కారణం వాళ్లకి నాయకులు రోల్ మోడల్‌గా ఉండటం లేదు. కాబట్టి. 2016లో ఓ సర్వే చేస్తే.. 18శాతం మంది యువత మాత్రమే కాస్త పాలిటిక్స్ అంటే ఆసక్తి ఉన్నట్టుగా చెప్పుకొచ్చారు. ఈ పరిస్థితిలో మార్పు రావాలనే ఐఎస్‌డి (ఇండియన్ స్కూల్ ఆఫ్ డెమోక్రసీ)ని స్థాపించా అంటారు హేమాక్షి. ఆమె స్వస్థలం గుజరాత్. పేదపిల్లలకు నాణ్యమైన చదువుని అందించాలన్న లక్ష్యంతో టీచ్‌ఫర్ ఇండియా కార్యకర్తగా ముంబయిలో రెండేళ్లపాటు పనిచేశారు. అయినా చిన్నప్పుడు తను ఇష్టపడ్డ రాజకీయాలని మానరతం మరచిపోలేక పోయారు. దాంతో కొందరు రాజకీయ వ్యూహకర్తలతోనూ కలిసి పనిచేశారు. బంగ్లాదేశ్, ఒడిశాలో.. విద్యాభివృద్ధికోసం పనిచేశారు. వరల్డ్ బ్యాంక్ గ్రాడ్యుయేట్ స్కాలర్‌షిప్‌ని అందుకుని.. హార్వర్డ్ కెనడీ స్కూల్ నుంచి పబ్లిక్ పాలసీలో పిజి చేశారు. అక్కడి పాఠాలు ఆమె జీవితాన్ని మలుపు తిప్పాయి.

**అందుకే ఆ బడి..** హార్వర్డ్ కెనడీ స్కూల్లో చదువుకున్న అనుభవం ఎన్నో విలువైన పాఠాలు నేర్పింది. ముఖ్యంగా 'ఓవల్ ఆఫీస్' అనే ప్రోగ్రామ్‌లో భాగంగా.. ఎంపిక చేసిన విద్యార్థినులకు నాయకత్వ శిక్షణ ఇస్తారక్కడ. అలా శిక్షణ అందుకున్న వారిలో నేనూ ఉన్నా. అనేక దేశాల మాజీ దేశాధ్యక్షులు.. తమ అనుభవాలు పంచుకుంటారక్కడ. అవన్నీ విన్నాక నాలో అనేక ప్రశ్నలు రేకెత్తాయి. మన దేశ రాజకీయాల్లో ఎంతమంది మహిళలు, యువత ప్రాతినిధ్యం వహిస్తున్నారు అని ఆలోచిస్తే.. చాలా తక్కువమంది కనిపించారు. ఈ పరిస్థితిలో మార్పు తీసుకురాలనే స్నేహితుడు ప్రఖార్‌భర్తియాతో కలిసి 2018లో ఢిల్లీలో ఐఎస్‌డి స్థాపించా. గ్రామీణ యువత, మహిళలు, చదువుకున్నవారు. నిజాయతీపరులను రాజకీయాల్లో భాగం చేయాలనుకున్నాం. న్యాయవాదులని తయారుచేయడానికి 'లా'స్కూళ్లు.. వ్యాపారవేత్తలని ప్రోత్సహించేందుకు ఇంక్యుబేటర్లు ఉన్నట్టుగా.. దీన్ని పొలిటికల్ ఇంక్యుబేటర్ అనుకోవచ్చు. కొత్తవారే కాదు ఇప్పటికే రాజకీయాల్లో ఉన్నవారూ ఈ శిక్షణ అందుకోవచ్చు అంటారు హేమాక్షి. ఈ స్కూల్ నుంచి డెమోక్రసీ ఎక్స్‌ప్రెస్, షీ రిప్రజెంట్స్, ది గుడ్ పొలిటీషియన్ వంటి కోర్సులని అందిస్తున్నారు. ఇప్పటి వరకూ 200 మందికిపైగా శిక్షణ తీసుకున్నారు.



**అన్ని మతాలు.. అన్ని ప్రాంతాలూ...**
దేశంలోని పదిహేను పార్టీలకు చెందిన వ్యక్తులు ఇక్కడ పాఠాలు నేర్చుకుంటున్నారు. వాళ్లంతా విభిన్న మతాలు, ప్రాంతాలకు చెందిన వాళ్లు, ఆనందీబెన్, కనిమొళి, మేధాపాట్కర్, ప్రవీణ్‌కుమార్ వంటివారు ఇక్కడ పాఠాలు చెప్పినవాళ్లలో ఉన్నారు. మా పూర్వ విద్యార్థుల్లో కొందరు స్థానిక ఎన్నికల్లో పాల్గొంటున్నారు. వాళ్ల ఓటు కోసం ఏదో ఇస్తామని మభ్యపెట్టరు. ప్రజల్లో ఆలోచనని రేకెత్తిస్తారు. క్షేత్రస్థాయిలో పనిచేసే మహిళా రైతులు, గ్రామీణ విద్యార్థులకు ప్రాధాన్యమిస్తున్నాం. వారంతా రేపటి ప్రజాస్వామ్య విలువల్ని బతికించాలన్నదే మా కల. మా పాఠాలు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌ల్లోనూ సాగుతాయి అనే హేమాక్షి ఈ బడి నిర్వహణకు కావాల్సిన నిధులను క్రౌడ్‌ఫండింగ్ ద్వారా సేకరిస్తున్నారు. □

# అజరక్ కొత్త ట్రెండ్

అజరక్ ప్రింట్ .. ఫ్యాషన్ ర్యాంపుల నుంచి సెలెబ్రిటీ వార్డ్‌రోబ్స్ వరకూ ప్రస్తుతం అందరి స్టైల్ ఛార్ట్‌ల్లోనూ దీనిదే హంగామా! ఇది బ్లాక్ ప్రింట్లలో ఒక రకం. అరబిక్ భాష నుంచి పుట్టుకొచ్చిన అజరక్ అనే పదానికి బ్లూ లేదా ఇండిగో అని అర్థం. అందుకేనేమో మొదట్లో ఎక్కువగా ఈ రంగుతో చేసిన ప్రింట్లే కనిపించేవట. కానీ, ఇప్పుడేమో అని వర్ణాల్లోనూ ముద్రిస్తున్నారు. చేత్తో చెక్కిన వివిధ రకాల డిజైనర్ ఉడెన్ బ్లాకులను కలర్స్‌లో ముంచి వస్త్రాలపై అద్ది ఈ ప్రింట్‌ని రూపొందిస్తారు. ఈ అజరక్ ప్రింట్ సిల్క్, కాటన్ ఫ్యాబ్రిక్‌లు రెండింటి మీదా చక్కగా ఒదిగిపోతుంది. పురాతన చేతి కళల్లో ఒకటైన ఇది ఈ మధ్య కొత్త సొగసులద్దుకుని సందడి చేస్తోంది. ఈ ప్రింట్ ట్రెండింగ్‌లోకి వచ్చేసింది. కాలేజీ అమ్మాయిల కలెక్షన్లలోనూ ప్రత్యేక స్థానం సంపాదించుకుంటోంది. అందుకే, సింపుల్‌గా, స్టైల్‌గానూ కనిపించే ఈ ప్రింట్లను సంప్రదాయ వస్త్రాలకే ఎందుకు పరిమితం చేయాలనుకున్నారేమో చీరలతో పాటు కఫ్తాన్‌లూ, పలాజోల వంటి ఆధునిక ఫ్యూజన్ డ్రెస్సులకూ అద్దేస్తున్నారు డిజైనర్లు. దీన్ని సింగిల్ పీస్‌గానైనా లేదా వేరే వాటితో జత చేసినా.. కట్టుకున్న వారికి అందాన్నీ, హుందాతనాన్నీ తెచ్చి పెడుతుంది.
వాటికోసం మనమూ చూసేద్దామా!








# ప్రయాణంలో సమస్యలా?

కొందరు ప్రయాణాలు చేయడం అంటేనే హడలెత్తిపోతుంటారు. దీనికి కారణం మోషన్ సిక్‌నెస్, బస్సు, కారు, రైలు ఇలా దేనిలో ప్రయాణిస్తున్నా వాంతులు, వికారం, తల తిప్పటం వంటి సమస్యలు ఇబ్బంది పెడుతుంటాయి. దీన్నుంచి బయట పడాలంటే ఈ చిట్కాలు చూసేయండి.

○ **అల్లంతో :** ఇది వికారం, వాంతులు వంటి లక్షణాలు నుంచి ఉపశమనం కలిగిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ప్రయాణాలు చేసేటప్పుడు అల్లం క్యాండీలను తీసుకొని నోట్లో వేసుకుని చప్పరిస్తూ ఉండండి. సమస్య తగ్గుతుంది.

○ ఇందులో ఉండే ఆమ్లాలు జీర్ణక్రియను మెరుగు పరుస్తాయి. ప్రయాణం చేసేటప్పుడు పుదీనా ఆకుల వాసన చూడడం లేదా టీ తాగటం వంటివి చేయండి. ఇవి అజీర్తి, ఉబ్బరం వంటి సమస్యలకు చెక్ పెట్టి వికారాన్ని తగ్గిస్తాయి.

**యాలకులు :** వీటిలో అజీర్తి, ఉబ్బరం, వికారం వంటివాటి నుంచి ఉపశమనం ఇచ్చే లక్షణాలు ఉంటాయి. వీటిని వాసన చూడటం, నమలడం వల్ల ఉపశమనం కలుగుతుంది. అలానే త్రిఫలాలు అంటే ఉసిరి, తానికాయ, కరక్కాయలను చూర్ణంగా చేసి తీసుకున్నా లేదా చప్పరించినా చాలు. ఈ లక్షణాలు తగ్గుతాయి. అలానే ప్రయాణానికి ముందు కడుపు నిండా తినొద్దు. వేపుళ్లు, మసాలా, నూనె, పుల్లా పదార్థాల జోలికి అసలు వెళ్లొద్దు. వీటి ద్వారా ఇంకాస్త వికారం పుడుతుంది. దాంతోపాటు ఒంట్లో నీటి శాతం తగ్గకుండా చూసుకోవటమూ తప్పనిసరి. □



చెలి చిట్కా

బఠానీలను ఎనిమిది గంటల పాటు నానబెడితే రెండు రెట్లు విటమిన్లు పెరుగుతాయి. □

# పిల్లల్లో రుమాటిక్ ఫీవర్

ఆరోగ్య భాగ్యం




డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

ఇది దేహ రక్షణ వ్యవస్థకు సంక్రమించే అనారోగ్యాలలో అతి ముఖ్యమైనదీ. దీన్నే కీళ్లవాత జ్వరం, ఆటోఇమ్యూన్‌డిసీజ్ అని అంటారు. ఇది శరీరంలో కనెక్టివ్ కణజాలం వున్న కీళ్ళు, చర్మం, గుండె, రక్తనాళాలు, నర్వస్ సిస్టమ్, మరియు మెదడును ఎఫెక్ట్ చేసే కాంప్లెక్స్ డిసీజ్. దీన్ని 5వ శతాబ్దంలో హిపోక్రాటిస్ గుర్తించడమైనది.

ఇది 5-15 సంవత్సరాల పిల్లల్లో కన్పించే కీళ్ళవాత జ్వరం. ప్రతి సంవత్సరం 325,000 మంది పిల్లల్లో సంభవిస్తుంది. ప్రస్తుతం 33.4 మిలియన్ మందికి రుమాటిక్ గుండె జబ్బులున్నాయి. స్ట్రెప్టోకాకస్ గ్రూప్‌కి చెందిన బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ (జిఎఎస్) వల్ల పిల్లల్లో స్ట్రెప్ థ్రోట్ (గొంతు నొప్పి), స్కార్లెట్ ఫీవర్, ఇంపెటెగో, సెల్యులైటిస్ వంటి చర్మవ్యాధులు వస్తాయి. దీన్నే స్ట్రెప్ బాక్టీరియా అంటారు. గొంతులో చర్మంలో వచ్చే స్ట్రెప్టోకాకస్ బాక్టీరియా ఇన్ఫెక్షన్‌కు సరిగా చికిత్స చేయకపోవడం వల్ల, అసలు చికిత్స చేయించుకోకపోవడం వల్ల పిల్లలకి దాపురించే ఉపనరదవ వ్యాధే రుమాటిక్ ఫీవర్. ఇది 1% బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ వల్ల వచ్చే కాంప్లికేషన్. ఇది స్ట్రెప్ బాక్టీరియా ఆటో ఇమ్యూన్ రియాక్షన్ ఇది ఒక వ్యక్తి యొక్క రోగ నిరోధక ప్రతిస్పందన కారణంగా ఉంటుంది. ఇది పెద్దవారిలోరాదు. ఇది అంటూవ్యాధి కాదు.కాని స్కార్లెట్ ఫీవర్ గొంతునొప్పి అంటు వ్యాధులు ఇవి దగ్గడం, తుమ్మడం వల్ల, శ్వాస ద్వారా, రోగికి సన్నిహితంగా ఉన్నప్పుడు వస్తుంది.

**వ్యాధి లక్షణాలు :** ఇన్ఫెక్షన్ సోకిన 1-5 వారాల తర్వాత వ్యాధిలక్షణాలు కన్పిస్తాయి. 100-163 ఎఫ్ వరకు ఉన్నట్టుండి జ్వరం వస్తుంది. మోకాళ్ళు, మడమలు, మోచేయి, మణికట్టు వంటి పెద్ద కీళ్ళు ఎర్రగా వాచి, ముట్టుకున్న నొప్పిగా, వెచ్చగా ఉంటాయి. ఏ పాటి తాకిడి కూడా భరించలేరు. ఒక కీలు వాచి, దాని వాపు తగ్గిపోయి రెండవ కీలులో బాధ మొదలవుతుంది. దీన్నే ఫ్లిట్టింగ్ ఆర్థ్రయిటిస్ అంటారు. దద్దుర్లు, నిస్సత్తువ, అలసట, ముక్కు నుండి రక్తం కావడం, మోకాలు, మోచేతులు, వెన్నముక ప్రాంతంలోని చర్మం క్రింద చిన్న చిన్న నొప్పి లేనట్టి బుడిపెలుంటాయి. తలనొప్పి, ఎర్రగా ఉబ్బినట్లుండే టాన్సిల్స్ వాపు ఉంటుంది. అషిలిపై ఎర్రటి రాష్ ఉంటుంది. మెడలోని లింఫ్ గ్రంధుల వాపు, వికారం, కడుపునొప్పి, వాంతులు, ఆకలి లేక పోవడం, బరువు తగ్గడం, కాళ్ళు, ముఖంలో అసంకల్పిత కదలికలు, జర్క్స్ ఉంటాయి. దీన్నే స్వీడన్‌హోమ్ కొరియా అని అంటారు. కొంత మందిలో ఉన్నట్టుండి నవ్వడం, ఏడ్వడం వంటి బిహేవియర్ ప్రాబ్లమ్స్ ఉంటాయి. ఈ లక్షణాలు ఎకునకవగా అక్యూట్ రూమాటిక్ ఫీవర్‌లో ఉంటాయి.



ఛీతీలో నొప్పి, పడుకున్న శ్వాస తీసుకోలేకపోవడం, అబ్‌నార్మల్ హార్ట్ బీట్స్, అబ్‌నార్మల్ రిథమ్స్, గుండె దడ, మర్‌మర్స్, గుండె కవాటలోపాలుంటాయి. రుమాటిక్ గుండె జబ్బులు. రుమాటిక్ ఫీవర్ ఒకసారి కాని , కంటిన్యూగాక 5-10 సంవత్సరాలు వచ్చినపుడు గుండె, రక్తనాళాలు దెబ్బతినడం 25-40 సంవత్సరాలునన పెద్ద వారిలో కన్పించడం వల్ల దీన్ని రూమాటిక్ హార్ట్ డిసీజ్ అని అంటారు. □

# మెడను మెరిపిద్దాం !

వాతావరణ కాలుష్యం, సరైన శ్రద్ధ చూపించకపోవడం, దీర్ఘకాలిక అనారోగ్యాలతో మెడ చుట్టూ నల్లగా మారుతుంది. దీనికి ఈ ఇంటి చిట్కాలు కొంతవరకూ పరిష్కారం చూపిస్తాయి.

మెడ చుట్టూ ఉండే చర్మాన్ని మెరిపించేందుకు బేకింగ్ సోడా వాడొచ్చు. ఇది స్కిన్ క్లెన్సర్‌గా పనిచేస్తుంది. ఇందుకోసం మూడు చెంచాల బేకింగ్ సోడాలో కొన్ని నీళ్ల కలిపి పేస్ట్‌లా చేయాలి. ఈ మిశ్రమాన్ని మెడకు రాసి 20 నిమిషాలు ఆరనిచ్చి కడిగేస్తే సరి. ఇలా వారానికి రెండు మూడు సార్లైనా చేస్తే క్రమంగా సమస్య అదుపులోకి వస్తుంది.

✦ చర్మంలో పిహెచ్ స్థాయులు తక్కువగా ఉన్నా ఇలా నల్లగా మారుతుంది. ఇలాంటప్పుడు రెండు చెంచాల ఆపిల్ సిడార్ వెనిగర్‌కు కొన్ని నీళ్ల కలిపి మెడ చుట్టూ రాసుకోవాలి. ఆపై అరగంట ఆరనిచ్చి చల్లటి నీళ్లతో కడిగేయాలి. ఇది చర్మంపైనున్న మృతకణాలను, నలుపు ఛాయానూ దూరం చేసి సహజ కాంతిని తెచ్చిపెడుతుంది. ✦ పావుకప్పు బంగాళదుంప రసాన్ని సమస్య ఉన్న చోట రాసి ఆరనివ్వాలి. ఓ ఇరవై నిమిషాలు ఆగి గోరువెచ్చని నీళ్లతో కడిగేయాలి. ఈ దుంపలో బ్లీచింగ్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. దీంతో అక్కడి నలుపు క్రమంగా పోతుంది. □

# అలవేలుమంగ

కోరిన వెంటనే మరాలిచ్చే పద్మావతీ దేవిని ఏమని పొగడుదుమే ఇక నిను ఆమని 'సొబగులఅలమేల్మంగ' అంటారు. అన్నమయ్య. అంతేకాక పరమాత్ముడైన అహరిపట్టపురాణివి నీవు అంటూ, భక్తులు వేడిన వెంటనే వచ్చేసే, వెన్నెల బొమ్మగా అమ్మవారిని వర్ణిస్తారు. మరో ఆసక్తికర అంశం ఏమొటంటే ఏడుకొండలవాడు కొండ దిగి, దేవేరి చెంతకు చేరినపుడు తమ మొరలేవీ ఆ వెంకటేశుడు సరిగా వినడం లేదని, మేముకరుణపొందడానికి కలవారి మికామా! మరికరుణామయుడని ఆయనకి ఆ బిరుదుఎందుకని సూటిగా, అడిగే అలిమేలు మంగమ్మ భక్తులు. ఆమెకు వెంకన్నబాబుపై ఫిర్యాదులు కూడా చేస్తూ ఉండటం, మనం చూస్తూ ఉంటాము. దయామయి అయిన ఆదేవి, పుణ్యపుష్కరిణి కలిగి ఉండి, కన్నుపండువుగా కనపడుతూ, నిత్యకుంకుమ పూజలు, కల్యాణోత్సవాలతో తన వద్దకు వచ్చేవారికి శుభ ఫలాలు, ఆశీర్వాదాలు ఇచ్చే, పద్మావతీదేవి అందరికీ ఆరాధ్యదేవత. బ్రహ్మాండనాయకుడి బ్రహోత్సవాలు తిరుమలలో, శ్రీ వేంకటేశ్వరుడికి జరుపబడే విధానం మాదిరిగా, పవిత్రకార్తీక బ్రహోత్సఆలు, అలివేలుమంగా పురవాసినిఐన పద్మావతీదేవికి, కూడా వైభవంగా నిర్వహింపడం, నవరాత్రి పూజలు జరగడం ఆటపాటలు, కోలాటాల, సందడితో, భక్తజన సందోహంతో, ఆలయప్రాంగణం విద్యుద్దీపకాంతులతో, విరాజల్లుతూ, శోభాయమానంగా వెన్నెలలు వెదజల్లుతుంది. ఎన్నోమహిమలు కలిగిన మహాలక్ష్మి మహిలో అవతరించిన మహాశక్తి మూర్తి. కోటివరాలిచ్చే కొంగుబంగారం అంటే అలవేలుమంగమ్మ. సాక్షాత్తు కలియుగ దైవం అయిన వెంకటేశ్వరుని అర్ధాంగి.

**- యం.వి.రమణకుమారి.**

ఆధ్యాత్మికం

# ఔషధాల వేప వాడేద్దామా !

**అందరికీఅందుబాటులో ఉండే వేపకు ఔషద గుణాలెన్నో ఉన్నాయన్న సంగతి మనందరికీ తెలిసిందే. మరి ఆ ప్రయోజనాలు మనకూ అందాలంటే.. దాన్ని ఎలా వాడాలో తెలియాలి.**

✦ వేప సహజ కీటక, క్రిమి నివారిణి నల్లులు, చెదపురుగులు వంటి



మంచానికి పడితే కాస్తంత వేపనూనెను దూదితో అద్ది మూలల్లో రాస్తే పోతాయి. అలానే వంటింట్లోనే వచ్చే బొద్దింకలను అడ్డుకునే శక్తి వేపకుంది. నాలుగైదు వెల్లుల్లి రెబ్బలకు ఈ నూనె చేర్చి మెత్తగా చేయండి. ఇప్పుడీ ముద్దను సింకు రంధ్రాలు, గ్యాస్, భోజనాలు బల్లలు చెక్క, కిగితం సామగ్రి ఉన్న చోట పెడితే సరి. వాటి బెడద తప్పుతుంది.


✦. కొందరిని దోమలెక్కువగా కుడుతుంటాయి. ఇలాంటివారు ధరుఇంచే దుస్తుల అంచులకు కాస్త వేపనూనె రాసుకుంటే.. అవి మీ దరికి చేరకుండా ఉంటాయి. లేదంటే కప్పు కొబ్బరినూనెలో రెండు చుక్కలు కలిపి ఒంటికి రాసుకుంటే పన్నెండు గంటల పాటు మీ దరిదాపులకూ రావు.

✦ మొక్కలకు చీడపీడలు పడితే.. లీటరు నీటిలో చెంచా వేపనూనె కలిపి పిచికారీ చేయాలి. ఇలా కనీసం పదిహేను రోజులకోసారైనా చేస్తుంటే సమస్య దూరమవుతుంది. ✦ వేపాకులను పొడి చేసి ఓ వస్త్రంలో మూటకట్టి దుస్తుల బీరువాలో ఉంచితే సిల్వర్‌ఫిష్, చెదపురుగులు చేరవు.

✦. కొబ్బరినూనెలో చెంచా వేపనూనె కలిపిన మిశ్రమంలో మెతనతని వస్త్రాన్ని ముంచి.. చెక్క ఫర్నిచర్‌కు రాయండి. ఇలా చేస్తే తేమ వల్ల అవి పాడవకుండా రక్షణ లభిస్తుంది. సహజమెరుపూ వస్తుంది.

✦. పిల్లలకు పేలు పట్టినా, పెద్దలకు పాదాలు ఒరుసుకునానే పావు కప్పు కొబ్బరినూనెలో రెండు చుక్కల వేప నూనె కలిపి రాస్తే సరి. ఈ ఇబ్బందులు త్వరగా తగ్గుముఖం పడతాయి. □

# క్యారెట్ ఉప్మా



**కావల్సినవి :.** బొంబాయి రవ్వ - ఒక కప్పు, టొమాటో ముక్కలు - పావు కప్పు, క్యారట్ తరుగు-పావు కప్పు, ఉల్లిపా తరుగు-అరకప్పు, బఠాణీ-అరకప్పు (నానబెట్టుకోవాలి), పచ్చిమిర్చి-1, అల్లం తరుగు-కొద్దిగా, కరివేపాకు-ఒకరెబ్బ, కొత్తిమీర తరుగు -కొద్దిగా, జీడి పప్పు-గుప్పెడు (నేతిలో వేయించాలి), ఆవాలు, శనగపప్పు, మినపప్పు, జీలకర్ర-1 టీ స్పూన్ చొప్పున, పసుపు-అర టీస్పూన్, ఉప్పు-తగినంత, నూనె-2 టేబుల్ స్పూన్లు, నెయ్యి-సరిపడా, నీళ్లు-3 కప్పులు.

**తయారీ విధానమిలా:** ముందుగా చిన్న సెగ మీద.. రవ్వను నేతిలో దోరగా వేయించి తీసి పక్కన పెట్టుకోవాలి. అనంతరం అదే కళాయిలో టేబుల్ స్పూన్ల నూనె వేసుకుని.. తాలింపు సామాన్లు వేసుకుని ఆ వెనుకే ఉల్లిపాయ ముక్కలూ వేసి వేయించుకోవాలి. అనంతరం టొమాటో ముక్కలు, కార్యట్ తరుగు, ఆ తర్వాత బఠాణీలు వేసి మగ్గనివ్వాలి. కరివేపాకు వేసుకుని వేగిన తర్వాత పసుపు వేసుకుని మరోసారి గరిటెతో తిప్పాలి. క్యారట్ ముక్క 80 శాతం ఉడికిన తర్వాత నీళ్ల పోసుకుని.. ఎసరు మరగనివ్వాలి. అనంతరం రవ్వ వేసుకుంటూ ఉండలు కాకుండా గరిటెతో తిప్పుతూ ఉండాలి. దగ్గరపడే సమయంలో కొత్తిమీర తురుము, జీడిపప్పు, మిగిలిన నెయ్యి వేసుకుని బాగా కలిపి.. స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. □

# 238 పరుగులు వెనకబడిన ఇంగ్లండ్

## మూడో టెస్టు రెండోరోజు మెత్తబడిన భారత్



**రాజ్‌కోట్:** భారత్ ఇంగ్లండ్ జట్లమధ్య జరుగుతున్న మూడో టెస్టులో అశ్విన్‌చేసిన పని భారత్‌కు ఐదు పరుగులు పెనాల్టీ విధించేందుకు దోహంచేసింది. ఫీల్డ్ అంపైర్ తన నిర్ణయం ప్రకటించడంతో ఇంగ్లండ్ జట్టు మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్‌ను 5/0తో ప్రారంభించింది. మూడో టెస్టులో ఇంగ్లండ్ దూకుడు పెంచింది. రెండోరోజు ఆటముగిసేసరికి పర్యాటక జట్టు తమ తొలి ఇన్నింగ్స్‌లో రెండు వికెట్ల నష్టానికి 207 పరుగులుచేసింది. క్రీజులో బెన్‌డకెట్ 133.జోరూట్ తొమ్మిది పరుగులతో ఉన్నారు. ఇంగ్లండ్ బ్యాటర్లు ఓలీపోప్ 39, జాక్‌క్రాలే 15 పరుగులుచేసారు. భారత బౌలర్లలో సిరాజ్, అశ్విన్ చెరోవికెట్‌తీసారు. క్రాలేను ఔట్‌చేసిన అశ్విన్ టెస్టుల్లో 500వ వికెట్ తీసిన తొమ్మిదో బౌలర్‌గా అవతరించాడు. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 445 పరుగులకు ఆలౌట్ అయింది. దీనితో ఇంగ్లండ్ 238 పరుగులు మాత్రమే వెనకబడింది. భారత్‌కు పెనాల్టీ ఐదు పరుగులు పడటంతో ఇంగ్లండ్‌ఇన్నింగ్స్‌ను 5/0తోప్రారంభించింది. తొలి మూడు ఓవర్లలోనే ఆచితూచి ఆడిన ఇంగ్లండ్ ఓపెనర్లు దూకుడు పెంచారు. బెన్‌డకెట్ అయితే విరుచుకుపడ్డాడు. బజ్‌బాల్‌క్రికెట్‌ను మరోసారిచూపించాడు. కేవలం 39 బంతుల్లోనే అర్ధశతకం, 88 బంతుల్లోనే సెంచరీలు చేసాడు.

మరోవైపు తన సహజ ఆటతీరుకు విరుద్ధంగ ఆజాక్‌క్రాలే నెమ్మదిగా ఆడాడు. తొలి వికెట్‌కు వీరిద్దరూ 89 పరుగులుజోడించారు. క్రాలే ఔట్ అయినప్పటికీ ఓలీపోప్‌తో కలిసి రెండో వికెట్‌కు డకెట్ 93 పరుగుల భాగస్వామ్యం నిర్మించాడు. పోప్‌ను సిరాజ్ ఎల్బీగా వికెట్లముందు దొరకబుచ్చు కున్నాడు. బుమ్రా కుల్దీప్‌యాదవ్, జడేజా పెద్దగాప్రభావంచూపించలేకపోయారు. మూడో రోజు తొలిసెషన్‌లో త్వరగా వికెట్లను తీయగలిగి తేనే మ్యాచ్‌పై భారత్ ఆధిపత్యం దక్కించు కునేందుకు అవకాశం ఉంది.

కాగా టెస్టుల్లో 500 వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలోకి అశ్విన్‌చేరాడు. అంతర్జాతీయంగా తొమ్మిదో బౌలర్‌కాగా భారత్‌తరపున రెండో ఆటగాడు. ఓవరాల్‌గా ముత్తయ్య మురళీధరన్ 800 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ముత్తయ్య 87 టెస్టుల్లో ఈఫీట్‌సాధించగా అశ్విన్ 98 మ్యాచ్‌ల్లో సాధించాడు. టెస్టుల్లో అతి తక్కువ బంతుల్లోనే 500 వికెట్లు తీసిన రెండో బౌలర్ అశ్వినే. ఆతడు 25,714 బంతులు తీసుకోగా ఆసీస్ మాజీ పేసర్ మెక్‌గ్రాత్ 25,528 బంతుల్లోనే తీసాడు.

ఓవర్‌నైట్ 326/5 స్కోరుతో రెండో రోజు ఆటప్రారంభించిన టీమిండియాకు ఆదిలోనేషాక్ తగిలింది. రవీంద్రజడేజా 112 పరుగులతో పెవిలియన్‌కు చేరాడు.

జోరూట్ బౌలింగ్‌లో ఆతడికే క్యాచ్ రావడంతో జడేజా ఇన్నింగ్స్‌కు తెరపడింది. కుల్‌దీప్‌ను ఆండర్సన్ ఔట్‌చేసాడు. తొలి సెషన్‌లోనే భారత్ ఆలౌట్ కాకుండా రవిచంద్రన్ అశ్విన్ 37, ధ్రువ్‌జురేల్ 46పరుగుదలతో జోడీ ఇంగ్లండ్ బౌలర్లను అడ్డుకుంది.

ఎనిమిదో వికెట్‌కు వీరు 77 పరుగులు జోడించారు. స్వల్ప వ్యవధిలోనే ఇద్దరూ ఔట్ కావడంతో భారత్ ఇబ్బందుల్లో పడింది. చివరిలో బుమ్రా 26 పరుగులుచేసారు. దూకుడుగా ఆడేయడంతో భారత్ 445 పరుగులకు చేరింది. రోహిత్ 131, సర్ఫరాజ్‌ఖాన్ 62 పరుగులతో రాణించారు.



## దక్షిణాఫ్రికాతో టెస్టులో ఆసీస్ మహిళాక్రికెట్ జట్టు రికార్డ్!

**పెర్త్:** స్వదేశంలో దక్షిణాఫ్రికాతో ఏకైక టెస్టు ఆడుతున్న ఆస్ట్రేలియా మహిళాక్రికెట్‌జట్టు రికార్డుల దుమ్ము దులిపింది. పెర్త్ వేదికగా జరిగే ఈ మ్యాచ్‌లో ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో తొమ్మిది వికెట్లు కోల్పోయి 575 పరుగులకు డిక్లేర్‌చేసింది. మహిళల క్రికెట్‌లో ఇదే అత్యధికస్కోరు. అంతేకాకుండా ఈమ్యాచ్‌లో ఆజట్టు మిడిలార్డర్ బ్యాటర్ పేస్ ఆల్‌రౌండర్ అయిన అన్నాబెల్ సదర్లండ్ టెస్టుల్లో అత్యంత వేగంగా డబుల్ సెంచరీ సాధించింది. 22 ఏళ్ల అన్నాబెల్ 248 బంతుల్లోనే ఈఘనత అందుకుని పలు రికార్డులుబ్రేక్‌చేసింది. తొలుత సౌతాఫ్రికాను తొలి ఇన్నింగ్స్‌లో 76 పరుగులకే ఆలౌట్‌చేసింది. సఫారీజట్టుకు ఇదే తొలిటెస్టు కావడం విశేషం. తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన ఆసీస్ 12 పరుగులకే మూడు కీలకవికెట్లు కోల్పోయినా బెత్‌మూనీ 78, కెప్టెన్ ఆలీస్సా హీలీ 99లతో పాటు అన్నాబెల్ 210, ఆష్లే గార్డ్‌నర్ 65పరుగులతో రాణించడంతో భారీ స్కోరు సాధించింది. తొమ్మిది వికెట్లనష్టానికి 575 పరుగులుచేసింది. మహిళల క్రికెట్‌లో అంతకుముందున్న 569 పరుగుల రికార్డునుబ్రేక్‌చేసింది. ఆసీస్ టెస్టుల్లో ఈమ్యాచ్‌కంటే ముందు భారత్‌పై 1984లో 525 పరుగులుచేసింది. ఆసీస్ తొలతి ఇన్నింగ్స్‌లో 499 పరుగుల భారీ ఆధిక్యం రాబట్టింది. మహిళల క్రికెట్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో ఇదే భారీ లీడ్. రెండో ఇన్నింగ్స్‌లో సఫారీలు మరోసారి తడబడుతున్నారు. రెండోరోజు ఆటముగిసే సమయానికి సఫారీలు 28 ఓవర్ల ఆటను ఆడి మూడు వికెట్లు కోల్పోయి 67 పరుగులేచేసారు. రెండో ఇన్నింగ్స్‌లో ఆజట్టు ఇంకా 432 పరుగులు వెనకబడి ఉంది.

## 500 వికెట్లు తీసిన అశ్విన్!



**రాజ్‌కోట్:** టెస్టు క్రికెట్‌లో 500 వికెట్లమైలురాయిని అందుకున్న టీమిండియా వెటరన్ స్పిన్నర్ ఈ ఘనతను తన తండ్రికి అంకితమిస్తున్నట్లు తెలిపాడు. ఐదు టెస్టుల సిరీస్‌లోభాగంగా ఇంగ్లండ్‌తో రాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్‌లో జాక్‌క్రాలీని ఔట్‌చేయడం ద్వారా అశ్విన్ ఈఫీట్‌సాధించాడు. అత్యంత వేగంగా 500 వికెట్లమైలురాయి అందుకున్న తొలి భారతీయుడిగాను, రెండో స్పిన్నర్‌గా అశ్విన్ చరిత్రకెక్కాడు.

అశ్విన్ 98 టెస్టుల్లో ఈఫీట్‌సాధిస్తే కుంబ్లే 105 టెస్టుల్లో ఈమైలురాయిని సాధించాడు. ఓవరాల్‌గా 500 వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా అశ్విన్ రికార్డు నెలకొల్పాడు. టాప్‌లో శ్రీలంక స్పిన్ దిగ్గజం మురళీధరన్ ఉన్నాడు. ఆతడు 87 టెస్టులో ఈఘనత సాధించాడు. జాబితాలో మురళీధరన్ 87, అశ్విన్ 98, అనిల్‌కుంబ్లే 105, షేన్‌వార్న్ 108, మెక్‌గ్రాత్ 110 వరుసగా ఉన్నారు. బంతుల పరంగా వేగంగా 500 వికెట్లుసాధించిన రికార్డులోభారత తరపున అగ్రస్థానంలో ప్రపంచ వ్యాప్తంగా రెండవ స్థానంలో నిలిచాడు. కాగా ఈ ఘనతను తన తండ్రికే అంకితంచేస్తున్నానని, తానిలా ఆడానంటే అందుకు కారణం తన తండ్రిప్రోత్సాహమేనన్నాడు.

## సర్ఫరాజ్ తండ్రి భావోద్వేగం



**రాజ్‌కోట్:** సుదీర్ఘ నిరీక్షణ తర్వాత జట్టులోస్థానం సాధించిన భారత యువ బ్యాటర్ సర్ఫరాజ్‌ఖాన్ అరంగేట్రం తోనే క్రీడారంగంలో చర్చనీయాంశంగా మారాడు. ఇంగ్లండ్‌తో మూడో టెస్టు సందర్భంగా అంతర్జాతీయ క్రికెట్‌లోకి ప్రవేవించిన ఈముంబయి ఆటగాడు అర్ధశతకంతో ఆగమనాన్ని ఘనంగా చాటిచెప్పాడు. 48 బంతుల్లోనే 50 పరుగుల మార్కు అందుకున్న సర్ఫరాజ్‌ఖాన్ దురదృష్టవశాత్తూ రనౌట్ అయ్యాడు. సెంచరీకి ఒకపరుగు దూరంగా ఉన్న సమయంలో అల్‌రౌండర్ జడేజా పిలుపుమేరకు క్రీజును వీడి మూల్యం చెల్లించుకున్నాడు. దీనితో 62 పరుగులవద్ద సర్ఫరాజ్‌ఖాన్ ఇన్నింగ్స్ముగిసింది. అరంగేట్రంలో సర్ఫరాజ్‌కంటే ఆతడి తండ్రి నౌషాద్‌ఖాన్ అభిమానులను ఆకర్షించాడు. తానే కోచ్‌గా మెంటార్‌గా మారిన నౌషద్ పెద్దకొడుకు సర్ఫరాజ్‌ను చూసి పొంగిపోయాడు. అనిల్‌కుంబ్లేనుంచి టెస్టుక్యాప్ అందుకోగానే కన్నీటి పర్యంతమయ్యాడు. క్యాప్‌ను ముద్దాడుతూ తీవ్రభావోద్వేగానికి లోనయ్యాడు. ఈక్రమంలో టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ నౌషధ్ పట్ల అనుసరించిన తీరు ఫ్యాన్స్ మనసు దోచుకుంది. సర్ఫరాజ్ కోసం మీరెన్ని త్యాగాలుచేసారో, ఎంత కఠిన శ్రమపడ్డారో అందరికీ తెలుసు. మీ ఇద్దరికీ శుభాకాంక్షలు అని రోహిత్ నౌషద్‌ను అభినందించాడు. దీనిపై స్పందించినౌషద్ దయచేసి మా అబ్బాయిని జాగ్రత్తగాచూసుకోండి సార్ అని అభ్యర్థించాడు. తప్పకుండా మీరేమీ బాధపడకండి అని రోహిత్ హుందాగా భరోసా ఇచ్చాడు. నౌషద్‌ఖాన్‌ను ఆప్యాయంగా హత్తుకున్నాడు. ఇపుడు ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అయ్యాయి.

## నౌషద్‌కు మహీంద్రా థార్ బహుమతి!



**రాజ్‌కోట్:** ఇంగ్లండ్‌తో ఆడుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో సర్ఫరాజ్‌ఖాన్ సాధించిన రికార్డుకు పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్ర కూడా ఫిదా అయ్యారు. తొలి టెస్టులోనే 62 పరుగులుచేసి రాణించాడు. 2013లో ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన సర్ఫరాజ్ పదేళ్ల తర్వాత టీమిండియాలో చోటుదక్కింది. సర్ఫరాజ్ అర్థసెంచరీతో అందరినీ ఆకట్టుకున్నాడు. ఇదే క్రమంలో పారిశ్రామికవేత్త మహీంద్ర సర్ఫరాజ్ తండ్రికి థార్ వాహనాన్ని బహుమతి ఇవ్వనున్నట్లుప్రకటించారు. ఈమేరకు ఎక్స్‌పోస్టులో సర్ఫరాజ్‌ను మహీంద్ర ప్రశంసిస్తూనే తన సందేశాన్ని చెప్పారు. ధైర్యం కోల్పోవద్దు. శ్రమ, ధైర్యం, సహనం పిల్లల్లోస్ఫూర్తినింపేందుకు తండ్రికి అంతకంటే మంచి గుణం ఏముంటుంది. స్ఫూర్తిదాయక తండ్రిగా నౌషాద్ థార్ కానుకగా స్వీకరిస్తే అదే నాకు గౌరవం ఆనందం అని మహీంద్ర ట్వీట్‌చేసారు.

# వాణిజ్యం

## భారత్ ఆర్థికవృద్ధి 6%

### గోల్డ్‌మాన్‌శాక్స్ అంచనా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** భారత్ ఆర్థికవృద్ధి ఈ దశాబ్దంలో ఆరుశాతానికిపైగా పెరుగుతుందని చైనా నుంచి ఈ దక్షిణాసియా దేశంలోకి మరిన్ని పెట్టుబడులు అందే అవకాశం ఉందని గోల్డ్‌మాన్‌శాక్స్ భారత్‌గ్రూప్ ఆర్థికవేత్త ప్రకటించారు. దీర్ఘకాలిక వృద్ధిపరంగా చూస్తే 6.5శాతం వరకూ కూడా పెరురగుతుంది. ఆర్థికవేత్త శంతను సేన్‌గుప్తా అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో 6.3శాతంగా ఉంటుందని, అదే భారతీయ రిజర్వుబ్యాంకు ఏడుశాతం వృద్ధిని సాధిస్తుందని అంచనా వేసిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ ఆధారిత వ్యయం పెరగడం, మౌలికవసరులపై ఎక్కువ వ్యయం చేయడం, దేశీయంగా ఆరోగ్యకరమైన డిమాండ్ ఉండటంతో పెట్టుబడులు మరింతగా వస్తాయని శంతను సేన్‌గుప్తా అంచనా వేసారు. ఎలాంటి అధిక ద్రవ్యోల్బణం వివరాలు లేకుండానే భారత సెంట్రల్‌బ్యాంకు గవర్నర్ గతనెలలో భారత ఆర్థిక వృద్ధిరేటును ఏడుశాతంగా ప్రకటించారు. అయితే ప్రైవేటురంగంలోని భారత్‌కు మరింతగా పెట్టుబడులు వస్తాయని ఎన్నికల అనంతరం మరింతగా పెరుగుతుందని ఈ రేటింగ్ సంస్థ అంచనావేసింది. గడచిన 20ఏళ్లలో లేనివిధంగా వాణిజ్యసంస్థల ఆస్థి అప్పుల పట్టీలు క్లీన్




చేసుకుంటున్నాయని అన్నారు. దీనికితోడు ఆర్బీఐ ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్ల ప్రకటనపైనా దృష్టిసారించింది. ద్రవ్యపరపతి విధానాల్లో సమీక్షలు, మార్పులు ఉంటాయని అంచనాలున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం రెండో భాగంలోనే రెండుసార్లు వడ్డీరేట్ల కోతలు ఉండవచ్చని అంచనావేసింది. అంచనాలకంటే తక్కువగా క్షీణించే విధంగా ఉంటే ఆర్బీఐ మరో రేట్‌కట్ ఉంటుందని గోల్డ్‌మాన్‌శాక్స్ అంచనా వేసింది.

## చమురు వినియోగంపై ఈవీల ఎఫెక్ట్!

**ముంబై, ఫిబ్రవరి 16:** భారత దేశానికి ఎంతోకాలంగా ముడి చమురు సరఫరా చేస్తున్న సౌదీ అరామ్‌కో దేశంలో మరింత పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతోంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఆయిల్ టు కెమికల్స్ వ్యాపారంలో 20శాతం వాటా కోసం 15బిలియన్ డాలర్ల బిట్ వేసి విఫలమైన విషయం విదితమే. తాజాగా ఇండియాలో మరింత వ్యాపారానికి ఆస్కా రం ఉన్నట్లు సౌదీ అరామ్‌కోలో స్ట్రాటజీ అండ్ మార్కెట్ అనాలిసిస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఫహద్ అల్ ధుబైబ్ తెలిపారు. భారతదేశంలో జనాభా పెరుగుదలతోపాటు పారిశ్రామికీకరణ ప్రణాళికలు అధికమవుతున్నాయని ధుబైబ్ అన్నారు. 'గత రెండు దశాబ్దాలుగా భారత్ ఎంతో అభివృద్ధి చెందింది. 2050 వరకు దాదాపు 100 కోట్ల మంది ప్రజలు అధికంగా ఇంధనాన్ని వినియోగించనున్నారు. చమురుతో పాటు రానున్న రోజుల్లో పెట్రోకెమికల్స్‌లోనూ గణనీయమైన వృద్ధికి అవకాశం ఉంది. భారత్‌లో హైడ్రో కార్బన్లు, అవసరమైన రసాయనాలు, పదార్థాలను శుద్ధి చేయడంలో పెట్టుబడులు పెట్టేందుకు అరామ్‌కో పరిశీలిస్తుంది. భారతదేశానికి అరామ్‌కో ప్రధాన ఎల్‌పిజి సరఫరాదారుగా ఉంది' అని చెప్పారు. 'ఇప్పటికీ చాలా మంది బయోమాస్ లేదా కలపను వినియోగించి వంట చేస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఒ) డేటా ప్రకారం యేటా ఇంట్లో పొగ వల్ల ఏర్పడే కాలుష్యం కారణంగా దాదాపు 4 మిలియన్ల మంది మరణిస్తున్నారు. ఇవి తగ్గాలంటే ప్రతి ఇంట్లో ఎల్‌పిజి వినియోగించాలి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ రెన్యువెబుల్ ఎనర్జీకి అయ్యే ఖర్చులను తగ్గించేందుకు కృషి చేయాలని అరామ్‌కోయోచిస్తోంది' అని ధుబైబ్ తెలిపారు.




పెట్రోకెమికల్స్ బిజినెస్‌లో ఆసక్తి కనబరుస్తున్నట్లు చెబుతోంది. విద్యుత్ వాహనాలు పెరుగుతున్నా ప్రపంచంలో చమురు వినియోగం తగ్గదని చెబుతుంది. దాంతో

## నైకీలో 2% ఉద్యోగులు ఇంటికి

**వాషింగ్టన్, ఫిబ్రవరి 16:** ప్రముఖ స్పోర్ట్స్‌వేర్ తయారీ సంస్థ నైకీ ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమైంది. ప్రపంచవ్యాప్తంగా తమ కంపెనీలో పనిచేస్తున్న వారిలో రెండు శాతం సిబ్బందిని తీసివేయనున్నట్లు ప్రకటించింది. సంస్థలో 83,700 మంది పనిచేస్తున్నట్లు తెలిసింది. వ్యయ నియంత్రణలో భాగంగా ఉద్యోగుల తొలగింపు తప్పట్లేదని నైకీ తెలిపింది. భవిష్యత్ విక్రయాల అంచనాలు నిరాశాజనకంగా ఉన్న నేపథ్యంలో కార్యకలాపాలను క్రమబద్ధీకరించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని పేర్కొంది. వృద్ధి అవకాశాలను మెరుగుపర్చడానికి కఠిన నిర్ణయాలు తప్పడం లేదని చెప్పింది. దాదాపు రెండు బిలియన్ డాలర్లఖర్చులను ఆదా చేయాలనుకుంటున్నట్లు కంపెనీ డిసెంబర్‌లోనే ప్రకటించడం విశేషం. అప్పటి నుంచి దాని షేర్లు బలహీనంగా ట్రేడవుతున్నాయి. ఈయేడాది ఇప్పటి వరకు రెండు శాతం నష్టపోయాయి. ఉద్యోగుల తొలగింపులను రెండుదశల్లో చేపట్టనున్నట్లు ఆసంస్థ తెలిపింది. తొలిదశ శుక్రవారం నుంచి ప్రారంభమయింది. రెండో విడత తొలగింపులు నాలుగో త్రైమాసికం చివరినుంచి ఉంటాయని పేర్కొంది.



## గోఫస్ట్ కొనుగోలుకు స్పైస్‌జెట్, బిజీబీ జాయింట్ బిడ్!

**ముంబై, ఫిబ్రవరి 16:** స్పైస్‌జెట్ ఛైర్మన్ అజయ్‌సింగ్ బిజీబీ ఎయిర్‌వేస్‌తో కలిసి గోఫస్ట్ ఎయిర్‌వేస్‌కోసం జాయింట్ బిడ్ దాఖలు చేసారు. స్పైస్‌జెట్ ఈ డీల్‌లో ఆపరేటింగ్ భాగస్వామిగా వ్యవహరిస్తుంది. కొత్త ఎయిర్‌లైన్స్‌కు సిబ్బంది, సేవలు, విమానయానరంగంలో నిపుణులు అవసరం ఉంది. కారుచౌక ధరల క్యారియర్ కొత్తగా సంక్షోభంలోకి కూరుకుని పోవడంతో ఇపుడు స్పైస్‌జెట్ బిజీబీ జాయింట్ బిడ్‌తో కైవసం చేసుకోవాలని చూస్తున్నాయి. షార్జా కేంద్రంగా ఉన్న స్కైవన్ కూడా రెండో బిడ్డర్‌గా గోఫస్ట్ కోసం దాఖలుచేసింది. ప్రస్తుతం బిడ్‌లకు గడువు ముగియడంతో వాటిని వచ్చే వారంలో తెరుస్తారు. బ్యాంకర్లు ఈ బిడ్లను పరిశీలించి నిబంధనల ప్రకారం అర్హత పొందిన సంస్థలకు కేటాయిసానతరు. గోఫస్ట్ కొనుగోలుచేస్తే విమానయానరంగంలో మంచి మార్కెట్ ఇప్పటికీ ఉందని, స్పైస్‌జెట్, గోఫస్ట్ ఈ రెండు క్యారియర్లకు కూడా ఎంతోమేలుచేస్తుందని సింగ్ అన్నారు. దేశీయ, అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుల్లో వీటికి ఉన్న స్లాట్స్ ఆధారంగాను, అంతర్జాతీయ ట్రాఫిక్ హక్కులు పరంగాను 100 కొత్త ఎయిర్‌బెస్ నియోప్లేన్ల కోసం బిడ్లు దాఖలుచేసింది. గోఫస్ట్ ఉన్న విమాన సంస్థల్లోకెల్లా మంచి నమ్మకం ఉన్న సంస్థగా కొనసాగిందని అజయ్‌సింగ్ చెప్పారు. గోఫస్ట్ మే 2023సంవత్సరంలో స్వచ్ఛందంగా దివాలాను ప్రకటించింది. ఆసక్తికరమైన అంశం ఏమిటంటే నిధుల కొరతను ఎదుర్కొంటున్న స్పైస్‌జెట్‌ను కాదని అజయ్‌సింగ్ గోఫస్ట్ ఎయిర్‌లైన్స్‌లో పెట్టుబడులుపెట్టడం ఆశ్చర్యంగా ఉంది. మార్చి నెలాఖరు నాటికి స్పైస్‌జెట్ 15శాతం మంది ఉద్యోగులకు లేఆఫ్ ప్రకటించనుంది.




నిధుల కొరత కారణంగా వ్యయాలు తగ్గించుకునేందుకుగాను లేఆఫ్‌లవైపు వెళుతోంది. కోవిడ్ అనంతరం ఎయిర్‌లైన్స్‌కు అవసరమైన సిబ్బందికంటే ఎక్కువ మంది ఉన్నారు. కంపెనీకి 40 విమానాలున్నాయి. కొవిడ్‌కు ముందున్న 120 విమానాలతో నడిచిన సంస్థ రానురాను విమానాలు తగ్గించేసింది. ఇందుకోసం పూర్తి ప్రక్షాళన చేసేందుకు 900 కోట్ల నిధులను కూడా సిద్ధం చేసుకుంది. జనవరిలోనే కంపెనీకి 744 కోట్లు నిధులు అందాయి. 64 మంది ఇన్వెస్టర్లకు సెక్యూరిటీలు జారీచేయడం ద్వారా 2250 కోట్లు జారీచేసేందుకు నిర్ణయించింది. పునరుద్ధరణ ప్రణాళిక కీలక సమయంలో అమలుకు రావడంతో ఉద్యోగులు ఊపిరిపీల్చుకున్నారు.

## ఫాస్టాగ్ జారీ నుంచి పేటీఎం తొలగింపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** పేటీఎంకు కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ తరఫున టోల్ రుసుము వసూలు చేసే భారతీయ రహదారుల నిర్వహణ కంపెనీ, ఫాస్టాగ్ జారీ చేసే అధీకృత బ్యాంకుల జాబితా నుంచి పేటీఎం పేమెంట్స్ బ్యాంకును తొలగించింది. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణం కొనసాగించడం కోసం తాము పేర్కొన్న బ్యాంకుల నుంచే ఫాస్టాగ్‌లు కొనుగోలు చేయాలని యూజర్లకు సూచించింది. ఐహెచ్‌ఎంసిఎల్ పేర్కొన్న జాబితాలో ఎయిర్‌టెల్ పేమెంట్స్‌బ్యాంక్, అలహాబాద్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, ఐడిబిఐ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఎస్‌బిఐ, ఎస్ బ్యాంక్ సహా మొత్తం 32 బ్యాంకులున్నాయి. దాంట్లో పిపిబిఎల్ మాత్రం లేదు. ఫిబ్రవరి 29 తర్వాత వినియోగదారుల ఖాతాలు, వ్యాలెట్లు, ఫాస్టాగ్‌లలో డిపాజిట్లు, టాప్-అప్‌లు స్వీకరించొద్దని పిపిబిఎల్‌ను ఆర్‌బిఐ ఆదేశించిన విషయం విదితమే. అయితే ఆయా ఖాతాల్లో ఇప్పటి వరకు ఉన్న సొమ్మును మాత్రం అది అయిపోయేంత వరకు ఉపయోగించుకోవచ్చని స్పష్టం చేసింది. ఆర్‌బిఐ ఆంక్షల నేపథ్యంలోనే ఐహెచ్‌ఎంసిఎల్ తాజా మార్పులు చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు ఫాస్టాగ్ యూజర్లంతా ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం, తమ కెవైసి ప్రక్రియను పూర్తి చేయాలని ఐహెచ్‌ఎంసిఎల్ సూచించింది.




## హెచ్‌డిఎఫ్‌సి టార్గెట్ ప్రైస్ రూ.2,110 : మోర్గాన్ స్టాన్లీ

**ముంబై, ఫిబ్రవరి 16:** గ్లోబల్ బ్రోకరేజ్ సంస్థ మోర్గాన్ స్టాన్లీ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుకు 'ఓవర్ వెయిట్' రేటింగ్‌ను ఇచ్చింది. ఒక్కో షేరుకు టార్గెట్ ధర రూ.2,110గా నిర్ణయించింది. ఇది 50 శాతం పెరుగుదలను సూచిస్తుంది. డిసెంబర్ 31, 2023 వరకు విలీనం తర్వాత గృహ రుణ వ్యాపారంలో సంవత్సరానికి స్థిరమైన ఆరోగ్యకరమైన రెండంకెల వృద్ధిని నమోదు చేసినట్లు బ్యాంకు మేనేజ్‌మెంట్ చెప్పింది. మూడవ త్రైమాసిక ఫలితాలు ప్రకటించినప్పటి నుంచి హెచ్‌డిఎఫ్‌సి స్టాక్ 15శాతం క్షీణించింది. ఎందుకంటే పెట్టు బడిదారులు మార్జిన్ స్ట్రెయిన్, డెకాడల్ పర్ షేరు ఆదాయాలు, నిదాన మైన డిపాజిట్లతో నిరాశ చెందారు. అయితే ఫిబ్రవరి 15న మేనేజ్‌మెంట్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు డిసెంబర్ 2023 నాటికి 3.6శాతం స్వీక్వెన్షియల్ వృద్ధిని నమోదు చేసింది. విలీనంతర్వాత, పొదుపు ఖాతాలు 35శాతం నుంచి 80శాతానికి మారాయని తెలిపింది. 'హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ప్రాథమిక వ్యూహం ఫ్రంట్ ఎండ్‌లో ప్రాసెసింగ్ టర్నరౌండ్ సమయాన్ని మెరుగుపరచడం. విలీనం తర్వాత టర్న్ అరౌండ్ సమయం దాదాపు మూడవ వంతుకు తగ్గించింది' అని మేనేజ్‌మెంట్ తెలిపింది. మోర్గాన్ స్టాన్లీలోని విశ్లేషకులు దాని బుల్లిష్ కాల్‌ను పంచుకున్నారు. వేగవంతమైన మార్కెట్ షేర్ లాభాలు రాబోయే త్రైమాసికాల్లో మెరుగుపరుస్తాయనిచెప్పారు. విలీనం తర్వాత గృహ రుణ వ్యాపారంపై కంపెనీ వివరాలను అందించింది. అధిక మార్కెట్ వాటా లాభాల మధ్య టర్న్అరౌండ్ సమయం మెరుగుపడింది' అని బ్రోకరేజ్ సంస్థ పేర్కొంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారంలాభాల్లో ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 376.26 పాయింట్లు పెరిగి 72,426.64 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 129.95 పాయింట్ల లాభంతో 22,040.70 పాయింట్ల వద్ద నిలిచింది. విప్రో, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్అండ్‌టి, మారుతి సుజుకి, టాటా మోటార్స్ వంటి షేర్లు పుంజుకున్నాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, ఎస్‌బిఐ, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.01గా ఉంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.